శ్రీరస్తు.

శ్రీకృష్ణసద్గురుచరణస్మరణపూర్వకము.

శ్రీ జ్వాలాదిత్యుని పుత్రుండగు

సూర్యదాసుడను

విద్వచ్ఛిఖామణిచే

సూర్యసిద్ధాంతసమ్మతముగా రచియింపబడిన

జ్యోతిషసిద్ధాంతగ్రంథరత్నంబగు

గణకానందము.

ఇది

జ్యోతిషసిద్ధాంతతత్త్వవిచ్ఛిఖామణియగు

బ్రహ్మశ్రీ, మంత్రి

లక్ష్మీనారాయణశాస్త్రులవారిచే

ఆంధ్రటీకాతాత్పర్యోదాహరణసహితముగా

సూర్యసిద్ధాంతసంగ్రహముం జేర్చి

విద్వదనుమతింబడసి

చక్షుశ్రుతి:

రాజయోగి బరూరు. త్యాగరాయశాస్త్రులు పుత్రుడగు

బరూరు. కుప్పుస్వామిశాస్త్రులవారి

స్వకీయ

గీర్వాణభాషారత్నాకరముద్రాక్షరశాలయందు

ముద్రించి ప్రకటింపబడినది.

1923

ప్రకటన.

ఇందువలన నెల్లవారికి దెలియపరచడమేమనగా;—యిక్కాలమందు కేవల జ్యోతిష్కులనువారికి గ్రహస్ఫుటీకరణ సిద్ధాంత ప్రక్రియ దెలియనందున గ్రహముల స్ఫుటాదికముం జేయకనే జాతకఫలములం జెప్పుచున్నారు. అందుచేతనే జాతక ఫలములు సరివచ్చుటలేదు. మరియు, గ్రహస్ఫుటీకరణ సిద్ధాంత ప్రక్రియం దెలిసిన వారిలో మరికొందరికి సిద్ధాంతసాంప్రదాయికము దెలియనందునను, సూర్యసిద్ధాంత వాసనలేనందునను, గ్రహచక్రయుద్ధచేష్టాబలాదులనుసాధించుటయందు పరిచయము లేకయున్నారు. గనుక, జాతకఫలములం జక్కగా జెప్పుటకును, పంచాంగము గుణించుటకును మిక్కిలి యుపయోగకారియైనట్టియు, సంస్కృతభాషయందున్నట్టియు, సూర్యసిద్ధాంతసమ్మతమైనట్టియు, గణకానందమనెడు జ్యోతిషసిద్ధాంత గ్రంథరత్నమును ఆంధ్రటీకాతాత్పర్యోదాహరణసహితముగా ముద్రించి లోకో కారవాంఛచే ప్రకటీకరించియున్నారము. మరియు, యీగ్రంథరత్నంబునందు సూర్యసిద్ధాంతమును సంగ్రహించి ఆంధ్రభాషయందు విశదముగా వ్రాసియున్నారము. గనుక, యిప్పటికాలమునకు గ్రహస్ఫుటీకరణముజేసికొని తద్గ్రహచారవశంబున జాతకఫలంబులం జక్కగా జెప్పుటకును, పంచాంగము గుణించుటకును, గ్రహముల వక్రగతిక్రాంతివిక్షేపాదులను సాధించుకొని, శ్రీపత్యాదిజాతకగ్రంథములప్రకారము చక్రయుద్ధచేష్టాబలాదులను గ్రహస్ఫుటీకరణము నిర్ణయించుటకును, యీగ్రంథ రత్నంబు కల్పవృక్షాయమానమైయుండును.

ఇట్లు,

మంత్రి. లక్ష్మీనారాయణశాస్త్రి.

యీగ్రంథరత్నంబుయొక్క వెల రూ. 2. తపాలఖర్చులు ప్రత్యేకము.

యీగ్రంథము, మరియు ఇతరసంస్కృతాంధ్రగ్రంథములు కావలసినవారలు చెన్నపట్టణము గోవిందప్పనాయనివీధి, ౨౧౬ నెంబరుగల గృహమందుండు బరూరు. త్యాగరాయశాస్త్రులు అండ్ సన్‌వారికివ్రాసి తెప్పించుకొనవచ్చును.

ఇట్లు,

ఏతద్గ్రంథస్వాతంత్ర్యమును పొందిన

☞ బరూరు, కుప్పుస్వామిశాస్త్రులు,

విషయసూచిక.

పుటసంఖ్య.

మధ్యాధ్యాయము.

భచక్రగ్రహగతివివేకము ... ౧
ఇష్టదేవతాప్రార్థనయు, గ్రంథకర్త నామధేయమును దెలుపుట ... ౪
కలిగతాబ్దస్పష్టాహర్గణానయనము ... ౫
సాయనద్యుగణానయనము ... ౬
అధికక్షయమాసలక్షణము ... ౯
మధ్యగ్రహానయనము ... ౧౦
పంచసంస్కారములక్రమము ... ౧౫
గ్రహపూర్వధ్రువములు ... ౧౬
త్రిగుణాబ్దసంస్కారానయనము ౧౮
దేశాంతరసంస్కారానయనము ౨౦
దృక్సంస్కారానయనము ... ౨౨
రవిభుజఫలభాగసంస్కారానయనము ... ౨౪
గ్రహమధ్యగత్యుత్పత్తితత్పరిమాణములను దెలుపుట ... ౨౫
ఇష్టకాలమునకు గ్రహములను దెచ్చు క్రమము ... ౨౬
ద్యుగణసంఖ్యలవల్ల మధ్యగ్రహానయనక్రమము ... ౨౭
గ్రహములమందోచ్చపూర్వధ్రువములు ౨౮
అయనాంశానయనక్రమము ... ౨౯

రవిచంద్రస్ఫుటాధ్యాయము.

మందకేంద్రభుజసాధనము ... ౩౧
మందభుజాఫలసాధనము ... ౩౩
మందస్ఫుటగతిసాధనము ... ౩౫
చరఖండసాధనక్రమము ... ౩౬
అహఃప్రమాణాదిసాధనము ... ౩౭
తిథ్యానయనము ... ౩౯
నక్షత్రానయనము ... ౪౧
యోగానయనము ... ౪౨
కరణానయనము ... ౪౩
విషఘటికాసాధనక్రమము ... ౪౫
శేషత్యాజ్యానయనము ... ౪౮
నక్షత్రపాదప్రవేశకాలాద్యానయనము ౪౯
తిథినిర్ణయము ... ౫౪

కుజాదిపంచగ్రహస్ఫుటాధ్యాయం.

శీఘ్రోచ్చకేంద్రసాధనము ... ౫౫
శీఘ్రభుజాఫలసాధనము ... ౫౬
సంస్కారఫలానయనము... ౫౭
శీఘ్రగతిసాధనక్రమము ... ౬౧
గ్రహవక్రవక్రత్యాగాదినియమము ౬౩
కుజాదులకు పశ్చాదస్తమయాదినిర్ణయము ... ౬౪

త్రిప్రశ్నాధ్యాయము.

లంకాలగ్నప్రమాణములు ... ౭౩
స్వదేశలగ్నప్రమాణానయనము ౭౪
ఇష్టకాలలగ్నస్ఫుటక్రమము ... ౭౬
పాతాధ్యాయము ... ౭౯
రవిచంద్రగ్రహణాధ్యాయము ... ౮౫
సూర్యగ్రహణాధ్యాయము ... ౮౮
చంద్రశృంగోన్నత్యధ్యాయము ౮౯
రవిచంద్రకేంద్రోచ్చమధ్యదినగతియోగపదకములు ... ౯౪
కుజబుధగురు దినమధ్య గతియుతపదకములు ... ౯౪
గురుశుక్రశనిరాహు మ-గ-సు. ... ౯౪
రవిమందపదకములు ... ౯౬
రవిచంద్రమందపదకములు ... ౯౮
కుజశీఘ్రపదకములు ... ౧౦౨
కుజమందపదకములు ... ౧౦౩
బుధశీఘ్రపదకములు ... ౧౦౪
బుధమందగురుశీఘ్రపదకములు ౧౦౬
గురుశీఘ్రమందపదకములు ... ౧౦౯
శుక్రశీఘ్రపదకములు ... ౧౧౦
శుక్రమందశనిశీఘ్రపదకములు ... ౧౧౨
శనిశీఘ్రమందపదకములు ... ౧౧౪
రవిచంద్రక్రాంతిపదకములు ... ౧౧౫
సూర్యసిద్ధాంతశ్లోకగణోపాయము ... ౧౨౧

శ్రీసరస్వత్యైనమః.

గణకానందార్థ పీఠిక.

పరిపూర్ణసత్యజ్ఞానానందాదిలక్షణపరబ్రహ్మంబు స్వమాయాశక్తివలనఁ బాంచభౌతికాంతర్భూతంబగు భచక్రంబుగాను రవ్యాదిగ్రహమండలంబులుగాను పరిణమించెను. వీనిగుణధర్మంబులు భూగోళమందు వ్యాపించినందున ప్రారబ్ధకర్మానుసారముగా భూమియందు జన్మించు జంతువులకు సుఖదుఃఖఫలంబులు కలుగుచున్నవి. అట్టు కలిగెడు ఫలములం దెలియుటకై సర్వజ్ఞులగు ఋష్యాదులు జాతకశాస్త్రిములను నిర్మించిరి. జాతకఫలమును స్పష్టముగా దెలియుటకును, నిత్యనైమిత్తికయజ్ఞాదికర్మములం జేయుటకును, (భచక్రగ్రహాగతి) మూలకారణమైయున్నది. భచక్రస్వరూపమేమనిన:—అశ్వనీ, భరణీ, కృత్తికా, రోహిణి, మృగశిర, ఆర్ద్రా), పునర్వసు, పుష్యమీ, ఆశ్రేషా, మఖా, పుబ్బ, ఉత్తరా, హస్తా, చిత్త, స్వాతీ, విశాఖా, అనూరాధా, జ్యేష్టా, మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ (అభిజిత్తు, దీనిపూర్వభాగము ఉత్తరాషాఢకును, ఉత్తరభాగము శ్రవణమునకును చేరియున్నది.) శ్రవణము, ధనిష్ట, శతభిష, పూర్వాభాద్రా, ఉత్తరాభాద్ర, రేవతీ, ఇవి-౨౭ నక్షత్రములు. ఈ ౨౭ నక్షత్రాత్మకమే భచక్రమనబడును. మరియు, నక్షత్రము ౧కి నాల్గేసిపాదముల చొప్పున భచక్రమునకు ౧౦౮ నక్షత్రపాదములగును. మరియు, అశ్వనీ ౪ పాదములును, భరణీ ౪ పాదములును, కృత్తికలో ౧ పాదమును చేరి నక్షత్రపాదములు ౯కి ఒకమేషరాశియగును. ఇట్లు నక్షత్రపాదములు ౯కి ఒక్కొకరాశివంతున ౧౦౮ నక్షత్రపాదములకు క్రమముగా, మేషము వృషభము మిథునము మొదలైన సంజ్ఞలు గల ద్వాదశరాశ్యాత్మకచక్రమగును. ఈద్వాదశరాశ్యాత్మకచక్రము, భగణ, రాశి, భాగ, లిప్తా, విలిప్తా, రూపముగా గణింపబడును. అందు విలిప్తలు ౬౦కి ఒకలిప్తవంతునను, లిప్తలు ౬౦కి ఒకభాగవంతునను, భాగములు ౩౦కి ఒకరాశివంతునను, రాసులు ౧౨కి ఒకభగణమువంతున నెఱుంగవలయును. మరియు, ఒకనక్షత్రపాదమునకు ౩ దినములు ౨౦ ఘడియలవంతున భచక్రమునకు ౩౬౦ భాగములగును. మరియు, భాగమునకు ౬౦ లిప్తలవంతున భచక్రమునకు ౨౧౬౦౦ లిప్తలగును. ఒకలిప్తకు ౬౦ విలిప్తలవంతున గణించుకొనవలయును. నక్షత్రము ౧కి ౮౦౦ లిప్తలును, నక్షత్రపాదము ౧కి ౨౦౦ లిప్తలును అయినది. మరియు, అశ్వనికి తూర్పున భరణియు, భరణికి తూర్పున కృత్తికయు, కృత్తికకు తూర్పున రోహిణియు, రోహిణికి తూర్పున మృగశిరయు, యీప్రకారము ౨౭ నక్షత్రములును, వరుసగా మండలాకారము గలిగి తూర్పుముఖముగ నున్నవి. ఈభచక్రము తూర్పున నుండి పడమరకు దిరుగుచు ఒక

దినమునకు ఒకపర్యాయము కులాలచక్రమువలె దిరుగుచున్నది. ఆచక్రముతోగూడ రవ్యాదిగ్రహములు లాగబడుచు పడమరకు బోవుచున్నట్లు తోచుచున్నదేగాని, కులాలచక్రముమీద దానికి వ్యత్యయముగ దిరుగుచుండు కీటకములవలె, ఆరవ్యాది గ్రహంబులు పడమరదిశనుండి నక్షత్రక్రమంబున తూర్పునకు బోవుచున్నవి. కనుక, రవ్యాదిగ్రహములకు సత్యమైనది ప్రాగ్గతియేగాని ప్రత్యగ్గతికాదు. ఇట్లు సూర్య సిద్ధాంతమందు, శ్లో॥ పశ్చాద్వ్రజంతోతిజవా నక్షత్రైస్సతతంగ్రహాః । జీయమా నాస్తులంబంతేతుల్యమేవస్వమార్గగాః॥ ప్రాగ్గతిత్వమతస్తేషాంభగణైఃప్రత్యహంగ తైః । పరిణామవశాద్భిన్నాతద్వశాద్భానిభుంజతే॥ అనిచెప్పబడియున్నది. మరియు, యుగభగణోపదేశముంజేయునపుడు, శ్లో॥ యుగేసూర్యజ్ఞశుక్రాణాం ఖచతుష్కరదార్ణవాః । కుజార్కిగురుశీఘ్రాణాంభగణాఃపూర్వయాయినాం॥ అనువాక్యమందు రవ్యాదులకు (పూర్వయాయి) అనెడి పదమును ప్రయోగించినందున వారలకు ప్రాగ్గతియేగాని పశ్చాద్గతికాదు. ౨౧౬౦౦ లిప్తలుగల భచక్రక్షేత్రము ననుసరించి దానిక్రింద శనికక్ష్యయు, దానిక్రిందగురుకక్ష్యయు, దానిక్రిందకుజకక్ష్యయు, దాని క్రింద సూర్యకక్ష్యయు, దానిక్రింద శుక్రకక్ష్యయు, దానిక్రింద బుధకక్ష్యయు, దానిక్రింద చంద్రకక్ష్యయు, దానిక్రింద భూగోళంబు నున్నవి. ఈకక్ష్యలు అల్పాధికభావములంగల్గియున్నందున గ్రహములకు గతిభేదము కలుగుచున్నది. అధికగతి గలగ్రహము భచక్రమును అల్పకాలమునకు చుట్టివచ్చును. గనుక, అట్టిగ్రహములు శీఘ్రులనియు, అల్పగతిగలగ్రహము భచక్రమును బహుకాలమునకు చుట్టివచ్చును. గనుక, అట్టిగ్రహములు మందులనియు సంజ్ఞలుచేయబడియున్నవి. సూర్యుడు రమా రమి దినము ౧కి ౬౦ లిప్తలక్షేత్రమును నడుచును. కనుక, ఒకదినమునకు ౧ భాగ ఒంతున నెల ౧కి ఒకరాశి=౧౮౦౦ లిప్తలక్షేత్రమును నడుచును. ఇట్లు సంవత్సరము ౧కి ౨౧౬౦౦ లిప్తలక్షేత్రమైన ద్వాదశరాశ్యాత్మక భచక్రమును ఒకచుట్టు చుట్టివచ్చును. ఇట్టిసంవత్సరములు ౪౩,౨౦,౦౦౦గలది ఒకమహాయుగమనబడును. మహాయుగమనగ, కృతత్రేతద్వాపర కలియుగము లనెడు నాల్గింటిసముదాయము. అందు కృతయుగప్రమాణము, ౧౭,౨౮,౦౦౦ సంవత్సరములును, త్రేతాయుగప్ర మాణము ౧౨,౯౬,౦౦౦ సంవత్సరములును, ద్వాపరయుగప్రమాణము ౮,౬౪,౦౦౦ సంవత్సరములును, కలియుగప్రమాణము ౪,౩౨,౦౦౦ సంవత్సరములునగును. అట్టి మహాయుగములు ౭౧కి ఒకమన్వంతరమగును. అట్టిమన్వంతరములు ౧౪ అయినయెడల బ్రహ్మకు పగటికాలము=(ఒక అహస్సు) అగును. అదియే కల్పమనబడును. సంధికాలములంజేర్చగా ఒకకల్పమునకు ౧౦౦౦ మహాయుగములగును. ఇట్టి కల్పములు ౨కి బ్రహ్మకు ఒక అహోరాత్రము (దినము) అగును. అట్టిదినములు ౩౬౦ చేత, బ్రహ్మకు ఒకసంవత్సరమగును. ఇట్టి నూరుసంవత్సరము లాయువుగలవాడు బ్రహ్మకు

వుండును. బ్రహ్మకు, అట్టి శతసంవత్సరములలో యిప్పటివరకు ౫౦ సంవత్సరములు గతించినవి. ౫౧ వ సంవత్సరములో ప్రథమకల్పంబున (స్వాయంభువస్వారోచిష ఉత్తమతామసరైవతచాక్షుషులు) అనెడు ౬ మనువులు గతించిరి. ఇపుడు సప్తమం బగు వైవస్వతమన్వంతరములో ౨౮ వ మహాయుగములో కలియుగము జరుగు చున్నదని తెలియవలెను. చంద్రుడు దినము ౧కి షుమారు ఒకనక్షత్రము అనగా ౮౦౦ లిప్తక్షేత్రమును, కుజుడు దినము ౧కి ౩౧౪ లిప్తలక్షేత్రమును, బుధుడు దినము ౧కి ౨౪౫౪ లిప్తలక్షేత్రమును, గురువు, దినము ౧కి ౫ లిప్తలక్షేత్రమును, శుక్రుడు దినము ౧కి ౯౬ లిప్తలక్షేత్రమును, శని, దినము ౧కి ౨ లిప్తలక్షేత్రమును, రాహు కేతువులు దినము ౧కి ౩ లిప్తల ౧౧ విలిప్తలక్షేత్రమును కడిచెదరు. అందు రవ్యాది సప్తగ్రహంబులు సవ్యగతిగలవారును, రాహుకేతువులు అపసవ్యగతిగలవారు నగుదురు. అందుసూర్యచంద్రులకు వక్రగతిలేదు. కుజాదిపంచతారాకారగ్రహములకు, శ్లో॥ వక్రానువక్రాకుటిలా మందామందతరాసమా । శీఘ్రాతిశీఘ్రావిజ్ఞేయాగ్రహాణామష్టధాగతిః॥ అను సూర్యసిద్ధాంతవాక్యప్రకారము వక్రాది అష్టవిధవిభిన్నగతులుగలవు. గ్రహము సూర్యునకు దూరమైనపుడు వక్రించును. సూర్యునకు సమమైనపుడు అస్తమించును. అస్తంబున అతిచారగతియు, వక్రంబున మందగతియు నగును. అయాగ్రహగతులప్రకారము ఇష్టకాలమునకు గ్రహస్ఫుటీకరణముకొరకును తిథినక్షత్రయోగకరణత్యాజ్యగ్రహయుద్ధ సమాగమవిక్షేపక్రాంతి గ్రహణాదికాల పరిమాణజ్ఞానముకొరకును, సూర్యబ్రహ్మావాసిష్టాది అష్టసిద్ధాంతశాస్త్రములుయేర్పడి యున్నవి. అందు సూర్యసిద్ధాంతము లోకప్రసిద్ధిగల్గియున్నది. అందు గణితబాహుళ్యమగుటచేత బాలాదిత్యసుతుండైన సూర్యుడనెడుపండితుండు సూర్యసిద్ధాంత సమ్మతముగా గణకానందమనెడు గ్రహస్ఫుటీకరణసిద్ధాంతగ్రంథమును సంస్కృతభాషయందు రచియించెను. దానిని ఆంధ్రటీకాసహితముగాను, ఆవశ్యకములైన స్థలములందు గణితోదాహరణపూర్వకముగాను రచియించి ముద్రింపించినయెడల, గ్రహస్ఫుటీకరణ సిద్ధాంత ప్రక్రియందెలియ నపేక్షించువారల కుపయోగించునని దలచి, ముద్రింపించి ప్రకటీకరింపంబడియె. ఈగ్రంథప్రకారము, సూర్యచంద్రగ్రహణములు సరివచ్చుటలేదు. గనుక, సూర్యచంద్రగ్రహణాధ్యాయములకును, మహాజనోపయోగముగాని మరికొన్నియధ్యాయములకును, టీకవ్రాయబడదు. కేవలగ్రహస్ఫుటీకరణమునకు ఆవశ్యకములైన అధ్యాయములకుమాత్రమే టీకవ్రాయబడును. ఈగ్రంథోక్తగణితప్రకారము గ్రహములుసూర్యసిద్ధాంతమునకు సరివచ్చుచున్నది.

ఇట్లు-గ్రంథకర్త,

కొత్తపట్నం నివాసియగు

బ్రహ్మశ్రీ, మంత్రి-లక్ష్మీనారాయణశాస్త్రి.

శ్రీమతేగణపతయేనమః.

శ్రీలలితాంబాయైనమః.

గణకానందాంధ్రటీక.

మధ్యాధ్యాయము.

ఇష్టదేవతాప్రార్థన.

శ్లో. లంబోదరమవలంబే హేరంబంలంబితాంబురుహబిబ్బోకం,
ఆడంబరకరచరణంసర్వారంభాంతరాయనివహాపహృతౌ. 1

విలాసకలితాలకాళికులజాలవక్త్రాంబుజాం,
పయోజజకుటుంబినీంసమదకుంభికుంభస్తనీం,
మనోహరమరీచిభాసురమణిలసత్కంకణాం,
క్వణత్పృథులమేఘలావలయసుందరాంతాంభజే. 2

ఆనందంబ్రహ్మచిద్రూపమజాచ్యుతశివాత్మకం,
నిత్యోదయంమునిస్తుత్యం బాలాదిత్యంనమామ్యహం. 3

బాలాదిత్యసుతస్సూర్య స్సూర్యసిద్ధాంతసమ్మతం,
వక్ష్యేహంగణకానందం గణకానందకారణం. 4

టీక. బాలాదిత్యసుతః = బాలాదిత్య - బాలాదిత్యుడనెడి బ్రాహ్మణోత్తముని యొక్క, సుతః - పుత్రుడైన, సూర్యః - సూర్యుడనెడి, అహం - నేను, గణకానందకారణం = గణక - జ్యోతిష్కులకు, ఆనందకారణం - ఆనందనిమిత్తకమైనట్టియు, సూర్యసిద్ధాంతసమ్మతం - సూర్యసిద్ధాంతసమ్మతమైనదియునగు గణకానందం - గణకానందమనెడుసిద్ధాంతగ్రంథమును, వక్ష్యే - చెప్పుచున్నాను.

తాత్పర్యము. బాలాదిత్యసుతుడైన సూర్యుడనెడి నేను, జ్యోతిష్కులకు ఆనందనిమిత్తకమైనట్టియు, సూర్యసిద్ధాంతసమ్మతమైనట్టియు, గణకానందమనెడు సిద్ధాంతగ్రంథమును రచియింపబోవుచున్నాననుట.

అవతారిక. ఇప్పటికికలిగతసంవత్సరములం దెచ్చుక్రమముం జెప్పుచున్నాడు.

శ్లో. ద్వ్యశీతిష్షష్టివిహతా గజవేదసమన్వితా,
ప్రభవాద్యబ్దసంయుక్తా భవేయుఃకలివత్సరాః. 1

టీ. ద్వ్యశీతిః = (ద్వి = ౨, అశీతిః = ౮౦) = ౮౨ డు, షష్టిసిహతా = షష్టి-౬౦చేత, నిహతా-గుణింపబడినదై, గజవేదసమన్వితా = (గజ = ౮, వేద = ౪,) = ౪౮తో, సమన్వితా-కలియుచు, ప్రభవాద్యబ్దసంయుక్తాః = ప్రభవాద్యబ్ద-ప్రభవాదిసంవత్సరములతో, సంయుక్తాః-కూర్చబడునవి, కలివత్సరాః-కలియుగగతసంవత్సరములు, భవేయుః-కాగలవు.

తా. ౮౨ టిని ౬౦ చేతగుణించి అందు ౪౮ నిన్ని, ప్రభవాదిగా యిష్టకాలమువరకుగల, గతసంవత్సరములనున్నూ కలవగా, అవి ఇప్పటికలిగతసంవత్సరములగును. పైజెప్పబడిన ౮౨టియందు ప్రభవాదిగా మరల ప్రభవ సంవత్సర పర్యంతము, అనగా (౬౦) సంవత్సరములు గతింపుచుండ నొక్కొకటిని జేర్చుకొనవలెను.

ఇందుకు ఉదాహరణము.

కలిగతసంవత్సరములు ౫౦౧౭ గల కాలమున, నళసంవత్సర జ్యేష్టశుక్ల ౪ చతుర్థీ శుక్రవాసరము పుష్యమీనక్షత్రప్రథమచరణము సూర్యోదయాది ౧౭-౩౬ గడియలకు కన్యాలగ్నమందు (బ్రహ్మశ్రీ, మంత్రి-లక్ష్మీనారాయణశాస్త్రి)లవారి జన్మసమయము. ఈజాతకమునకు ఈగ్రంథమందు ఆనయనముగా గణితోదాహరణము ఆవశ్యకస్థలములందు యివ్వబడును. గతించిన ప్రభవసంవత్సరమునకు పూర్వమగుటచేత పూర్వోక్తప్రకారము ౮౨ టిని ౬౦ చేత గుణించగా = ౪౯౨౦ వచ్చుచున్నది. అందు ౪౮ దినిన్ని, ప్రభవాది గతసంవత్సరములు ౪౯ నిన్ని కూర్చగా, ౫౦౧౭ అగుచున్నవి. ఇవియే కలిగతసంవత్సరములగును.

అవతారిక. ఇపుడు ధృవాబ్దములందెచ్చుక్రమమును జెప్పుచున్నాడు.

శ్లో. గజవేదశరాంభోధి హీనాస్తుకలివత్సరాః,
ధృవోత్పత్తేర్భవేదబ్దగణోగగనచారిణాం. 2

టీ. గజవేదశరాంభోధిహీనాః = (గజ = ౮, వేద = ౪, శర = ౫, అంభోధి = ౪,) = ౪౫౪౮ దీనిచేత, హీనాః-తగ్గిన, కలివత్సరాస్తు-కలిగతసంవత్సరములో, గగనచారిణాం-రవ్యాదిగ్రహములకు, ధృవోత్పత్తేః-ఈగ్రంథనిర్ణయకాలమునుండి, అబ్దగణః-ధృవాబ్దసంఘము, భవేత్-అగును.

తా. కలిగతసంవత్సరములలో ౪౫౪౭ దీనితీవచగా మిగిలినసంఖ్య, ధ్రువాబ్దములగునను౛ట.

ఉ. కలిగతసంవత్సరములు. ౪౯౫౬ ఇందులో ౪౫౪౭ దీని తీవచగా ౪౦౯ వచ్చును. ఇవియే ధ్రువాబ్దములగును.

అవతారిక. ఇపుడు యిష్టకాలమునకు సావనద్యుగణముం దెచ్చెడిక్రమమును నాలుగుశ్లోకములచే జెప్పుచున్నాడు.

శ్లో. ధ్రువాబ్దోర్కగుణో మాస యుక్తోథనఖతాడితః,
ద్విర్న్యఖాక్షీందునందాబ్ధి యుక్షల్లక్షాప్తసంయుతః. 3

టీ. ధ్రువాబ్దః-ధ్రువాబ్దసంఖ్య, అర్కగుణః-౧౨చేతగుణింపబడినదై, మాసయుక్తః-గతమాసములతో జేరినదగుచు, అథ-అదిరెండుప్రతులై, అందుక్రిందుప్రతి, నఖతాడితః-౨౦చేత గుణింపబడినదగుచు, అది, ద్విః-రెండుప్రతులై అందు క్రిందుప్రతి, నఖాక్షీందునందాబ్ధియుక్ =(నఖ=౨౦, అక్షి=౨, ఇందు=౧, నంద=౯, అబ్ధి=౪,)=౪౯౧౨౨౦, దీనితో, యుక్-చేరినదగుచు, షల్లక్షాప్తసంయుతః=షల్లక్షా-ఆరులక్షలచేత, ఆప్త-భాగింపబడగానేర్పడిన, ఆలబ్ధముతో, సంయుతః-పైప్రతిచేరినదగుచు, అదిమరియు,

శ్లో. నగర్క్షయుగ్ధ్రువాబ్దోనో గజాబ్ధిరసలబ్ధయుక్,
దినీకృతో దినైర్యుక్తస్త్రిర్నవాంగాగ్నిసంయుతః. 4

టీ. నగర్క్షయుక్ =(నగ=౭, ఋక్ష=౨౭,)=౨౭౭ దీనితో, యుక్-చేరినదగుచును, అది మరియు, ధ్రువాబ్దోనో=ధ్రువాబ్ద-ధ్రువాబ్దములచే, ఊనః-తగ్గినదియై, గజాబ్ధిరసలబ్ధయుక్ =(గజ=౮, అబ్ధి=౪, రస=౬,)=౬౪౮ దీనిచేత, లబ్ధ-భాగింపబడగానేర్పడిన, ఆలబ్ధముతోటి, యుక్ - పైప్రతిచేరినదగుచు, అది, దినీకృతః-౩౦ చేతగుణింపబడినదై, దినైః-గతతిథులతోటి, యుక్తః-చేరినదగుచు, అది, త్రిః-మూడుప్రతులై, అందుక్రిందుప్రతి, నవాంగాగ్నిసంయుతః=(నవ=౯, అంగ=౬, అగ్ని=౩,)=౩౬౯, దీనితో సంయుతః-కూర్చబడినదగుచు, అది మరియు,

శ్లో. ద్వియుగఘ్నోశ్వరామాద్రిగోక్షీలబ్ధాగ్నిబాణయుక్,
కృతాంగాప్తఉడైర్హీనో భృగువారాద్యహర్గణః. 5

టీ. ద్వియుగఘ్నః =(ద్వి=౨, యుగ=౪,)=౪౨, దీనిచేత, ఘ్నః-గుణింపబడినదగుచును, అశ్వరామాద్రిగోక్షీలబ్ధాగ్నిబాణయుక్ =(అశ్వ=౭, రామ=౩, అద్రి=౭, గో=౯, అక్షీ=౨,)=౨౯౭౩౭, దీనిచేత, లబ్ధ-భాగింపబడగానేర్పడిన లబ్ధముతోడనున్నూ, (అగ్ని=౩, బాణ=౫,)=౫౩, దీనితోడనున్నూ, యుక్-పైప్రతిచేరినదై, అది,కృతాంగాప్తక్షయైః =(కృత=౪, అంగ=౬,)=౬౪, దీనిచేత, ఆప్త-భాగింపబడగానేర్పడినలబ్ధమగు, క్షయైః-క్షయతిథులచేత, హీనః-పైప్రతితగ్గినదగుచు, భృగువారాద్యహర్గణః-శుక్రవారాదిసావనద్యుగణము, (భవేత్) అగును.

శ్లో. ద్యుగణస్సప్తసంభక్త శ్శేషంవారమిహోచ్యతే,
వర్జయేద్వర్ధయేదేకంవారోనాయాతిచేత్తదా. 6

టీ. ద్యుగణః - అహర్గణము, సప్తసంభక్తః - ఏడింటభాగింపబడుచుండ, శేషం-మిగిలినది, ఇహ-ఈగ్రంథమందు, వారం-వాసరమని,ఉచ్యతే-చెప్పబడును, వారః-వాసరము, నాయాతిచేత్-సరిరానియెడల, తదా-అప్పుడు, ఏకం-ఒకటిని, వర్జయేత్-విడచవలెను, ఏకం-ఒకటిని, వర్ధయేత్-కలుపుకొనవలెను.

తా. ధృవాబ్దములను ౧౨ చేత గుణించి, అందు యిష్టమాసపర్యంతము గల గతమాసములనుకలిపి, దానిని రెండుప్రతులుపెట్టి, అందు క్రిందుప్రతిని ౨౦ చేత గుణించి, దానిని రెండుప్రతులుపెట్టి, అందుక్రిందుప్రతిలో ౪౯౧౨౨౦ కలిపి, దానిని ౬౦౦౦౦౦, లక్షలచే భాగించగా వచ్చినలబ్ధమునున్నూ, ౨౭౭ నున్నూ, పైప్రతిలోకలిపి, దానిలో ధృవాబ్దములనువిడిచి, దానిని, ౬౪౫, చేత భాగించగా వచ్చిన లబ్ధము అధికమాసములు. గనుక, దీనిని, పైప్రతిలోకలిపి, దానిని, ౩౦ చేత గుణించగా దినములగును. ఆదినసంఖ్యలో, యిష్టతిథిసహితముగా, శుక్లపక్ష ప్రతిపదాది గతతిథులనుజేర్చి, దానిని మూడుప్రతులుపెట్టి, అందు కొనప్రతిలో ౩౬౯ ని కలిపి, దానిని ౪౨ చేత గుణించి, ౨౯౭౩౭ చేత భాగించగా, వచ్చిన లబ్ధమునున్నూ, ౫౩ టినిన్ని, పైప్రతిలో కలిపి, దానిని ౬౪ చేత భాగించగా లబ్ధము క్షయతిథులగును. ఆక్షయతిథులను పైప్రతిలో విడచగా భృగువారాది, సావనద్యుగణము=(అహర్గణము) అగును. (సావనద్యుగణమనగా) నేటిసూర్యోదయముమొదలు రేపటిసూర్యోదయమువరకు ఒకసావనదిన మనబడును. అట్టి దినసంఘమును, ఇష్టకాలమువరకుగలది సావనద్యుగణము అనబడును. ఈ అహర్గణమును ౭ టిచేత భాగించగా మిగిలినసంఖ్య, ఇక్కడ, శుక్రవారాదిగా వారంబగును. వారముర్రానియెడల, ఆ అహర్గణము లో (౧) ఒకటిని చేర్చుకొనియైనను, విడిచియైనను, వారమును సరిచూచుకొనవలెను.

ఉదాహరణము.

ధ్రువాబ్దములు. ౪౦౯
౧౨

౪౯౦౮
గతమాసములు. ౨
---
1 ప్రతి. ౪౯౧౦ — 2 ప్రతులు అధిక మాసములు.
౧౫౧

౫౦౬౧
౩౦

౧౫౧౮౩౦
౪ గతతిధులు
---
* మొత్తం. ౧౫౧౮౩౪

~~~

2 ప్రతి. ౪౯౧౦
౨౦
---
* 1 ప్రతి. ౯౮౨౦౦
౨౭౭ } 2 ప్రతులు.

౯౮౪౭౭
౪౦౯ ధ్రువాబ్దములు.
---
౬౪౮ (౯౮౦౬౮) ౧౫౧ అధిక మాసములు.
౬౪౮

౩౩౨౬
౩౨౪౦

౮౬౮
౬౪౮

౨౨౦

* 2 ప్రతి. ౯౮౨౦౦
౪౯౧౨౨౦

౬౦౦౦౦౦ (౫౮౯౪౨౦) ౦ లబ్ధం.

* ౧౫౧౮౩౪ ఇది మూడు ప్రతులు.
౨౩౭౬

౧౪౯౪౫౮ అహర్గణము.

~~~

* ౧౫౧౮౩౪
౨౧౪
౫౩
---
౬౪ (౧౫౨౧౦౧) ౨౩౭౬ క్షయతిధులు.
౧౨౮

౨౪౧
౧౯౨

౪౯౦
౪౪౮

౪౨౧
౩౮౪

౩౭

~~~

* ౧౫౧౮౩౪
౩౬౯

౧౫౨౨౦౩
౪౨

౩౦౪౪౦౬
౬౦౮౮౧౨

౨౯౭౩౭ (౬౩౯౨౫౨౬) ౨౧౪ లబ్ధము.
౫౯౪౭౪

౪౪౫౧౨
౨౯౭౩౭

౧౪౭౭౫౬
౧౧౮౯౪౮

౨౮౮౦౮

పైగణకానంద అహర్గణముతో ౭౧౪౪౦౩౯౫౭౮౧౧ ఇది చేర్చినయెడల సృష్ట్యాదిసావనద్యుగణమగును. ఇది భానువారాదికము.
~~~

సృష్ట్యాదిసావనద్యుగణమును ౩౦ చేత భాగించగా వచ్చినలబ్ధమును ౨ చేత గుణించి అందు ౧ నికలిపి ౭ చేత భాగించగా శేషము సూర్యాదిగా సావనమాసాధిపతియగును. మరియు, సృష్ట్యాదిద్యుగణమును ౩౬౦ చేత భాగించగా వచ్చిన లబ్ధమును ౩ చేత గుణించి అందు ౧ నికలిపి ౭ చేత భాగించగా శేషము సూర్యాదిగా సావనవర్షాధిపతియగును. వారాధిపతి, ప్రసిద్ధమేను.

శ్లో. అధిమాసాత్పూర్వమాసే అధిమాసేపివాపునః,
దైవజ్ఞైర్ద్యుగణస్సాధ్యో వక్ష్యమాణప్రకారతః. 7

టీ. అధిమాసాత్-అధికమాసముకంటె, పూర్వమాసే-పూర్వమాసమందైనను, పునః-మరియును, అధిమాసేపివా-అధికమాసమందైనను, వక్ష్యమాణప్రకారతః-చెప్పబొయ్యెడిప్రకారము, దైవజ్ఞైః-జ్యోతిషు్కలచేత, ద్యుగణః-అహర్గణము, సాధ్యః-సాధింపదగినది.

తా. అధికమాసముకంటె పూర్వమాసమందుగాని, లేక, అధికమాసమందుగాని, చెప్పబొయ్యెడి ప్రకారముగా, జ్యోతిషు్కలచే అహర్గణము సాధింపదగినదనుట.

అవతారిక. అట్లు సాధించెడి క్రమమును జెప్పుచున్నాడు.

శ్లో. పూర్వాబ్దాధికమాసేభ్యో వర్తమానాధిమాసకాః,
అధికాయది తేష్వేకం హిత్వాసాధ్యోద్యుసంచయః. 8

టీ. పూర్వాబ్దాధికమాసేభ్యః=పూర్వాబ్ద-గడచినసంవత్సరముయొక్క, అధిమాసేభ్యః-అధికమాససంఖ్యకంటె, వర్తమానాదిమాసకాః=వర్తమాన-జరిగెడుసంవత్సరముయొక్క, అధిమాసకాః-అధికమాసములు, అధికాయది-అధికమైనయెడల, తేషు-వానియందు, ఏకంహిత్వా-ఒకటినివిడిచి, ద్యుసంచయః-అహర్గణము, సాధ్యః-సాధింపదగినది.

తా. పూర్వసంవత్సరపు అధికమాససంఖ్యకంటె, వర్తమానసంవత్సరపు అధికమాససంఖ్య, యెక్కువైనయెడల, ఆ అధికమాససంఖ్యయందు, ఒకటి తీసివేసి పూర్వోక్తప్రకారము అహర్గణము సాధింపదగినదనుట.

అవతారిక. ఇపుడు, అధికక్షయమాసముల స్వరూపమును రెండు శ్లోకములచే జెప్పుచున్నాడు.

శ్లో. అర్కసంక్రాంతిరహిత శ్చాంద్రమాసోఽధికస్స్మృతః,
ద్విసంక్రాంతియుత శ్చాంద్రః క్షయమాసఇతీరితః. 9

టీ. అర్క-సంక్రాంతిరహితః - సూర్యసంక్రమణములేని, చాంద్రమాసః-చాంద్రమాసము, అధికః-అధికమాసమని, స్మృతః-చెప్పబడినది, ద్విసంక్రాంతియుతః-రెండు సూర్యసంక్రమణములతో జేరిన, చాంద్రః-చాంద్రమాసము, క్షయమాస ఇతి-క్షయమాసమని, ఈరితః-చెప్పబడెను.

తా. సూర్యసంక్రమణములేని చాంద్రమాసము, అధికమాసమనియు, రెండుసూర్యసంక్రమణములతో జేరిన చాంద్రమాసము, క్షయమాసమనియు చెప్పబడునను.

శ్లో. క్షయోత్పత్తిః కార్తికాది త్రయేనాన్యత్ర సంభవేత్,
తదానీం వర్షమధ్యేవ ద్వామాసౌ భవతో౽ధికౌ, 10

టీ. క్షయోత్పత్తిః-క్షయమాసజననము, కార్తికాదిత్రయే-కార్తికాదిమూడుమాసములయందు, సంభవేత్-అగును, అన్యత్ర - ఇతరమాసములయందు, నసంభవేత్-కలుగదు, తదానీం-క్షయమాసోత్పత్తికల్గినపుడు, వర్షమధ్యేవ - ఒకసంవత్సరమందే, అధికామాసౌ-అధికమాసములు, ద్వౌ-రెండు, భవతః-రాగలవు.

తా. క్షయమాసము, కార్తిక, మార్గశీర్ష, పుష్యమాసములయందే వచ్చునుగాని, యితరమాసములయందు రానేరదు. అట్లు వచ్చినపుడు ఆసంవత్సరమందే రెండు అధికమాసములు రాగలవనుట.

అవతారిక. ఇపుడు, పూర్వోక్తగణకానందద్యుగణమువల్ల మధ్యగ్రహములం దెచ్చెడి క్రమమును అయిదు శ్లోకములచే జెప్పుచున్నాడు.

శ్లో. ద్యుగణో భూగుణహతో రామదంతశశిహృతః,
భగణాద్యర్కశుక్రజ్ఞాః మందారేజ్యచలోచ్చకం. 11

టీ. ద్యుగణః-అహర్గణము, భూగుణహతః =(భూ=౧, గుణ=౩,)=౩౧ చేత, హతః-గుణింపబడినదై, రామదంతశశిభిః =(రామ=౩, దంత=౩౨, శశిభిః=౧౧,)=౧౧౩౨౩, దీనిచేత, హృతః-భాగింపబడగా నేర్పడిన, భగణాది-సూర్యుని భగణాదిరూపము, అర్కశుక్రజ్ఞాః - రవి శుక్ర బుధ గ్రహములుగాను, మందారేజ్యచలోచ్చకం = మందారేజ్య - శని కుజ గురువుల నెడి గ్రహములకు, చలోచ్చకం-శీఘ్రోచ్చముగాను, (భవేత్) అగును.

శ్లో. అహర్గణః ఖఖాంగఘ్నో గుణాంకాగ్నిస్వపైశ్శశీ,
సప్తాష్టషడ్భిస్సంభక్తో ద్యుగణో ధరణీసుతః. 12

టీ. అహర్గణః-ద్యుగణము, ఖఖాంగఘ్నః=(ఖ=౦, ఖ=౦, అంగ=౬,)=౬౦౦,వీనిచేత, ఘ్నః-గుణింపబడినదై, గుణాంకాగ్నినృపైః=(గుణ=౩, అంక=౯, అగ్ని=౩, నృపైః=౧౬,)=౧౬౩౯౩, వీనిచేత భాగింపబడగా నేర్పడిన భగణాదికము, శశీ - చంద్రుడగును, ద్యుగణః - అహర్గణము, సప్తాష్ట షడ్భిః=(సప్త=౭, అష్ట=౮, షడ్భిః=౬,)=౬౮౭, వీనిచే, సంభక్తః-భాగింపబడగా నేర్పడిన భగణాదికము, ధరణీసుతః-కుజుండగును.

శ్లో. సురఘ్నద్యుగణో రామ ఖాంక నేత్రైర్జ్ఞ శీఘ్రకం,
దశఘ్నద్యుగణో లోక దంతవహ్నియుగైర్గురుః. 13

టీ. ద్యుగణః-అహర్గణము, సురఘ్నః-౩౩చే గుణింపబడినదై, రామఖాంక నేత్రైః=(రామ=౩, ఖ=౦, అంక=౯, నేత్రైః=౨,)=౨౯౦౩చే భాగింప బడగా నేర్పడిన భగణాదికము, జ్ఞశీఘ్రకం - బుధశీఘ్రోచ్చకమగును, ద్యుగణః-అహర్గణము, దశఘ్నః-౧౦ చే గుణింపబడినదై, లోకదంతవహ్నియుగైః=(లోక =౩, దంత=౩౨, వహ్ని=౩, యుగైః=౪,)=౪౩౩౨౩ వీనిచే భాగింప బడగా నేర్పడినభగణాదికము, గురుః-బృహస్పతియగును.

శ్లో. దశఘ్నద్యుగణశ్శుక్ర శీఘ్రమద్రిజినాశ్విభిః,
ద్యుగణో రసతర్కాద్రి దశభక్తశ్శనైశ్చరః. 14

టీ. ద్యుగణః - అహర్గణము, దశఘ్నః-౧౦ చే గుణింపబడినదై, అద్రిజినా శ్విభిః=(అద్రి=౭, జిన=౨౪, అశ్విభిః=౨)=౨౨౪౭, వీనిచేభాగింపబడగా నేర్పడినభగణాదికము,శుక్రశీఘ్రం-శుక్రశీఘ్రోచ్చకమగును,ద్యుగణః-అహర్గణము, రసతర్కాద్రిదశభక్తః=(రస=౬, తర్క=౬, అద్రి=౭, దశ=౧౦,)= ౧౦౭౬౬, వీనిచే, భక్తః - భాగింపబడగా నేర్పడినభగణాదికము, శనైశ్చరః-శని యగును.

శ్లో. చంద్రోచ్చంద్యుగణాద్దిగ్ఘ్నా ద్భూదంతదశనైహృతాత్,
రాహుర్భవేద్ద్యుగాంకాద్రి రసాప్తదినసంచయాత్. 15

టీ. దిగ్ఘ్నాత్-౧౦ చే గుణింపబడినదియు, భూదంతదశనైః=(భూ=౧, దంత=౩౨, దశనైః=౩౨,)=౩౨౩౨౧ వీనిచే, హృతాత్-భాగింపబడినదియు నగు, ద్యుగణాత్-అహర్గణమువలన,చంద్రోచ్చం-భగణాదిరూపముగలచంద్రోచ్చ

మును, అనగా ద్యుగణమును ౧౦ చే గుణించి ౩౨౩౨౧ చే భాగించవలె ననుట. యుగాంకాద్రిరసాప్తదినసంచయాత్ = (యుగ = ౪, అంక = ౯, అద్రి = ౭, రస = ౬,) = ౬౭౯౪ దీనిచేత, ఆప్త - భాగింపబడిన, దినసంచయాత్ - అహర్గణమువలన, రాహుః - రాహువు, భవేత్ - అగును. అనగా అహర్గణమును, ౬౭౯౪ చే భాగించబడగా నేర్పడినది భగణాదిరాహువగుననుట. ఇట్లు భగణాదిగాయేర్పడిన రవ్యాదిమధ్యగ్రహములకు భగణములతో ప్రయోజనములేదు. గనుక, భగణములను విడచి రాశ్యాదిగ్రహములను వ్రాసికొనవలెను.

తా. అహర్గణమును ౩౧ చే గుణించి ౧౧౩౨౩ చే భాగించగా భగణాది సూర్యుండగును. అనగా, గణకానంద అహర్గణమును ౩౧ చే గుణించి ౧౧౩౨౩ చే భాగించగా లబ్ధము భగణములగును. ఆశేషమును ౧౨ చేగుణించి మరల ౧౧౩౨౩ చే భాగించగా లబ్ధము రాసులగును. ఆశేషమును ౩౦ చే గుణించి మరల ౧౧౩౨౩ చే భాగించగా లబ్ధము భాగలగును. ఆశేషమును ౬౦ చే గుణించి మరల ౧౧౩౨౩ చే భాగించగా లబ్ధము లిప్తలగును. ఆశేషమును ౬౦ చే గుణించి మరల ౧౧౩౨౩ చే భాగించగా లబ్ధము విలిప్తలగును. ఇట్లు యేర్పడిన భగణరాశిభాగ లిప్తావిలిప్తలలో, భగణములతో ప్రయోజనములేదు. గనుక, భగణములనువదలి, రాశ్యాదిగా సూర్యుని వ్రాసుకొనవలయును. ఈప్రకారమే అన్నిగ్రహములకు భగణములను వదలివేయవలసినది. ఇట్లు యేర్పడిన రాశ్యాదిరూపముగల సూర్యుండు గ్రహస్ఫుటమందు రవి బుధ శుక్రులకు గ్రహముగాను, కుజగురుశనులకు శీఘ్రోచ్చముగా నుండును. బుధ శుక్రులు తమస్ఫుటమందు తమకు తామే శీఘ్రోచ్చలుగా నగుదురనుట.

గ్రహగుణకారసంఖ్యలు.		గ్రహభాగహారసంఖ్యలు.
చంద్రునకు	౬౦౦	౧౬౩౯౩
కుజునకు		౬౮౭
బుధునకు	౩౩	౨౯౦౩
గురునకు	౧౦	౪౩౩౨౩
శుక్రునకు	౧౦	౨౨౪౭
శనికి		౧౦౭౬౬
చంద్రోచ్చమునకు	౧౦	౩౨౩౨౧
రాహువునకు		౬౭౯౪

సూర్యునివలెనే, యీ పైజెప్పిన ఆయా గ్రహగుణకారసంఖ్యచే, అహర్గణమును గుణించి ఆయా గ్రహభాగహార సంఖ్యచే భాగించి, భగణరాశిభాగ లిప్తావిలిప్తలరూపముం గల గ్రహములను సాధించుకొని, భగణము లను విడచి, రాశ్యాదిగా గ్రహములను వ్రాసుకొనవలయును. ఇది మధ్యగ్రహము లన దునబ్బును టి.

ఇందుకు ఉదాహరణములు.

రవికి.

ద్యుగణము. ౧౪౯౪౫౮
౩౧
౧౪౯౪౫౮
౪౪౮౩౭౪
౧౧౩౨౩) ౪౬౩౩౧౯౮ (౪౦౯, భగణములు.
౪౫౨౯౨
౧౦౩౯౯౮
౧౦౧౯౦౭
శేషము. ౨౦౯౧
౧౨
౪౧౮౨
౨౦౯౧
౧౧౩౨౩) ౨౫౦౯౨ (౨, రాసులు
౨౨౬౪౬
శేషము. ౨౪౪౬
౩౦
౧౧౩౨౩) ౭౩౩౮౦ (౬, భాగలు
౬౭౯౩౮
శేషము. ౫౪౪౨
౬౦
౧౧౩౨౩) ౩౨౬౫౨౦ (౨౮, లిప్తలు
౨౨౬౪౬
౧౦౦౦౬౦
౯౦౫౮౪
శేషము. ౯౪౭౬
౬౦
౧౧౩౨౩) ౫౬౮౫౬౦ (౫౦, విలిప్తలు.
౫౬౬౧౫
౨౪౧౦

రా - భా - లి - వి
ఇట్లుమధ్యరవి. ౨ - ౬ , ౨౮ - ౫౦

చంద్రునకు.

ద్యుగణము, ౧౪౯౪౫౮
౬౦౦
౧౬౩౯౩) ౮౯౬౭౪౮౦౦ (౫౪౭౦, భగణములు.
౮౧౯౬౫
౭౭౦౯౮
౬౫౫౭౨
౧౧౫౨౬౦
౧౧౪౭౫౧
శేషము. ౫౦౯౦
౧౨
౧౬౩౯౩) ౬౧౦౮౦ (౩, రాసులు.
౪౯౧౭౯
శేషము. ౧౧౯౦౧
౩౦
౧౬౩౯౩) ౩౫౭౦౩౦ (౨౧, భాగలు.
౩౨౭౮౬
౨౯౧౭౦
౧౬౩౯౩
శేషము. ౧౨౭౭౭
౬౦
౧౬౩౯౩) ౭౬౬౬౨౦ (౪౬, లిప్తలు.
౬౫౫౭౨
౧౧౦౯౦౦
౯౮౩౫౮
శేషము. ౧౨౫౪౨
౬౦
౧౬౩౯౩) ౭౫౨౫౨౦ (౪౫, విలిప్తలు.
౬౫౫౭౨
౯౬౮౦౦
౮౧౯౬౫
౧౪౮౩౫

భగణములనువదలగా రాశ్యాదిచంద్రుడు, } రా - భా - లి - విలి
౩ - ౨౧ - ౪౬ - ౪౫

ఇందుకు ఉదాహరణములు.

చంద్రోచ్చమునకు.

ద్యుగణము, ౧౪౯౪౫౮
౧౦
౩౨౩౨౧) ౧౪౯౪౫౮౦ (౪౬, భగణములు.
౧౨౯౨౮౪
౨౦౧౭౪౦
౧౯౩౯౨౬
శేషము. ౭౮౧౪
౧౨
౩.౨౩.౨౧) ౯౩౭౬౮ (౨, రాసులు.
౬౪౬౪౨
శేషము. ౨౯౧౨౬
౩౦
౩.౨౩.౨౧) ౮౭౩౭౮౦ (౨౭, భాగలు.
౬౪౬౪౨
౨౨౭౩౬౦
౨౨౬౨౪౭
శేషము. ౧౧౧౩
౬౦
౩౨౩.౨౧) ౬౬౭౮౦ (౨, లిప్తలు.
౬౪౬౪౨
శేషము. ౨౧౩౮
౬౦
౩౨౩.౨౧) ౧౨౮౨౮౦ (౩, విలిప్తలు.
౯౬౯౬౩
౩౧౩౧౭

భగణములనువదలగా } రా। భా। లి। విలి
రాశ్యాదిచంద్రోచ్చము } ౨-౨౭-౨-౩

ఈప్రకారమే అన్నిగ్రహములను ఆ యా గుణకార భాగహారములచేత సాధించవలయును.

కుజునకు.

౬౮౭) ౧౪౯౪౫౮ (౨౧౭ భగణములు.
౧౩౭౪
౧౨౦౫
౬౮౭
౫౧౮౮
౪౮౦౯
శేషము. ౩౭౯
౧౨
౬౮౭) ౪౫౪౮ (౬, రాసులు
౪౧౨౨
శేషము. ౪౨౬
౩౦
౬౮౭) ౧౨౭౮౦ (౧౮, భాగలు
౬౮౭
౫౯౧౦
౫౪౯౬
శేషము. ౪౧౪
౬౦
౬౮౭) ౨౪౮౪౦ (౩౬, లిప్తలు
౨౦౬౧
౪౨౩౦
౪౧౨౨
శేషము. ౧౦౮
౬౦
౬౮౭) ౬౪౮౦ (౯, విలిప్తలు
౬౧౮౩
౨౯౭

రా-భా-లి-విలి
ఇట్లు మధ్యకుజుడు. ౬-౧౮-౩౬-౯

అవతారిక. ఇపుడు, గ్రహసంస్కారక్రమమును మూడుశ్లోకములచే జెప్పుచున్నాడు.

శ్లో. కర్తవ్యాఃపంచసంస్కారాః మధ్యఖేటేషుసర్వదా,
పూర్వధ్రువఃప్రథమత స్త్రిగుణాబ్ద స్తతఃపరం. 16

టీ. మధ్యఖేటేషు-మధ్యగణమువల్ల యేర్పడిన మధ్యగ్రహములయందు, సర్వదా-ఎల్లపుడును, పంచసంస్కారాః-ఐదుసంస్కారములు, కర్తవ్యాః-చేయదగినవి, అందు, ప్రథమతః-మొదటను, పూర్వధ్రువః-పూర్వధ్రువంబును, తతః - పిమ్మటను, త్రిగుణాబ్దః-త్రిగుణాబ్దసంస్కారంబును.

శ్లో. దేశాంతరంబీజఫలం బాహోఃఫలమితిక్రమాత్,
సూర్యజ్ఞయోర్బీజఫల మను క్తంశాస్త్రకర్తృభిః. 17

టీ. (పరం)-ఆపిమ్మటను, దేశాంతరం-దేశాంతరసంస్కారంబును, (పరం)-అటుపిమ్మటను, బీజఫలం-దృక్సంస్కారంబును,(పరం)-ఆపిమ్మటను,బాహోఃఫలం-రవిభుజాఫలసంస్కారంబును, ఇతి-ఈప్రకారము, క్రమాత్-క్రమముగాను, (కర్తవ్యాః)-ఐదుసంస్కారములుచేయదగినవి, శాస్త్రకర్తృభిః-శాస్త్రకర్తలచేత, సూర్యజ్ఞయోః-రవిబుధులకు, బీజఫలం-దృక్సంస్కారంబు, అనుక్తం-చెప్పబడలేదు.

శ్లో. చంద్రోచ్చస్యతథారాహో శ్చంద్రార్కగ్రహణాదిషు,
ఆవశ్యకత్వాత్ కర్తవ్యం నతిధ్యానయనాదిషు. 18

టీ. తథా - ఆప్రకారము, చంద్రోచ్చస్య-చంద్రోచ్చమునకు, రాహోః - రాహువునకును, చంద్రార్కగ్రహణాదిషు-చంద్రసూర్యగ్రహణాదులయందు, అవశ్యకత్వాత్-అవశ్యమగుటవలన, కర్తవ్యం-దృక్సంస్కారము చేయదగినది, తిధ్యానయనాదిషు-తిధ్యానయనాదులయందు, నకర్తవ్యం - చంద్రోచ్చరాహువులకు దృక్సంస్కారము చేయుదగదు.

తా. పూర్వోక్తమధ్యగణమువలన యేర్పడిన మధ్యగ్రహములయందు, ఐదుసంస్కారములుచేసి, పిమ్మట ప్రత్యేకముగ స్ఫుటముచేయవలెను. ఆపంచసంస్కారంబు లెవ్వియనిన:—౧-పూర్వధ్రువంబును, ౨-త్రిగుణాబ్దఫలంబును, 3-దేశాంతరంబును, ౪-దృక్సంస్కారంబును, ౫-రవిభుజాఫలసంస్కారంబును, ఇట్లు క్రమముగా చేయవలెను. అందు రవిబుధులకు దృక్సంస్కారము సిద్ధాంతశాస్త్రకర్తలచేత చెప్పబడలేదు. చంద్రోచ్చరాహువులకు సూర్యచంద్రగ్రహణాదులయందు దృక్సంస్కారము చేయవలయునుగాని, తిధ్యాదులం దెచ్చునపుడు ఆచంద్రోచ్చరాహువులకు దృక్సంస్కారము చేయదగదు. ఈపంచసంస్కారములం జేసిన గ్రహములను పిమ్మట స్ఫుటము చేయవలయు. గనుక, ఈపంచసంస్కారస్వరూపములను యీదిగువ క్రమముగా జెప్పబడుననుట.

అవతారిక. అందు ౧-టవసంస్కారమగు, (గ్రహముల పూర్వధ్రువములను) ఆరుశ్లోకములచే జెప్పుచున్నాడు.

శ్లో. శివభూపద్వ్యక్షిగుణాః రవేఃపూర్వధ్రువోభవేత్,
రుద్రాష్టాంగార్ణవసురా శ్చంద్రస్యాయంప్రకీర్తితః. 19

టీ. రవేః-సూర్యునియొక్క, పూర్వధ్రువః-పూర్వధ్రువము, శివభూపద్వ్యక్షిగుణాః = (శివ = ౧౧, రాసులును, భూప = ౧౬, భాగములును, (ద్వి = ౨, అక్షి = ౨,) = ౨౨, లిప్తలును, గుణాః = 3, విలిప్తలును,) భవేత్-అగును. చంద్రస్య-చంద్రునకు, రుద్రాష్టాంగార్ణవసురాః = (రుద్ర = ౧౧, రాసులును, అష్ట = ౮, భాగలును, (అంగ = ౬, అర్ణవ = ౪,) = ౪౬, లిప్తలును, సురాః - 33, విలిప్తలును, అయం-ఈపూర్వధ్రువము, ప్రకీర్తితః-చెప్పబడెను.

శ్లో. వ్యోమార్కనఖషడ్వేదాః కుజస్యాయంధ్రువస్సదా,
బుధస్యతుగిరీంద్వర్క నిగమాబ్ధయఏవచ. 20

టీ. కుజస్య-అంగారకునకు, వ్యోమార్కనఖషడ్వేదాః = (వ్యోమ = ౦, రాసులును, అర్క = ౧౨ భాగలును, నఖ = ౨౦ లిప్తలును, (షట్ = ౬, వేదాః = ౪,) = ౪౬ విలిప్తలును, అయంధ్రువః-ఈపూర్వధ్రువము, సదా - ఈగ్రంధమం జెల్లపుడును, (భవేత్) అగును. బుధస్యతు, బుధునిపూర్వధ్రువమో, గిరీంద్వర్క-నిగమాబ్ధయః = (గిరి = ౭ రాసులును, ఇందు = ౧ భాగయు, అర్క = ౧౨ లిప్తలును, (నిగమ = ౪, అబ్ధయః = ౪,) = ౪౪ విలిప్తలును, (భవేత్) అగును.

శ్లో. గురోఃపంచాష్టతర్కేందు నఖాఃపూర్వధ్రువఃకవేః,
రుద్రఖేచరనందైక బాహవస్స్యాత్తతశ్శనేః. 21

టీ. గురోః-గురునియొక్క, పూర్వధ్రువః-పూర్వధ్రువము, పంచాష్టతర్కేందునఖాః = (పంచ = ౫ రాసులును, అష్ట = ౮ భాగలును, (తర్క = ౬, ఇందు = ౧,) = ౧౬ లిప్తలును, నఖాః = ౨౦ విలిప్తలును,) (భవేత్) అగును. కవేః-శుక్రునిపూర్వధ్రువము, రుద్రఖేచరనందైకబాహవః = (రుద్ర = ౧౧ రాసులును, ఖేచర = ౯ భాగలును, నంద = ౯ లిప్తలును, (ఏక = ౧, బాహవః = ౨,) = ౨౧ విలిప్తలును, స్యాత్-అగును. తతః-అనంతరము, శనేః-శనియొక్క-పూర్వధ్రువము.

శ్లో. గుణాష్టేందునవాంభోధి రసరామా స్తతఃపరం,
చంద్రోచ్చస్యద్విసప్తేందు తారార్కా స్తమస స్తథ ః. 22

టీ. (శనిపూర్వధ్రువము) గుణాష్టేందునవాంభోధిరసరామాః = (గుణ = 3 రాసులును, (అష్ట = ౮, ఇందు = ౧,) = ౧౮ భాగలును, (నవ = ౯, అంభోధి = ౪,)

=౪౯ లిప్తలును. (రస = ౬, రామాః = ౩,) = ౩౬ విలిప్తలును,) (భవేత్) అగును. తతఃపరం - అనంతరము, చంద్రోచ్చస్య - చంద్రోచ్చముయొక్క - పూర్వ ధ్రువము, ద్విసప్తేందుతారార్కాః = (ద్వి = ౨ రాసులును, (సప్త = ౭, ఇందు = ౧,) = ౧౭ భాగలును, తారా = ౨౭ లిప్తలును, అర్కాః - ౧౨ విలిప్తలును,) (భవేత్) అగును. అథ - అనంతరము, తమసస్తు - రాహువుయొక్క - పూర్వధ్రువము.

శ్లో. గగనాక్షిఖరామాశ్చ విలిప్తాఃపుష్కరాంకితాః,
భవంత్యేతైర్యుతాస్సర్వే మధ్యాహ్నసమయగ్రహాః. 23

టీ. (రాహుపూర్వధ్రువము) గగనాక్షిఖరామాశ్చ = (గగన = ౦, రాసులును, అక్షి = ౨ భాగలును, (ఖ = ౦, రామాశ్చ = ౩,) = ౩౦ లిప్తలును, విలిప్తాః - విలిప్తలు, పుష్కరాంకితాః = పుష్కర - బిందువే, అంకితాః - గురుతు గలవి,) అనగా విలిప్తలు సున్నయనుట. ఏతైః - ఈరాశ్యాదిపూర్వధ్రువములతో, యుతాః - కూడిన, సర్వే - ద్యుగణమువల్ల యేర్పడిన సూర్యాది మధ్యగ్రహంబు లన్నియు, మధ్యాహ్నసమయగ్రహాః = మధ్యాహ్నసమయ - మధ్యాహ్నకాలిక, గ్రహాః - గ్రహములు, భవంతి - అగుచున్నవి.

శ్లో. స్వధ్రువేణవియుక్తోసౌ మధ్యరాహుస్స్ఫుటోభవేత్,
రాశిషట్కయుతేచాస్మిన్ రాహౌ కేతుర్వినిశ్చితః. 24

టీ. స్వధ్రువేణ - తనపూర్వధ్రువముచేత, వియుక్తః - తీవచబడిన, అసౌమధ్యరాహుః - ద్యుగణమువల్లయేర్పడిన ఈమధ్యరాహువు, స్ఫుటః - స్ఫుటరాహువు, భవేత్ - అగును. అస్మిన్ రాహౌ - ఈస్ఫుటరాహువందు, రాశిషట్క - ఆరురాసులు, యుతేచ - కూడగా, కేతుః - కేతుగ్రహంబు, వినిశ్చితః - నిశ్చయింపబడును.

తా. గ్రహముల రాశ్యాదిపూర్వధ్రువములు.

	రాశి-భాగ-లిప్తా-విలిప్తలు.		రాశి-భాగ-లిప్తా-విలిప్తలు.
రవికి.	౧౧-౧౬-౫౨-౩	శుక్రునకు.	౧౧-౯-౯-౨౧
చంద్రునకు.	౧౧-౮-౪౬-౩౩	శనికి.	౩-౧౮-౪౯-౩౬
కుజునకు.	౦-౧౨-౨౦-౪౬	చంద్రోచ్చమునకు.	౨-౧౭-౨౭-౧౨
బుధునకు.	౭-౧-౧౨-౪౪		
గురునకు.	౫-౮-౧౬-౨౦	రాహువునకు.	౦-౨-౩౦-౦

ఆయాగ్రహముల రాశ్యాది పూర్వధ్రువములను ఆయా మధ్యగ్రహములలో కలపవలయును. ఇట్లుచేయగా మధ్యాహ్న సమయగ్రహము లగును. రాహువునకు మాత్రము అతనిరాశ్యాదిపూర్వధ్రువములో తీవచగా మధ్యాహ్నకాలికస్ఫుటరాహు వగును. ఈస్ఫుటరాహువులో ఆరురాసులుకలపగా కేతుగ్రహంబగుననుట.

ఉదాహరణములు.

మధ్యరవి.	౨-౬-౨౮-౫౦	మధ్యచంద్రుడు.	౩-౨౧-౪౬-౪౫
పూర్వధ్రువము.	౧౧-౧౬-౫౨-౩	పూర్వధ్రువము.	౧౧-౮-౪౬-౩౩
రాశ్యాదిరవి.	౧-౨౩-౨౦-౫౩	రాశ్యాదిచంద్రుడు.	౩-౦-౩౩-౧౮

మధ్యచంద్రోచ్చము.	౨-౨౭- ౨- ౩	మధ్యకుజుడు.	౬-౧౮-౩౬- ౯
పూర్వధ్రువము.	౨-౧౭-౨౭-౧౨	పూర్వధ్రువము.	౦-౧౨-౨౦-౪౬
చంద్రోచ్చము.	౫-౧౪-౨౯-౧౫	రాశ్యాదికుజుడు.	౭- ౦-౫౬-౫౫

ఈ గ్రహములకు (౨)వదియగు (త్రిగుణాబ్దసంస్కారమును) మూడు శ్లోకములచే చెప్పుచున్నాడు.

శ్లో. త్రిగుణాబ్దానవాంకాగ్ని వేదైర్నేత్రర్తుబాహుభిః,
శైలాంకాశ్వియుగైశ్ఛిద్ర గుణనేత్రాగ్నివహ్నిభిః. 25

టీ. త్రిగుణాబ్దః=త్రిగుణ-మూటిచేత గుణింపబడిన, అబ్దః-ధృవాబ్దసంఖ్య, రవ్యాదిగ్రహక్రమమున, నవాంకాగ్నివేదైః=(నవ=౯, అంక=౯, అగ్ని=౩, వేదైః=౪,)=౪౩౯౯ చేతను, నేత్రర్తుబాహుభిః=(నేత్ర=౨, ఋతు=౨౭, బాహుభిః=౨,)=౨౨౭౨ చేతను, శైలాంకాశ్వియుగైః=(శైల=౭, అంక=౯, అశ్వి=౨, యుగైః=౪,)=౪౨౯౭ చేతను, ఛిద్రగుణనేత్రాగ్నివహ్నిభిః=(ఛిద్ర=౯, గుణ=౩, నేత్ర=౨, అగ్ని=౩, వహ్నిభిః=౩,)=౩౩౨౩౯ చేతనున్నూ.

శ్లో. వేదాగ్నిపర్వతనఖైః పారావారవియద్గజైః,
రామార్థాంగభవైర్వేద తురగర్తునగాగ్నిభిః. 26

టీ. వేదాగ్నిపర్వతనఖైః=(వేద=౪, అగ్ని=౩, పర్వత=౭, నఖైః=౨౦,)౨౦౭౩౪ చేతను, పారావారవియద్గజైః=(పారావార=౪, వియత్=౦, గజైః=౮,)=౮౦౪, చేతను, రామార్థాంగభవైః=(రామ=౩, అర్థ=౫, అంగ=౬, భవైః=౧౧,)=౧౧౬౫౩ చేతను, వేదతురగర్తునగాగ్నిభిః=(వేద=౪, తురగ=౭, ఋతు=౬, నగ=౭, అగ్నిభిః=౩,)=౩౭౬౭౪ చేతనున్నూ.

శ్లో. కృతాగ్నిషట్కర్త్రైర్భక్తః ఫలంభాగాదికంఋణం,
రవీందుగురుసౌమ్యానామితరేషాంధనంభవేత్. 27

టీ. కృతాగ్నిషట్కర్త్రైః=(కృత=౪, అగ్ని=౩, షట్=౬, కర్త్రైః=౨,=)=౨౬౩౪ చేతను, భక్తః-భాగింపబడగానేర్పడిన, భాగాదికం-భాగాదిరూపమగు, ఫలం - లబ్ధమును, రవీందుగురుసౌమ్యానాం - రవిచంద్రగురుబుధులకు, ఋణంభవేత్-తీవిచుటయగును, ఇతరేషాం-ఇతరగ్రహములకు, అనగా, కుజశుక్రశనిచంద్రోచ్చ రాహువుల కనుట, ధనంభవేత్ - కూడుటయగును, ఇపుడు ముద్రింపించబడియుండు గణకానందమందు, "ఋణం, రవీంద్వగ్వార్యసౌమ్యానాం" అను పాఠముచెప్పిన, రాహువునకును, త్రిగుణాబ్దసంస్కారఫలము తీవచవలెను. అట్లు తీవిచినయెడల రాహుగ్రహము సూర్యసిద్ధాంతప్రకారము సరివచ్చుటలేదు. కనుక, నాచే నభ్యసింపబడిన ప్రాచీనపాఠ ప్రకారము టీక వ్రాయబడెను. ఈ ప్రకారము గ్రహము సూర్యసిద్ధాంతమునకు సరివచ్చుచున్నది.

తా. ధృవాబ్దములను ౩చేత గుణించి ఈక్రింద జెప్పబడిన ఆయాగ్రహభాగ

శ్లో. కలాదితత్ఫలం ప్రాచ్యాం గ్రహేషుపరిశోధయేత్,
భూరేఖాపశ్చిమేభాగే గ్రహలిప్తాదిభిర్యుజేత్. 29

టీ. తత్ఫలం-దానిలబ్ధమగు, కలాది-లిప్తావిలిప్తలను, ప్రాచ్యాం-భూరేఖకు తూర్పుదేశమున, గ్రహేషు-గ్రహములయందు, పరిశోధయేత్ - తివశవలెను, భూరేఖాపశ్చిమే = భూరేఖా-భూరేఖకు, పశ్చిమే-పడమటిదైన, భాగే - దేశమందు, గ్రహలిప్తాదిభిః-ఆయాగ్రహలిప్తాదులతోటి, యుజేత్-కూర్చవలెను.

తా. లంకామేరుపర్వతములకు సూత్రరూపముగా, లౌహితక ఉజ్జయినీపట్టణములమార్గంబునకుపరిభాగంబున, దక్షిణోత్తరముగానుండెడు భూరేఖకు తూర్పు పడమర దిశలయందుండు యోజనములచేత, క్రిందచెప్పబోయ్యెడిఆయాగ్రహమధ్యగతులను గుణించి ౪౭౦౦ చేత భాగించగా లబ్ధము లిప్తలగును. ఆశేషమును ౬౦ చేత గుణించి మరల భాగించగా లబ్దము విలిప్తలగును. ఇట్లు యేర్పడిన లిప్తావిలిప్తలను భూరేఖకు తూర్పుననుండు దేశస్థులు, ఆయాగ్రహములలో తివచవలెను. భూరేఖకు పడమరదిశనుండువారు, ఆయాగ్రహములలో కూర్చవలెననుట.

భూరేఖకు, ప్రాక్పశ్చిమదేశాంతరస్థితయోజనములం దెలిపెడి చక్రము.

దేశ సంఖ్య.	వర్ణక్రమ దేశ నామములు.	రేఖకు దేశము ఉండు దిక్కు.	దూర యోజనములు.	దేశ సంఖ్య.	వర్ణక్రమ దేశ నామములు.	రేఖకు దేశము ఉండు దిక్కు.	దూర యోజనములు.
౧	ఆర్కాడు ...	తూర్పు	౨౬	౧౮	తిరువనందపురము,	తూర్పు	౮
౨	ఉదకమండలము.	...	౭	౧౯	ధార్వాడ-ఇది రేఖోపరిస్థితము.	...	
౩	కడప ...	...	౧౩	౨౦	నాగపూరు ...	...	౨౫
౪	కన్ననూరు ...	పశ్చిమ	౪	౨౧	నెల్లూరు ...	...	౩౧
౫	కర్నూలు ...	తూర్పు	౧౭	౨౨	ప్రయాగ ...	...	౪౫
౬	కాంచీపురము ...	...	౨౯	౨౩	బళ్లారి ...	...	౮
౭	కాకినాడ ...	...	౪౯	౨౪	బెంగుళూరు ...	...	౧౪
౮	కాశి ...	...	౫౪	౨౫	మంగుళూరు ...	పశ్చిమ	౮
౯	కోయంబుత్తూరు.	...	౮	౨౬	మచిలీపట్టణము...	తూర్పు	౪౦
౧౦	గుంటూరు ...	...	౩౪	౨౭	మధుర ...	...	౪౯
౧౧	గుత్తి ...	...	౧౪	౨౮	మైసూరు ...	...	౭
౧౨	గూడలూరు ...	...	౨౯	౨౯	రాజమహేంద్రము ...	...	౪౪
౧౩	గంజము ...	...	౭౦	౩౦	విజయనగరము...	...	౫౭
౧౪	చెన్నపురి ...	...	౨౫	౩౧	విశాఖపట్టణము...	...	౫౬
౧౫	చిత్తూరు ...	...	౩౩	౩౨	శ్రీకాకుళము ...	...	౬౧
౧౬	తంజావూరు ...	...	౨౫	౩౩	సేలము ...	...	౧౭
౧౭	తిరునల్వేలి ...	...	౨౧	౩౪	హైదరాబాదు...	...	౨౧

ఇందుకు ఉదాహరణము.

లిప్తలు-విలిప్తలు.

రవిమధ్యగతి. ౫౯ - ౮

దూరయోజనములు. ౩౯

౫౩౧ - ౩౧౨

౧౭౭

౨౩౦౧ - ౩౧౨

౫ - ౩౦౦

౪౮౦౦)౨౩౦౬ -౧౨(౦-లిప్త

౬౦

౧౩౮౩౬౦

౧౨

౪౮౦౦)౧౩౮౩౭౨(౨౮-విలిప్త

౯౬౦౦.

౪౨౩౭౨

౩౮౪౦౦

౩౯౭౨

ఇవియే, దేశాంతర లిప్తావిలిప్తలు. ఈ ప్రకారము అన్నిగ్రహములకును వారివారి గతులచేత లిప్తావిలిప్తలనుసాధించవలెను.

ఇట్లుగణితముచేయగా కోత్రపట్టణమునకు

	దేశాంతర లిప్తలు విలిప్తలు
రవికి	౦ - ౨౮
చంద్రునకు ...	౬ - ౨౫
కుజునకు	౦ - ౧౫
బుధునకు	౧ - ౫౯
గురునకు	౦ - ౨
శుక్రునకు	౦ - ౪౭
శనికి	౦ - ౧
చంద్రోచ్చమునకు ...	౦ - ౩
రాహువునకు ...	౦ - ౧

ఈదేశాంతర లిప్తాలిప్తలను తివిదినపూ

ర్వోక్తగ్రహములు.	రా-భా-లి-విలి
రవి ...	౧-౨౩-౩-౪౧
చంద్రుడు ...	౨-౨౯-౫౪-౨౯
చంద్రోచ్చము ...	౫-౧౪-౩౧-౯
కుజుడు ...	౭-౧-౧౩-౪౭

ఇట్లుచేయ, స్వదేశీయ మధ్యాహ్న మధ్యగ్రహంబులాయెను.

అవ. ఇపుడు, గ్రహములకు రగవదియగు దృక్ఫలసంస్కారార్థమై గుణ్య రాశించెచ్చుక్రమమును జెప్పుచున్నాడు.

శ్లో. కల్యాద్యబ్దాఃఖఖరసగుణై ర్భాజితాస్తత్రశేషం,
జ్ఞాత్వాశూన్యాంబరగజభువో ల్పంయదిస్యాత్తదేవ,
గుణ్యంతస్మాదధికమిహచే త్షష్టికృత్యోనితంత,
చ్ఛేషంగుణ్యంఖచరగుణకై ర్హారకైర్హార్యమేవం. 30

టీ. కల్యాద్యబ్దాః-కల్యాదిగతాబ్దములు, ఖఖరసగుణైః=(ఖ=౦, ఖ=౦ రస=౬, గుణైః=౩,)=౩౬౦౦చేత, భాజితాః - భాగింపబడుచుండ, తత్ర - అందు, శేషంజ్ఞాత్వా-శేషమునెరిగి, ఆశేషము, శూన్యాంబరగజభువః=(శూన్య=౦, అంబర=౦, గజ=౮, భువః=౧,)=౧౮౦౦ దీనికంటె, అల్పంయది-తక్కువైనయెడల, తదేవ-అదియ, గుణ్యంస్యాత్-గుణింపదగినదియగును. తస్మాత్-అ,౧౮౦౦కంటె, ఇహ-ఇక్కడ, అధికంచేత్-ఎక్కువైనయెడల, ఆశేషము, షష్టి

హారసంఖ్యచేత భాగించగా లబ్ధము భాగలగును. ఆ శేషమును ౬౦ చే గుణించి, మరల భాగించగా లబ్ధము లిప్తలగును. ఆ శేషమును ౬౦చేతగుణించి మరల భాగించగా లబ్ధము విలిప్తలగును. ఈప్రకారము సంపాదింపబడిన ఆయాగ్రహముల యొక్క భాగలిప్తావిలిప్తలను పూర్వోక్తప్రకారము * ధన ఋణము లెరిగి ఆయా గ్రహములలో సంస్కరించవలెను.

గ్రహములకు త్రిగుణాబ్ద భాగహారసంఖ్యలు.

రవికి	౪౩౯౯
చంద్రునకు	౨౨౭౨
కుజునకు	౪౨౯౭
బుధునకు	౩౩౨౩౬
గురునకు	౨౦౭౩౪
శుక్రునకు	౯౦౪
శనికి	౧౧౬౫౩
చంద్రోచ్చమునకు	౩౭౬౭౪
రాహువునకు	౨౬౩౪

రవికి-ఉదాహరణము. ధృవాబ్దములు ౪౦౯ వీనిని ౩ చే గుణించగా ౧౨౨౭ అగును, దీనిని ౪౩౯౯ చే భాగించగా లబ్ధము భాగలు-౦-ఆ శేషము ౧౨౨౭ ను ౬౦-చే గుణించగా ౭౩౬౨౦-వచ్చును. దీనిని ౪౩౯౯-చే భాగించగా లబ్ధము లిప్తలు ౧౬-వచ్చినది. ఆ శేషము ౩౨౩౬-ను మరల ౬౦-చే గుణించగా ౧౯౪౧౬౦-వచ్చినది. దీనిని మరల ౪౩౯౯-భాగించగా లబ్ధము విలిప్తలు ౪౪-వచ్చినది. ఇట్లు అన్నిగ్రహములకు భాగాదిఫలమును సాధించి ధన ఋణములెరిగి గ్రహములలో సంస్కరించవలెను.

ఉదాహరణములు.

	రాశి-భాగ-లిప్త-విలిప్త		రాశి-భాగ-లిప్త-విలిప్త
పూర్వోక్తరవి.	౧-౨౩-౨౦-౫౩	చంద్రోచ్చము.	౫-౧౪-౨౯-౧౫
త్రిగుణాబ్దఫలం.	౦-౧౬-౪౪	త్రిగుణాబ్దఫలం.	౦-౧-౫౭
రవి.	౧-౨౩-౪-౯	చంద్రోచ్చము.	౫-౧౪-౩౧-౧౨
పూర్వోక్తచంద్రుడు.	౩-౦-౩౩-౧౯	కుజుడు.	౭-౦-౫౬-౫౫
త్రిగుణాబ్దఫలం.	౦-౩౨-౨౪	త్రిగుణాబ్దఫలం.	౦-౧౭-౭
రాశ్యాదిచంద్రుడు.	౩-౦-౦-౫౪	రాశ్యాదికుజుడు.	౭-౧-౧౪-౨

అవ. ఇపుడు (౩)వదియగు (దేశాంతరసంస్కారమును) రెండుశ్లోకములచే చెప్పుచున్నాడు.

శ్లో. లంకావంతీపురీమధ్య రేఖాపూర్వాపరస్థితైః,
యోజనైర్గతయోనిఘ్నాః ఖఖాష్టనిగమైర్హృతాః. 28

టీ. లంకావంతీపురీమధ్యరేఖాపూర్వాపరస్థితైః = లంకావంతీపురీ - లంకా ఉజ్జయినీపట్టణములకు, మధ్య-నడుమను దక్షిణోత్తరముగా నుండెడి, రేఖా-గీతకు, పూర్వాపరస్థితైః-తూర్పుపడమర దిశలయందుండెడు, యోజనైః-యోజనములచేత, గతయః-సూర్యాదిగ్రహమధ్యగతులు, నిఘ్నాః-గుణింపబడినవై; ఖఖాష్టనిగమైః = (ఖ = ౦, ఖ = ౦, అష్ట = ౮, నిగమైః = ౪,) = ౪౮౦౦చేత, హృతాః-భాగింపబడగా నేర్పడిన.

* ధనము — కలుపుట, ఋణము — తివ్వుచుట.

కృత్యోనితం = షష్టి = ౬౦, ౩౫౪౦, కృతి-వర్గమైన, ౩౬౦౦వల్ల, ఊనితం-తీసివే బడుచుండగా, తచ్ఛేషం-ఆశేషము, ఏవం-ఈదిగువ చెప్పబోయ్యెడి ప్రకారము, ఖచరగుణకైః-ఆయాగ్రహగుణకసంఖ్యలచేత, గుణ్యం-గుణింపదగినదియై, హారకైః-ఆయాగ్రహభాగహారసంఖ్యలచేత, హార్యం-భాగింపదగినదియగును.

అవ. ఇపుడు, గ్రహములకు దృక్సంస్కార గుణకార భాగహారసంఖ్యలను మూడుశ్లోకములచే జెప్పుచున్నాడు.

శ్లో. చంద్రోచ్చస్యశివాఃగురోర్దినకరాశ్శుక్రస్యనేత్రాబ్ధయ,
శ్శీతాంశోస్తుభవాఃభవంతిగుణకాఃప్రోక్తాశ్చతేషాంక్రమాత్.
పంచార్కాఃపవనాశ్వశీతరుచయ స్తత్వేందవోహారకాః,
వ్యోమాకాశశరాస్సమాగతఫలం లిప్తాదికంశోధయేత్. 31

టీ. చంద్రోచ్చస్య-చంద్రోచ్చమునకు, శివాః-౧౧ను, గురోః - గురునకు, దినకరాః-౧౨ను, శుక్రస్య-శుక్రునకు, నేత్రాబ్ధయః=(నేత్ర = ౨, అబ్ధయః = ౪,)=౪౨ను, శీతాంశోస్తు-చంద్రునకు, భవాః-౧౧ను, ప్రోక్తాః-ఈచెప్పబడినవి, గుణకాః - గుణకములు, భవంతి - అగుచున్నవి. తేషాం - ఆచంద్రోచ్చాదులకు, క్రమాత్-క్రమముగాను, పంచార్కాః=(పంచ=౫, అర్కాః=౧౨,)=౧౨౫ను, పవనాశ్వశీతరుచయః=(పవన=౫, అశ్వ=౨, శీతరుచయః=౧,)=౧౨౫ను, తత్వేందవః=(తత్వ=౨౫, ఇందవః=౧,)=౧౨౫ను, వ్యోమాకాశశరాః=(వ్యోమ=౦, ఆకాశ=౦, శరాః=౫,)=౫౦౦ను, హారకాః-భాగహారములగును. సమాగతఫలం-వచ్చినలబ్ధమగు, లిప్తాదికం - లిప్తావిలిప్తలను, శోధయేత్-ఆయాగ్రహములలో తీసివవలెను.

శ్లో. భూనందనస్యమనవోరవియుక్శనైశ్చ దృక్సామ్యసిద్ధికరణేగుణకా
భవేతాం, తత్వేందపశ్శరకరావనయస్తుహారాలబ్ధంకలాదికఫలం
త్వనయోఃప్రయోజ్యం. ౩౨

టీ. భూనందనస్య - కుజునకు, మనవః - ౧౪ను, శనేః-శనికి, రవియుక్ - అందు ౧౨కూడినది. అనగా, ౨౬ను, గుణకా-గుణకములు, దృక్సామ్యసిద్ధికరణే - దృక్సమసిద్ధింజేయుటయందు, భవేతాం-అగుచున్నవి. ఆకుజశనులకు క్రమంబుగ, తత్వేందవః=(తత్వ=౨౫, ఇందవః = ౧,)=౧౨౫ను, శరకరావనయస్తు=(శర=౫, కర=౨, అవనయస్తు=౧,)=౧౨౫ను, హారా-భాగహారములగును. లబ్ధం-పొందబడిన, కలాదికఫలం - లిప్తావిలిప్తలను, అనయోః - ఈకుజశనులలో, ప్రయోజ్యం-కూడదగినది.

శ్లో. నక్షత్రసంఖ్యాగుణితం శూన్యతత్వవిభాజితం,
లబ్ధంలిప్తాదికంశోధ్యం రాహోర్బీజఫలంబుధైః. ౩౩

టీ. రాహోః-రాహువునకు, నక్షత్రసంఖ్యాగుణితం = నక్షత్రసంఖ్య = ౨౭ చేతను, గుణితం - గుణింపబడుచు, శూన్యతత్త్వవిభాజితం = (శూన్య = ౦, తత్వ = ౨౫,) = ౨౫౦ = వీనిచేత, విభాజితం-భాగింపబడుచుండ, లబ్ధం-లబ్ధమైన, లిప్తాదికం - లిప్తావిలిప్తలరూపమగు. బీజఫలం - దృక్సంస్కారఫలమును, బుధైః-సిద్ధాంతులచేత, శోధ్యం-తివచదగినది.

తా. కల్యబ్దములను ౩౬౦౦చేత భాగించగా ఆశేషము ౧౮౦౦కంటె తక్కువైనయెడల, అదిగుణ్యరాశియగును. ఆశేషము ౧౮౦౦కంటె యెక్కువైనయెడల, దానిని ౩౬౦౦లో తివచగా మిగిలినది గుణ్యరాశియగును. ఇట్లు గుణ్యరాశిని యేర్పర్చుకొని ఈక్రిందచెప్పబడిన ఆయాగ్రహ గుణకారములచే గుణించి, ఆయాగ్రహభాగహారసంఖ్యలచేభాగించగా, లబ్ధము లిప్తలగును. ఆశేషమును ౬౦చేతగుణించి మరలభాగించగా లబ్ధము విలిప్తలగును. ఇట్లు పొందబడిన లిప్తావిలిప్తలను, చంద్ర, గురు,శుక్ర, చంద్రోచ్చ, రాహువులలో తివచవలెను. కుజశనులలో కలపవలెననుట.

గ్రహముల దృక్సంస్కారగుణకభాగహారసంఖ్యలు.

	గణకములు.	భాగహారములు.
రవికి.	౦	౦
చంద్రునకు.	౧౧	౫౦౦
కుజునకు.	౧౪	౧౨౫
బుధునకు.	౦	౦
గురునకు.	౧౨	౧౨౫
శుక్రునకు.	౪౨	౧౨౫
శనికి.	౨౬	౧౨౫
చంద్రోచ్చకు	౧౧	౧౨౫
రాహువునకు	౨౭	౨౫౦

కుజుడు.	౭-౧-౧౩-౪౭
దృక్ఫలం.	౨-౩౧-౫౯
కుజుడు.	౭-౩-౪౫-౪౬

కుజునకు ఉదాహరణము.

కల్యబ్దములు ౪౯౫౭ దీనిని ౩౬౦౦చే భాగించగా, శేషము ౧౩౫౭ ఇది పూర్వోక్తప్రకారము ౧౮౦౦కంటె తక్కువైనందున యిదియే గుణ్యరాశి యగును. గనుక, ౧౩౫౭ను ౧౪చే గుణించగా = ౧౮౯౯౮ వచ్చును. దీనిని ౧౨౫ చే భాగించగా లబ్ధము లిప్తలు ౧౫౧ ఆశేషము ౧౨౩ దీనిని ౬౦చేగుణించి మరల ౧౨౫ చేభాగించగా విలిప్తలు ౫౯ వచ్చినవి. లిప్తలు ౬౦ కంటె అధికమైనందున ౬౦ చే భాగించి, భాగలు చేసికొనగా కుజునకు దృక్సంస్కారభాగలు ౨ లిప్తలు ౩౧ విలిప్తలు ౫౯ అయినవి.

ఇప్పటిపంచాంగకర్తలు చంద్రునకు దృక్సంస్కారమును చేయడములేదు. గనుక, నేనును చేయలేదు. రాహువునకు చేయుచున్నారు. గనుక, చేయవలెను.

అవ. ఇపుడు, గ్రహములకు ఇదవదియగు (భుజఫలసంస్కారమును) జెప్పుచున్నాడు.

శ్లో. సూర్యబాహుఫలఘ్నాణ్ణా ఖేచరాణాంగతిఃపృథక్,
చక్రలిప్తహృతాల్లబ్ధం ఫలంకుర్యాద్రవేరివ. 34

టీ. ఖేచరాణాం-గ్రహములయొక్క, గతిః-గతి, సూర్యబాహుఫలఘ్నాణ్ణా = సూర్యబాహుఫల-సూర్యునియొక్క భుజఫలముచేత, ఘ్నాణ్ణా-గుణింపబడినదై, పృథక్-ప్రత్యేకముగా, చక్రలిప్తహృతాత్ = చక్రలిప్త-౨౧౬౦౦ చేత, హృతాత్-భాగించుటవల్ల, లబ్ధంఫలం-పొందబడిన లిప్తాదిఫలమును, రవేరివ-సూర్యునకువలె, కుర్యాత్-సంస్కరించవలెను.

తా. క్రిందజెప్పబోయ్యెడి ఆయాగ్రహమధ్యగతిని సూర్యునిభుజఫలముచేత గుణించి, ౨౧౬౦౦ చేత భాగించగా వచ్చిన లబ్ధము లిప్తలగును, ఆశేషమును ౬౦ చే గుణించి మరల భాగించగా లబ్ధము విలిప్తలగును. యీప్రకారము ఆయాగ్రహ లిప్తావిలిప్తలను స్ఫుటకర్మయందు సూర్యునకు సంస్కరించినప్రకారము ధన ఋణములెరిగి ఆయాగ్రహములలో సంస్కరించవలసినది.

అవ. ఇపుడు, భుజఫలసంస్కారమునకు లఘూపాయమును రెండుశ్లోకములచే, జెప్పుచున్నాడు.

శ్లో. పంచర్తురామైర్మునిలోచనైశ్చశైలాష్టతర్కైశ్చగజాష్టభిశ్చ,
దంతాగ్నివేదైఃకృతనేత్రబాహుభిఃరసర్తుశైలాభ్రకుభిఃక్రమేణ. 35

టీ. క్రమేణ - రవ్యాదిగ్రహక్రమంబున, పంచర్తురామైః = (పంచ = ౫, ఋతు = ౬, రామైః = ౩,) = ౩౬౫ చేతను, మునిలోచనైశ్చ = (ముని = ౭, లోచనైశ్చ = ౨) = ౨౭ చేతను, శైలాష్టతర్కైశ్చ = (శైల = ౭, అష్ట = ౮, తర్కైశ్చ = ౬) = ౬౮౭ చేతను, గజాష్టభిశ్చ = (గజ = ౮, అష్టభిశ్చ = ౮,) = ౮౮ చేతను, దంతాగ్నివేదైః = (దంత = ౩౨, అగ్ని = ౩, వేదైః = ౪,) = ౪౩౩౨ చేతను, కృతనేత్రబాహుభిః = (కృత = ౪, నేత్ర = ౨, బాహుభిః = ౨,) = ౨౨౪ చేతను, రసర్తుశైలాభ్రకుభిః = (రస = ౬, ఋతు = ౬, శైల = ౭, అభ్ర = ౦, కుభిః = ౧,) = ౧౦౭౬౬ చేతను.

శ్లో. సూర్యబాహుఫలంసర్వగ్రహాణాంహారకైఃపృథక్,
విభజ్యలబ్ధంలిప్తాది కుర్యాత్సూర్యస్ఫుటోక్తవత్. 36

టీ. సర్వగ్రహాణాం-రవ్యాదిగ్రహంబులయొక్క, హారకైః-భాగహారసంఖ్యలచేత, పృథక్-ప్రత్యేకముగ, సూర్యబాహుఫలం-రవిభుజఫలమును, విభజ్య-భాగించి లబ్ధం-పొందబడు, లిప్తాది-లిప్తావిలిప్తలను, సూర్యస్ఫుటోక్తవత్-సూర్యస్ఫుటకర్మయందుచెప్పినట్లు, (అనగా సూర్యునకువలెననుట) కుర్యాత్-సంస్కరించవలెను.

తా. భుజఫలభాగహారసంఖ్యలు.

రవికి.	౩౬౫
చంద్రునకు.	౨౭
కుజునకు.	౬౮౭
బుధునకు.	౮౮
గురునకు.	౪౩౩౨
శుక్రునకు.	౨౨౪
శనికి.	౧౦౭౬౬

ఇపుడే, సూర్యస్ఫుటాధ్యాయమందు జెప్పిన చొప్పున సూర్యుని స్ఫుటముజేసి, రవిభుజాఫలము నెరింగి, సూర్యభుజఫలమును అయాగ్రహ భాగహారసంఖ్యలచే భాగించగా లబ్ధము వచ్చినయెడల లిప్తలగును. ఆశేషమును ౬౦ చే గుణించి మరల భాగించగా లబ్ధము విలిప్తలగును. ఇట్లు సాధించిన లబ్ధలిప్తావిలిప్తలను సూర్యునియందువలెనే ఆయాగ్రహములలో సంస్కరించవలెను.

ఉదాహరణము. రవిని ఇపుడే స్ఫుటముచేయగా రవిధనభుజఫలము-లిప్తలు-౫౪ - విలిప్తలు-౧౯ - దీనిని ఆయాగ్రహభాగహార సంఖ్యలచే భాగించగా రవికి లిప్తలు-౦-విలిప్తలు-౯-చంద్రునకు లిప్తలు-౨-విలిప్తలు-౦-కుజునకు లిప్తలు-౦-విలిప్తలు-౪-వీనిని రవిభుజాఫలము ధనమగుటచేత పూర్వోక్తగ్రహములలో చేర్చగా రవిభుజాఫలభాగసంస్కార మధ్యగ్రహములయినవి.

			రా - భా - లి - విలి
రవి.	౧ - ౨౩ - ౩ - ౪౬		
చంద్రుడు.	౭ - ౨౯ - ౫౬ - ౨౯	కుజుడు.	౪ - ౩ - ౪౫ - ౫౦

అవ. ఇపుడు, రవ్యాదిగ్రహ మధ్యగత్యుత్పత్తిక్రమమును జెప్పుచున్నాడు.

శ్లో. ద్యుగణస్యోక్తగుణకాః భాగహారైర్విభాజితాః,
గ్రహాణాంమధ్యగతయో భవంతిభముఖాదయః. 37

టీ. ద్యుగణస్య-అహర్గణమునకు, ఉక్తగుణకాః-ఆయాగ్రహములకు చెప్పబడినగుణకములు, భాగహారైః - ఆయాగ్రహభాగహారములచేత, విభాజితాః - భాగింపబడుచుండ, గ్రహాణాం-రవ్యాదులయొక్క, భముఖాదయః-భగణరాశ్యాదికములగు, మధ్యగతయః-మధ్యగతులు, భవంతి-అగుచున్నవి.

తా. ద్యుగణమునకు జెప్పబడిన ఆయాగ్రహగుణకారములను,ఆయాద్యుగణగ్రహభాగహారసంఖ్యలచే భాగించగా లబ్ధము భగణము లగును. ఆశేషమును ౧౨ చే గుణించి మరలభాగించగా రాసులగును. ఆశేషమును 30 చేత గుణించి మరల భాగించగా లబ్ధము భాగలగును. ఆశేషమును ౬౦ చేత గుణించి మరలభాగించగా లబ్ధము లిప్తలగును. ఆశేషమును ౬౦చేత గుణించి మరలభాగించగా లబ్ధము విలిప్తలగును. ఆశేషమును మరల ౬౦ చేతగుణించి మరల భాగించగా లబ్ధముపరలగును. ఆశేషమును మరల ౬౦ చేత గుణించి మరల భాగించగా లబ్ధము విపరలగుననుట.

అవ. అట్లు భాగించగా యేర్పడిన గ్రహమధ్యగతులను లిప్తావిలిప్తలరూపముగా మూడుశ్లోకములచే జెప్పుచున్నాడు.

శ్లో. లిప్తావిలిప్తాస్సూర్యస్య గతిర్నవశరాగజాః,
చంద్రస్యశూన్యనందాశ్వాః విషయాగ్నయఏవహి. 38

టీ. సూర్యస్యగతిః-సూర్యునిగతి, నవశరాః =(నవ =౯, శరాః =౫,) =౫౯, లిప్తాః-లిప్తలును, గజాః =౮, విలిప్తాః =విలిప్తలును, చంద్రస్య-చంద్రు

నకు, శూన్యనందాశ్వాః=(శూన్య=౦, నంద=౯, అశ్వాః=౭,)=౭౯౦ లిప్తలును, విషయాగ్నయః=(విషయ=౫, అగ్నయః=౩,)=౩౫ విలిప్తలును.

శ్లో. అంగారకస్యచక్షోణీ వహ్నయోంగాశ్వినౌగతిః,
జ్ఞస్యబాణజినాదంతాః గురోఃపంచాంబరంతతః. 39

టీ. అంగారకస్య-కుజునకు, గతిః-గతి, క్షోణివహ్నయః=(క్షోణి=౧, వహ్నయః=౩,)=౩౧ లిప్తలును, అంగాశ్వినౌచ=(అంగ=౬, అశ్వినౌచ=౨,)=౨౬ విలిప్తలును, జ్ఞస్య-బుధునకు, బాణజినాః=(బాణ=౫, జినాః=౨౪,)=౨౪౫ లిప్తలును, దంతాః-౩౨ విలిప్తలును, తతః-అనంతరము,

శ్లో. శుక్రస్యాంగనవాష్టౌచ సూర్యజస్యాశ్వినోవియత్,
షడ్భూవేదావిధూచ్చస్య రాహోర్వహ్నయఈశ్వరాః. 40

టీ. శుక్రస్య-శుక్రునకు, అంగనవాః=(అంగ=౬, నవాః=౯,)=౯౬ లిప్తలును, అష్టౌచ=౮ విలిప్తలును, సూర్యజస్య-శనికి, అశ్వినః=౨, లిప్తలును, వియత్=౦, విలిప్తలును, విధూచ్చస్య-చంద్రోచ్చమునకు, షట్=౬ లిప్తలును, భూవేదాః=(భూ=౧, వేదాః=౪,)=౪౧ విలిప్తలును, రాహోః-రాహువునకు, వహ్నయః=౩ లిప్తలును, ఈశ్వరాః=౧౧ విలిప్తలును (భవంతి) అగుచున్నవి.

తా. ఒకదినమునకు రవ్యాదిగ్రహములమధ్యగతులు యీక్రిందవ్రాయబడుచున్నవి.

		లిప్తలు.	విలిప్తలు.			లిప్తలు.	విలిప్తలు.
రవికి	...	౫౯...	౮	శుక్రునకు	...	౯౬...	౮
చంద్రునకు	...	౭౯౦...	౩౫	శనికి	...	౨...	౦
కుజునకు	...	౩౧...	౨౬	చంద్రోచ్చమునకు		౬...	౪౧
బుధునకు	...	౨౪౫...	౩౨	రాహువునకు...		౩...	౧౧
గురునకు	...	౫...	౦				

అవ. ఇపుడు, ఇష్టకాలమునకు గ్రహమును తెచ్చెడి క్రమమును చెప్పుచున్నాడు.

శ్లో. గతగమ్యేష్టనాడిఘ్నా గతిష్షష్టివిభాజితా,
ఫలేనహీనయుక్తశ్చేద్గ్రహస్తాత్కాలికోభవేత్. 41

టీ. గతగమ్యేష్టనాడిఘ్నా=గతగమ్యా-గతగమ్యములైన, ఇష్టనాడీ-ఇష్టకాలఘడియలచేత, ఘ్నా-గుణింపబడిన, గతిః-గ్రహగతి, షష్టివిభాజితా=షష్టి-౬౦ చేత, విభాజితా-భాగింపబడుచుండ, ఫలేన-అలబ్ధముచేత, గ్రహః-గ్రహము, హీనశ్చేత్-తగ్గించబడినదైనను, యుక్తశ్చేత్-కూడబడినదైనను, తాత్కాలికః-ఇష్టకాలగ్రహము, భవేత్-అగును.

తా. మధ్యాహ్నముకంటె పూర్వము జాతకాది ఇష్టకాలమైనయెడల, సూర్యోదయాది అయిష్టకాలగడియలను దినార్థములో తీవచగా గతకాలగడియ

లగును. మధ్యాహ్నముకంటె పైన, యిష్టకాలమైనయెడల, సూర్యోదయాది యిష్ట కాలగడియలలో దినార్ధను తివచగా ఏష్యకాలగడియలగును. ఇట్లుయేర్పడిన యిష్ట కాలముయొక్క గతఏష్యగడియలను (ఇష్టగ్రహముయొక్క) అనగా, మధ్యగ్రహ విషయమై మధ్యగతిచేతను, స్ఫుటగ్రహవిషయమై స్ఫుటగతిచేతను గుణించి, ౬౦ చేత భాగించగా, లబ్ధము లిప్తలగును. ఆ శేషమును ౬౦ చేతగుణించి మరల ౬౦ చే భాగించగా లబ్ధము విలిప్తలగును. ఈలబ్ధలిప్తావిలిప్తలను, గ్రహము గతముగా రావలసినయెడల గ్రహములో తివచవలెను. ఏష్యముగా రావలసినయెడల గ్రహములో కలపవలెను. గ్రహమునకు వక్రగతియైనయెడల, ఏష్యమైతే ఆలిప్తావిలిప్తలను గ్రహములో తివచవలెననియు, గతమైతే కలపవలెననియు అభిప్రాయము.

ఇందుకు మధ్యగ్రహవిషయమై ఉదాహరణము. మధ్యాహ్నసూర్యనిరాత్రి నిశీథికాలమునకు తాత్కాలించునపుడు, మధ్యాహ్నము మొదలు, నిశీథిపర్యంతము ౩౦ ఘడియలగును. దీనిచేతరవిమధ్యగతియైన (౫౯-లిప్తలు ౮-విలిప్తలను) గుణించి ౬౦ చే భాగించగా, లబ్ధలిప్తావిలిప్తలు ౨౯-౩౪ వచ్చుచున్నవి. వీనిని మధ్యాహ్న మధ్యగ్రహములో కలపగా నిశీధికాలసూర్యుండగును. ఈప్రకారమే గతకాలమునకు లిప్తావిలిప్తలను సాధించి గ్రహములో తివచగా తాత్కాలిక గ్రహమగును.

అవ. ఇపుడు, ద్యుగణసంఖ్యలయొక్క సంకలనజన్యమగు మధ్యగ్రహానయనమును జెప్పుచున్నాడు.

శ్లో. ఏకాదిస్థానసంఖ్యానాం పదకానామహర్గణే,
సంయోగాన్మధ్యఖేటస్స్యాత్ పూర్వధ్రువసమన్వితః. 42

టీ. అహర్గణే-ద్యుగణమందు, ఏకాదిస్థానసంఖ్యానాం - ఏకాదిస్థానముల యందుండుసంఖ్యలంగల, పదకానాం-పదములయొక్క, సంయోగాత్-కూడికవల్ల, మధ్యఖేటః-మధ్యగ్రహము, పూర్వధ్రువసమన్వితః-పూర్వధ్రువముతో జేరినదగుచు, స్యాత్-అగును.

తా. అహర్గణమందుండు ఏకాదిస్థాన సంఖ్యలం గల, ఆయా గ్రహగతుల సంకలనజన్యపదకములనుకూడి పూర్వధ్రువముజేర్చగా మధ్యగ్రహంబగుననుట.

అవ. ఇపుడు, మూడుశ్లోకములచే రవ్యాదిగ్రహమందోచ్చములకు పూర్వధ్రువములం జెప్పుచున్నాడు.

శ్లో. ద్వ్యగేందునృపషడ్రామా స్సూర్యమందధ్రువస్తతః,
కుజస్య వేదదిఙ్నేత్ర నఖాస్సోమసుతస్యతు. 43

టీ. సూర్యమందధ్రువః-సూర్యునియొక్క మందోచ్చధ్రువము, ద్వ్యగేందు నృపషడ్రామాః=(ద్వి=౨ రాసులును, (అగ=౭, ఇందు=౧,)=౧౭ భాగలును, నృప=౧౬ లిప్తలును, =(షట్=౬, రామాః=౩,)=౩౬ విలిప్తలును, కుజస్య - అంగారకునియొక్క మందోచ్చ పూర్వధ్రువము, వేదదిఙ్నేత్రనఖాః = వేద=౪ రాసులును, దిక్=౧౦ భాగలును, నేత్ర=౨ లిప్తలును, నఖాః=౨౦ విలిప్తలును, సోమసుతస్యతు=బుధుని మందోచ్చపూర్వధ్రువము.

శ్లో. శైలాశాతారకాదేవాస్స్వస్యమందోచ్చధ్రువస్తథా,
పంచేందుద్వ్యంబరాత్వబ్ధికరాస్సురగురోర్ధ్రువః. 44

టీ. శైలాశాః = శైల = ౭ రాసులును, ఆశాః = ౧౦ భాగలును, తారకాః = ౨౭ లిప్తలును, దేవాః = ౩౩ విలిప్తలును, గురోర్ధ్రువః = గురుని మందోచ్చపూర్వధ్రువము, పంచేందు ద్వ్యంబరా త్వబ్ధికరాః = పంచ = ౫ రాసులును, (ఇందు = ౧, ద్వి = ౨,) = ౨౧ భాగలును, (అంబర = ౦, అక్షి = ౨,) = ౨౦ లిప్తలును, (అబ్ధి = ౪, కరాః = ౨,) = ౨౪ విలిప్తలును.

శ్లో. ద్వ్యంకేందుతత్త్వార్థరవయ శ్శుక్రమందధ్రువో భవేత్,
సప్తాంగాశ్వితురంగాగ్ని దంతాస్సూర్యసుతస్య చ. 45

టీ. శుక్రమందధ్రువః - శుక్రునిమందోచ్చపూర్వధ్రువము, ద్వ్యంకేందుతత్త్వార్థరవయః = ద్వి = ౨ రాసులును, (అంక = ౯, ఇందు = ౧,) = ౧౯ భాగలును, (తత్త్వ = ౧, అర్థ = ౫,) = ౫౧ లిప్తలును, రవయః = ౧౨ విలిప్తలును, భవేత్ - అగును, సూర్యసుతస్య చ - శనిమందోచ్చ పూర్వధ్రువము, సప్తాంగాశ్వితురంగాగ్ని దంతాః = సప్త = ౭ రాసులును, (అంగ = ౬. అశ్వి = ౨,) = ౨౬ భాగలును, (తురంగ = ౭, అగ్ని = ౩,) = ౩౭ లిప్తలును, దంతాః - ౩౨ విలిప్తలును, (భవేత్) అగును.

తా. గ్రహముల మందోచ్చపూర్వధ్రువములు.

	రాశి	భాగ	లిప్త	విలిప్తలు.		రాశి	భాగ	లిప్త	విలిప్తలు.
రవికి.	౨	౧౭	౧౬	౩౬	గురునకు.	౫	౨౧	౨౦	౨౪
కుజునకు.	౪	౧౦	౨	౨౦	శుక్రునకు.	౨	౧౯	౫౧	౧౨
బుధునకు.	౭	౧౦	౨౭	౩౩	శనికి.	౭	౨౬	౩౭	౩౨

అవ. ఇపుడు, గ్రహములమందోచ్చపూర్వధ్రువంబులకు రెండుశ్లోకములచే సంస్కారమును చెప్పుచున్నాడు.

శ్లో. ధ్రువాబ్దాః క్రమతశ్శైల రూపబాణైర్విభాజితాః,
శూన్యాష్టాంకైః కృతాబ్ధ్యక్షైః నయనాశ్వికరైస్తతః. 46

టీ. ధ్రువాబ్దాః - ధ్రువాబ్దములు, క్రమతః - మందోచ్చగ్రహక్రమమున, శైల రూపబాణైః = (శైల = ౭, రూప = ౧, బాణైః = ౫,) = ౫౧౭ చేతను, శూన్యాష్టాంకైః = (శూన్య = ౦, అష్ట = ౮, అంకైః = ౯,) = ౯౮౦ చేతను, కృతాబ్ధ్యక్షైః = (కృత = ౪, అబ్ధి = ౪, అక్షైః = ౫,) = ౫౪౪ చేతను, నయనాశ్వి కరైః = (నయన = ౨, అశ్వి = ౨, కరైః = ౨,) = ౨౨౨ చేతను, తతః - అనంతరము.

శ్లో. యుగాద్రిరామైరష్టాక్షి చంద్రాక్షైస్సంహృతాః ఫలం,
కలాదికం స్వస్వమంద ధ్రువేషు సతతం యుజేత్. 47

టీ. యుగాద్రిరామైః = (యుగ = ౪, అద్రి = ౭, రామైః = ౩,) = ౩౭౪ చేతను, అష్టాక్షిచంద్రాక్షైః = (అష్ట = ౮, అక్షి = ౨, చంద్ర = ౧, అక్షైః = ౫,)

—౫౧౭ చేతను, సంహృతాః - భాగింపబడుచుండగా నేర్పడిన, ఫలం-లబ్ధము, కలాదికం-లిప్తావిలిప్తలు, స్యాత్-అగును. దానిని, సతతం-ఎల్లప్పుడును, మందస్య శేషు-మందోచ్చపూర్వధృవములయందు, యుంజేత్-కూడవలెను.

తా. గ్రహములమందోచ్చపూర్వధృవములకు సంస్కారభాగహారసంఖ్యలు.

రవికి	౫౧౭	గురునకు	౨౨౨
కుజునకు	౬౨౦	శుక్రునకు	౩౭౪
బుధునకు	౫౪౪	శనికి	౫౧౨

ధృవాబ్దములను ఆయా గ్రహభాగహారసంఖ్యలచే భాగించగా లబ్ధము లిప్తలగును. ఆ శేషమును ౬౦ చే గుణించి మరల భాగించగా లబ్ధము విలిప్తలగును. ఈ లబ్ధలిప్తావిలిప్తలను ఆయాగ్రహముల మందోచ్చపూర్వధృవములలో కలపగా స్ఫుట మందోచ్చములగుననుట.

ఉదాహరణము. ధృవాబ్దములు ౪౦౬ - వీనిని ౫౧౭ చే భాగించగా లబ్ధము లిప్తలు ౦- శేషము ౪౦౬-ని ౬౦- చేగుణించి మరల ౫౧౭-చే భాగించగాలబ్ధము, విలిప్తలు ౪౭-వీనిని, రవిమందోచ్చపూర్వధృవములో కలపగా ౨-౧౭-౧౭-౨౩ - ఇది యే, రవిస్ఫుట మందోచ్చమగును. ఈప్రకారము కుజాదిస్ఫుటమందోచ్చములను సాధించవలయును. కుజస్ఫుటమందోచ్చము ౪-౧౦-౨-౪౫ అయినది.

అవ. ఇపుడు, అయనాంశపూర్వధృవంబుఁ జెప్పుచున్నాడు.

శ్లో. అయనాంశాఃకృతేంద్వగ్ని మహీకమలబాంధవాః,
చక్రప్రాక్చలనాదద్యవృద్ధింయాంతిధనాభిధాః. 48

టీ. అయనాంశాః-అయనాంశములు,కృతేంద్వగ్నిమహీకమలబాంధవాః= (కృత=౪, ఇందు=౧)=౧౪ భాగలును, (అగ్ని=౩, మహీ=౧,)=౧౩ లిప్తలును, కమలబాంధవాః=౧౨ విలిప్తలును, అగును. అద్య-ఇపుడు, చక్రప్రాక్చలనాత్ =చక్రముయొక్క-పూర్వచలనంబువలన, ధనాభిధాః-ధననామంబుగల ఆ అయనాంశములు, వృద్ధింయాంతి-వృద్ధిబొందుచున్నవి.

తా. భాగలు ౧౪-లిప్తలు ౧౩-విలిప్తలు ౧౨ ఈ భాగలిప్తావిలిప్తలు అయనాంశపూర్వధృవం బగును. ఇపుడు చక్రముయొక్క పూర్వచలనం బగుటవలన ఆ అయనభాగలు వృద్ధిబొందుచున్నవనుట.

అవ. ఇపుడు, పూర్వోక్తఅయనాంశములకు సంస్కారముం జెప్పుచున్నాడు.

శ్లో. ధృవాబ్దాస్స్వదశాంశోనా షష్టిభక్తాశ్చయత్ఫలం,
తదంశాద్యంధ్రువేయోజ్యంసంభవంత్యయనాంశకాః. 49

టీ. ధృవాబ్దాః - ధృవాబ్దములు, స్వదశాంశోనాః = స్వ - తమయొక్క, దశాంశ-పదవభాగముచేత, ఊనాః-తగ్గినవగుచు, షష్టిభక్తాశ్చ-౬౦ చేత భాగింపబడుచుండ, యత్ఫలం-ఏలబ్ధముగలదో, తదంశాద్యం-ఆభాగాదిఫలమును, ధృవే-అయనాంశపూర్వధృవమందు, యోజ్యం-కలపదగినది. ఇట్లుచేయగా, అయనాంశకాః-స్ఫుటఅయనాంశములు, సంభవంతి-అగుచున్నవి.

తా. ధ్రువాబ్దములను లిప్తలుగా భావించుకొని, వానిని ౧౦ చే భాగించగా లబ్ధము లిప్తలగును. ఆ శేషమును ౬౦ చేగుణించి, మరల ౧౦ చేభాగించగా లబ్ధము విలిప్త లగును. ఇట్లు యేర్పడిన లబ్ధలిప్తావిలిప్తలను పూర్వోక్త ధ్రువాబ్దరూప లిప్తల యందు తీసివచగా మిగిలిన లిప్తలను ౬౦ చే భాగించి భాగలు చేసుకొని, పూర్వోక్త అయనాంశ పూర్వధ్రువములో కలపగా స్ఫుటఅయనాంశములగునవుట.

ఉదాహరణము. ధ్రువాబ్దములు ౪౦౯ వీనిని లిప్తలుగా భావించుకొని ౧౦ చే భాగించగా లబ్ధము లిప్తలు ౪౦ ఆ శేషమగు ౯ని ౬౦ చేత గుణించగా ౫౪౦ దీనిని మరల ౧౦ చేభాగించగా లబ్ధము విలిప్తలు ౫౪ ఈలబ్ధలిప్తావిలిప్తలగు ౪౦-౫౪ ను, పూర్వోక్తలిప్తలగు ౪౦౯-౦ లోతీసివచగా శేషలిప్తావిలిప్తలు ౩౬౮-౬ ఇందు,లిప్తా సంఖ్యను ౬౦ చేభాగించగా లబ్ధముభాగలు౬ లిప్తలు౮ విలిప్తలు౬ ఈభాగాది ఫలమును పూర్వోక్త అయనాంశ పూర్వధ్రువభాగాదికమగు ౧౪-౧౩-౧౨-లోకూడగా ౨౦-౨౧-౧౮ ఇవియే స్ఫుట అయనాంశము లగును. మరియొక విశేషముం గలదు. ఇష్టకాలమునకు చైత్రాదిగతమాసంబు లెన్నిగలవో, వానికి, మాసము ౧ కి ౪½ విలిప్తవంతున పూర్వోక్తస్ఫుట అయనాంశములలోచేర్చగా తాత్కాలికాయనాంశములగును. ఇట్లుచేయగా తాత్కాలికఅయనాంశములు ౨౦-౨౧-౨౭.

అవ. ఈఅయనాంశములవల్ల ప్రయోజనముం జెప్పుచున్నాడు.

శ్లో. అగ్రేయనాంశైఃఖేటానామహర్మానావమాదయః,
సాధ్యంతేర్కస్యమేషాది రాశీనామయనానిచ. 50

టీ. అగ్రే-ముందరను, అయనాంశైః - అయనభాగములచేత, ఖేటానాం - గ్రహములకు, అహర్మానావమాదయః — అహర్మాన-అహఃప్రమాణంబును, తద్ద్వారా, అవమాదయః-అవమాదులును, అర్కస్య-సూర్యునకు, మేషాదిరాశీనాం-మేషాదిరాసులయొక్క, అయనానిచ-అయనప్రవేశములును,సాధ్యంతే-సాధింపబడుచున్నవి.

తా. స్ఫుటాధ్యాయాదులయందు, యీఅయనాంశములచేత, అహఃప్రమాణంబును, తద్ద్వారా, అవమాదులును, మరియు, సూర్యాదిగ్రహములకు మేషాదిరాశ్యయనప్రవేశాదులును సాధింపబడుచున్నవని యభిప్రాయము.

ఇతి శ్రీబాలాదిత్యసూనుసూర్యవిరచితే గణకానందే మధ్యాధ్యాయః
ప్రథమః-ఆదితఃశ్లోకాఃపంచాశత్.

గద్య ✻ ఇది శ్రీపరమేశ్వర గురుచరణలబ్ధ విద్యావిరాజిత
కాశ్యపసగోత్రపవిత్ర మంత్రి లక్ష్మణామాత్యపుత్ర లక్ష్మీనారాయణామాత్య
ప్రణీతంబైన టీకాతాత్పర్యసహిత గణకానందము
మధ్యాధ్యాయము సంపూర్ణము.

శ్రీ లలితాంబాయైనమః.

రవిచంద్రస్ఫుటాధ్యాయ ప్రారంభము.

సూర్యప్రార్థన.

శ్లో. లక్ష్మీనివాసగృహస్యయఃప్రతిదినం పద్మస్యసౌభాగ్యదః,
యచ్చారేణకలాదిభోగకలనః కాలస్తుసంజాయతే,
యశ్చతుర్వర్గతామమందఫలదం సాక్షీచయఃకర్మణాం,
తంవందేశ్రుతిమందిరంప్రణమతా మోజస్కరంభాస్కరం.

అవ. ఇపుడు, రవిచంద్రులను స్ఫుటీకరించుటకొరకు, వుపయోగకరమైన మంద భుజసాధనక్రమమును రెండుశ్లోకములచే జెప్పుచున్నాడు.

శ్లో. స్వోచ్చంగ్రహోనంకేంద్రం స్యాత్తత్పదేవిషమేగతః,
యుగ్మేగమ్యోమందభుజ స్తద్రాశింవ్యోమవహ్నిభిః. 1

టీ. గ్రహోనం-గ్రహముతివచబడిన, స్వోచ్చం-తనమందోచ్చము, కేంద్రం స్యాత్-కేంద్రమగును. తత్-ఆకేంద్రము, విషమేపదే-ఓజపదమందు, గతః-గతించినది, మందభుజః-మందభుజయగును. యుగ్మే-యుగ్మపదమందు, గమ్యః-మిగిలినది, మందభుజః-మందభుజయగును. తద్రాశిం - ఆభుజగారాశిస్థానమందుండు సంఖ్యను, వ్యోమవహ్నిభిః =(వ్యోమ = ౦, వహ్నిభిః = 3,) = 3౦ చేతను.

శ్లో. సంగుణ్యభాగసంయుక్తా త్పదకంరవిచంద్రయోః,
ఏవమేవకుజాదీనాం స్యాన్మందపదక్రమః. 2

టీ. సంగుణ్య-గుణించి, భాగసంయుక్తాత్ - క్రిందిభాగలు కలుపుటవలన, రవిచంద్రయోః-సూర్యచంద్రులకు, పదకం-పదకసంఖ్యయగును, ఏవమేవ-ఈప్రకారమే, కుజాదీనాం-కుజాదిపంచగ్రహములకు, మందపదక్రమః-మందపదకసంఖ్యాస్థానక్రమము, స్యాత్-అగును.

తా. గ్రహమును తనమందోచ్చములోతివచగా మిగిలినదిమందకేంద్రమగును. ఆకేంద్రము 3 రాసులవరకు ఓజపదమనియు, 3 రాసులకుపైన ౬ రాసులవరకు యుగ్మపదమనియు, ౬ రాసులకుపైన ౯ రాసులవరకు మరల ఓజపదమనియు, ౯

రాసులకుపైన ౧౨ రాసులవరకు మరల యుగ్మపదమనియు, నెఱుంగవలయు. అందు ఓజపదమందు గతముభుజయగును. యుగ్మపదమందు (గమ్యము) = మిగిలినది భుజయగును. ఇట్లు మందభుజనుసాధించి, ఆభుజరాశిస్థానమందుండుసంఖ్యను ౩౦ చేతగుణించి క్రిందిభాగములుకలపగా రవిచంద్రులకు మందపదకంబగును. ఈప్రకారమే కుజాదులకును మందపదకసంఖ్యను యెఱుంగవలెననుట.

అవ. ఈపైజెప్పబడిన మందభుజసాధనక్రమమునే, మరల స్పష్టముగ జెప్పుచున్నాడు.

శ్లో. కేంద్రేత్రిభాల్పేతుతదేవబాహుస్త్రిభాధికేచక్రదళాద్విశోధ్యం,
షడ్భాధికేషడ్రహితంభుజస్స్యాన్నవాధికంచేద్భగణాద్విశోధ్యం ౩

టీ. కేంద్రే-కేంద్రము, త్రిభాల్పేతు-మూడురాసులకంటె తక్కువైనయెడల, తదేవ-ఆకేంద్రమే, బాహుః-భుజయగును. త్రిభ్యః - మూడురాసులకంటె, అధికే-అధికమైనయెడల, చక్రదళాత్-ఆరురాసులవలన, శోధ్యం - శోధింపగా మిగిలినది భుజయగును. షడ్భాధికే-ఆరురాసులకంటె అధికమైనయెడల, షడ్రహితం - ఆరు తీవగా మిగిలినది, భుజస్స్యాత్-భుజయగును. నవాధికంచేత్ - తొమ్మిదిరాసులకంటె అధికమైనయెడల, భగణాత్-చక్రమువల్ల (అనగా-౧౨ రాసులవల్లననుట) విశోధ్యం-తీవగామిగిలినది భుజయగును.

తా. గ్రహమును తనమందోచ్చములోతీవగామిగిలినది మందకేంద్రమగును. ఆకేంద్రము ౩ రాసులకంటె తక్కువైనయెడల, అదియే భుజయగును. మరియు, ఆకేంద్రము ౩ రాసులకంటెనధికమై ౬ రాసులలోగానున్నయెడల దానిని, ౬ రాసులలో తీవగా మిగిలినది భుజయగును. మరియు, ఆకేంద్రము, ౬ రాసులకంటెనధికమై ౯ రాసులలోగా నున్నయెడల దానిలో ౬ రాసులనుతీవగా మిగిలినదే భుజయగును. మరియు, ఆకేంద్రము, ౯ రాసులకంటె నధికమై ౧౨ రాసులలోగానున్నయెడల దానిని ౧౨ రాసులలో తీవగా మిగిలినది భుజయగుననుట.

ఉదాహరణము.

రవిమందోచ్చము.	౨-౧౭-౧౭-౨౩	చంద్రోచ్చము.	౫-౧౪-౩౧-౯
రవిభుజఫల భాగసంస్కారముచేయని మధ్యాహ్నమధ్యరవి.	౧-౨౩-౩-౪౧	రవిభుజఫల భాగసంస్కారముజేసిన మధ్యాహ్న మధ్యచంద్రుడు.	౨-౨౯-౫౬-౨౯
మంద్రకేంద్రము.	౦-౨౪-౧౩-౪౨	మందకేంద్రము.	౨-౧౪-౩౪-౪౦

ఈకేంద్రము ౩ రాసులలోగానున్నందున, ఇదియే మందభుజయగును.

ఈకేంద్రము మూడు రాసులలోగానున్నందున, ఇదియే మందభుజయగును.

మరియు, కేంద్రము, ౩ రాసులకంటె నధికమై ౯ రాసులకంటె తక్కువైన యెడల, అది కర్కాద్యదికేంద్రమనియు, ౯ రాసులకంటె నధికమై ౩ రాసులకంటె తక్కువైనయెడల, అది మకరాదికేంద్రమనియు నెఱుంగవలెను. ఈకర్కాద్యదిమకరాదికేంద్రజ్ఞానము గ్రహగతుల సంస్కారాదులయందు ప్రయోజనమగును. గనుక, సర్వగ్రహంబులకును, యీప్రకారమే కర్కాద్యదిమకరాదికేంద్రముల నెఱుంగదగినది. మరియు, కేంద్రము ౬ రాసులకంటె తక్కువైనయెడల మేషాదికేంద్రము (ఉత్తరము) అనియు, ౬ రాసులకంటె పైన ౧౨ రాసులలోగా నున్నయెడల, తులాదికేంద్రము (దక్షిణము) అనియు నెరుంగునది. ఇట్లు కేంద్రము నెరింగి యీ కేంద్రమువల్ల పూర్వోక్తప్రకారము మందభుజను సాధించి, ఆభుజరాసులను ౩౦ చేత గుణించి క్రిందిభాగలు కలుపుకొనగా రవికి ౨౪ మందపదకంబును, చంద్రునకు ౭౪ మందపదకంబును అయినది. ఇట్లు పదకసంఖ్యలను యేర్పరచుకొని ఈగ్రంథమందు క్రిందవ్రాయబడిన రవిచంద్రుల ఆయామందపదక ఫలలిప్తావిలిప్తలనున్నూ, ఆయా పదకముల అంతరలిప్తావిలిప్తలనున్నూ, కర్కాద్యది మకరాది స్ఫుటగతులనున్నూ, వ్రాసుకొనవలెను.

ఉదాహరణము.

రవిమందపదకము-౨౪-వది. ౫౩-౫౧-అంతరం-౨-౫-మకరాదిస్ఫుటగతి-౫౭-౫

చంద్రమంద పదకము. } ౭౪-వది. ౨౯౧-౯-అంతరం-౧-౨౪-మకరాదిస్ఫుటగతి-౭౭౨-౧౭

అవ. ఇపుడు, రవిచంద్రుల స్ఫుటక్రమమును రెండుశ్లోకములచే జెప్పుచున్నాడు.

శ్లో. భుజలిప్తావిలిప్తాస్తు పదకాంతరతాడితాః,
షష్టిభక్తాఃఫలంయోజ్యం పదకేమందనామకే. 4

టీ. భుజలిప్తావిలిప్తాస్తు-భుజరాశ్యాదికమందుండులిప్తావిలిప్తలు, పదకాంతరతాడితాః-పదక-ఆయామందపదకముయొక్క, అంతర-అంతరలిప్తావిలిప్తలచేత, తాడితాః-గుణింపబడినవై, షష్టిభక్తాః-౬౦చేత భాగింపబడగా, ఫలం-లబ్ధమయిన లిప్తాదికమును, మందనామకె - మందమనెడు నామంబుగల, పదకే - పదకలిప్తాదికమందు, యోజ్యం-కూడదగినది, అట్లుకూర్చగా,

శ్లో. ఏతద్బాహుఫలంకేంద్రే మేషాదౌతుధనంయుజేత్,
ఋణంతులాదిగేకేంద్రే మధ్యఖేటాద్వియోజయేత్. 5

టీ. ఏతత్-ఇది, బాహుఫలం-భుజాఫలమగును. కేంద్రే-కేంద్రము, మేషాదౌతు-మేషాదిరైయైనయెడల, ధనం-ధనమనెడిసంజ్ఞగల ఆభుజాఫలమును, యుజేత్-మధ్యగ్రహములోకలపవలెను. కేంద్రే-కేంద్రము, తులాదిగే-తులాదిని పొందియున్న

యెడల, ఋణః-ఋణసంజ్ఞగల ఆభుజాఫలమును, మధ్యఖేటాత్-మధ్యగ్రహము నుండి, విశోధయేత్-తివచవలెను.

తా. భుజరాశ్యాదికమందుండు లిప్తావిలిప్తలను పదకాంతరలిప్తావిలిప్తలచేత, చతుష్ప్రతి న్యాయముగా గుణించి (అదియెట్లనగా మొదటిప్రతియందు లిప్తలును, దానిక్రింద విలిప్తలును, దానిక్రిందమరలలిప్తలును, దానిక్రిందమరలవిలిప్తలును, ఇట్లు చతుష్ప్రతులనుగా బెట్టి అందు పైరెండుప్రతులను పదకాంతర లిప్తలచేతనున్నూ, క్రిందనుండు రెండుప్రతులను పదకాంతరవిలిప్తలచేతనున్నూ, ప్రత్యేకముగ గుణించి, నాలగవప్రతిని ౬౦ చేత భాగించి, ఆలబ్ధమునున్నూ పైరెండుప్రతులనున్నూ జేర్చి, దానిని మరల ౬౦చేత భాగించి, ఆలబ్ధమును పైప్రతియందు కలపగా విలిప్తలగును. దానిని ౬౦ చేత భాగించగా లబ్ధము లిప్తలును శేషము విలిప్తలు నగును. ఈలిప్తావిలిప్తలను మందపదకలిప్తావిలిప్తలయందుకలపగా అదియేభుజాఫలమగును. ఈభుజాఫలము (మేషాదికేంద్రమైనయెడల ధనసంజ్ఞగలది. గనుక, మధ్యగ్రహములో కలపవలసినది. తులాదికేంద్రమైనయెడల అభుజాఫలము ఋణసంజ్ఞగలది. గనుక, మధ్యగ్రహములో తివచవలెను.) ఇట్లు ధనఋణము లెరిగి సంస్కరించగా సూర్యుడు గాని చంద్రుడుగాని స్ఫుటమగును.

ఉదాహరణము.

పూర్వోక్తరవియొక్క రాశ్యాదిభుజయందుండు లిప్తావిలిప్తలకును, పదకాంతర లిప్తావిలిప్తలకును, చతుష్ప్రతి న్యాయగుణకము.

లిప్తలు.	విలిప్తలు.	లిప్తలు.	విలిప్తలు.
౧౩	౪౨	౧౩	౪౨
౨	౨	౫	౫
౨౬	౮౪	౬౫	౨౧౦

నాలగవప్రతిని ౬౦చే భాగించగా లబ్ధము ౩ దీనితో పైరెండుప్రతులనుజేర్చగా ౧౫౨ అగును. దీనిని మరల ౬౦ చే భాగించగా లబ్ధము ౨ దీనిని పైప్రతియందు కలపగా ౨౮ ఇవి, విలిప్తలగును. వీనిని ౬౦చే భాగించగా లబ్ధము లిప్తలు ౦ విలిప్తలు ౨౮. ఈలిప్తావిలిప్తలను రవిమందపదక లిప్తావిలిప్తలను, ౫౩-౫౧లో కలపగా ౫౪ - ౧౯ - ఇదియే రవిభుజాఫలమనబడును. ఈరవిభుజాఫలలిప్తావిలిప్తలు (మేషాదికేంద్రమగుటచేత) ధనసంజ్ఞగలవి. గనుక, మధ్యరవిలోకలప రాశ్యాదిగా ౧-౨౩-౫౮-౦ స్ఫుటరవియాయెను. ఈపూర్వోక్తప్రకారము చంద్రుని భుజరాశ్యాదికమందుండు లిప్తావిలిప్తలను ఆపదకాంతరలిప్తావిలిప్తలచేత చతుష్ప్రతిన్యాయముగాగుణించి, సర్వము పూర్వోక్తప్రకారము చేయ, రాశ్యాదిగా ౩-౪-౪౮-౨౬ స్ఫుటచంద్రుడాయెను. ఇట్లు చతుష్ప్రతిన్యాయమును అంతట నెరుంగునది. ఇట్లు మధ్యాహ్నమధ్యగ్రహములను బెట్టుకొని స్ఫుటీకరించితిమి. గనుక, ఈస్ఫుటులైనరవిచంద్రులను మధ్యాహ్నసమయస్థులనుగా నెఱుంగవలెను.

అవ. ఇపుడు, గ్రహములకు మందస్ఫుటగతిసాధనమును జెప్పుచున్నాడు.

శ్లో. పదాంతరహతాభుక్తిః ఖేటానాంషష్టిభాజితా,
ఫలంమధ్యగతౌస్వర్ణం కేంద్రేకర్క్యమృగాదిగే. 6

టీ. ఖేటానాం-గ్రహములయొక్క, భుక్తిః-మందగతి, పదాంతరహతా = పదాంతర-ఆయామందపదకాంతరముచేత, హతా-గుణింపబడినదై, షష్టిభాజితా-౬౦ చేత భాగింపబడగా, ఫలం - లబ్ధమగులిప్తాదికము, కేంద్రే - కేంద్రము, కర్క్యమృగాదిగే-కర్క్యాది మకరాదినిపొందుచుండగా, మధ్యగతౌ - తమతమమధ్యగతియందు, స్వర్ణం-ధనఋణసంజ్ఞగలదియగును.

తా. గ్రహమధ్యగతి లిప్తావిలిప్తలను, మందపదకాంతర లిప్తావిలిప్తలచేత, చతుర్వ్యస్త్రితిన్యాయముగ గుణించి ౬౦ చేత భాగించగా లబ్ధము లిప్తలును. శేషము విలిప్తలునగును. ఈలిప్తావిలిప్తలను, (కర్క్యాదికేంద్రమైనయెడలగ్రహమధ్యగతిలో కలపవలెను. మకరాదికేంద్రమైనయెడల గ్రహమధ్యగతిలో తీవవలెను.) ఇట్లు చేయగా మందస్ఫుటగతియగును. రవిచంద్రుల మధ్యగతులను పూర్వోక్తప్రకారము స్ఫుటముచేసి, యీగ్రంథములో ఆయాపదకములయందు వ్రాయబడియున్నవి. గనుక, రవిచంద్రులకు గతిస్ఫుటము చేయవలసినపనిలేదు.

శ్లో. ఏవంగ్రహాణాంసర్వేషాం మందస్ఫుటమితీరితం,
చంద్రసూర్యౌస్ఫుటౌస్యాతాం మాందేనైకేనకర్మణా. 7

టీ. ఏవం-ఈపూర్వోక్తప్రకారము, సర్వేషాం-సకలములైన, గ్రహాణాం-గ్రహములకు, మందస్ఫుటమితి-మందస్ఫుటక్రమమని, ఈరితం-చెప్పబడినది, ఏకేన-ఒకటియగు, మాందేన-మందనామంబుగల, కర్మణా-కర్మముచేత, చంద్రసూర్యా-చంద్రరవులనెడి గ్రహములు, స్ఫుటౌ-స్ఫుటములు, స్యాతాం-అయినవి.

తా. ఈపూర్వోక్తప్రకారము సర్వగ్రహంబులకును మందస్ఫుటక్రమమని చెప్పబడినది. అందు పూర్వోక్తమైన ఒకమందసంస్కారముచేతనే, రవిచంద్రులు స్ఫుటమగుదురనుట.

అవ. ఇపుడు, దినార్ధసాధనముకొరకు, చరఖండములం దెచ్చుక్రమమును రెండుశ్లోకములచే జెబ్బుచున్నాడు.

శ్లో. ఖాక్షిఘ్నాతుప్రభాచాద్యా స్వాత్పంశోనాహిమధ్యమా,
త్రిభాజితఫలంచాంత్యా చరజ్యాస్యాత్స్వదేశజా. 8

టీ. అక్షప్రభా - స్వదేశవిషువచ్ఛాయ, ఖాక్షిఘ్నా =(ఖ = ౦, అక్షి = ౨,) = ౨౦ చేత, ఘ్నా-గుణింపబడునది, ఆద్యా-ఆదిచరజ్యయగును. స్వాత్పంశో

నాహి = స్వ-తనయొక్క, (ఆదిచరజ్యయొక్క) అష్టాంశ - ఐదవభాగముచేత, ఊనా-తక్కువగునది, మధ్యమా-మధ్యచరజ్యయగును. త్రిభాజితఫలం = త్రిభాజిత-3 చేత భాగింపబడిన, ఫలం-లబ్ధము, స్వదేశజా - స్వదేశీయమైన, అంత్యా-అంత్యమగు, చరజ్యా-చరజ్య, స్యాత్-అగును.

శ్లో. ఏతాస్త్వర్ధీకృతాస్త్రీణి చరఖండాన్యనుక్రమాత్,
భవంత్యేతైస్స్వోదయాహర్మానాదీనిచసాధయేత్. 9

టీ. ఏతాః-ఈ ఆదిమధ్యమాంత్యచరజ్యలు మూడును, అర్ధీకృతాః-ప్రత్యేకముగ నర్ధీకరింపబడినవై, అనుక్రమాత్-పూర్వోక్తక్రమంబున, త్రీణి-మూడగు, చరఖండాని-చరఖండములు, భవంతి-అగుచున్నవి. ఏతైః-ఈచరఖండములచేత, అహర్మానాదీనిచ-అహఃప్రమాణముమొదలైనవానిని, సాధయేత్-సాధించవలెను.

తా. స్వదేశవిషువచ్ఛాయారూపమైన అంగుళవియంగుళములను ౨౦ చేత గుణించినరాశి, ఆదిచరజ్యయగును. మరియు, ఆ ఆదిచరజ్యయందు తన ఐదవభాగమును తీవచగా మధ్యచరజ్య యగును. మరియు, ఆ ఆదిచరజ్యయొక్క మూడవభాగము అంత్యచరజ్యయగును. ఈఆదిమధ్యమ అంత్యచరజ్యలుమూడును ప్రత్యేకముగ అర్ధీకరింపబడినవై క్రమముగ, ఆదిచరఖండమనియు, మధ్యచరఖండమనియు, అంత్యచరఖండమనియుం జెప్పబడును. వీనిచేత మేషాదిరాసుల స్వదేశస్వోదయములును (అనగా రాశిప్రమాణములు) అహఃప్రమాణాదులును సాధింపబడుననుట.

ఉదాహరణము.

కుండినీపట్టణమునకు విషువచ్ఛాయ అంగుళములు ౩ వియంగుళములు ౩౬ ఈ వియంగుళరాశిని ౨౦ చేత గుణించగా ౭౨౦ వియంగుళము లాయెను. వియంగుళములు ౬౦ కి ౧ అంగుళము గనుక, ౬౦ చేత భాగించగా లబ్ధము అంగుళములు ౧౨ వచ్చినది. మరియు, పూర్వోక్తవిషువచ్ఛాయాంగుళములగు ౩ ని, ౨౦ చేత గుణించగా అంగుళములు ౬౦ వీనియందు పూర్వోక్త ౧౨ అంగుళములం జేర్చగా, పెరసి ౭౨, ఇది ఆదిచరజ్యయగును. దీనియందు, దీని అయిదవభాగమగు ౧౪ తీవచగా మిగిలినది ౫౮, ఇది మధ్యచరజ్య యగును. మరియు, ఆదిచరజ్యను ౩ చేత భాగించగా లబ్ధము ౨౪ ఇది అంత్యచరజ్యయగును. యీఆదిమధ్య అంత్యచరజ్యలు మూడును, ప్రత్యేతముగ అర్ధీకరింప=(సగముచేయ) ఆదిచరఖండము ౩౬ మధ్యచరఖండము, ౨౯ అంత్యచరఖండము ౧౨ అగను. యీప్రకారమే ఆయాస్వదేశవిషువచ్ఛాయాంగుళ వియంగుళములచేత ఆయాస్వదేశచరఖండములను సాధింపవలయును. చెన్నపట్నమునకు విషువచ్ఛాయాంగుళ వియంగుళములు ౨-౪౮ కాశీమాస్తికి విషువచ్ఛాయ ౩-౬ యీవిషువచ్ఛాయ, లంకమొదలుకొని ఉత్తరదిశనుక్రమముగా వృద్ధిపొందుచున్నది.

అవ. ఇపుడు, పూర్వోక్తచరఖండములచేత దినార్ధము అహః ప్రమాణము రాత్రిప్రమాణముం దెచ్చుక్రమమును ఆరుశ్లోకములచే జెప్పుచున్నాడు.

శ్లో. సాయనాంశార్క కేంద్రస్య భుజరాశ్యంకనిశ్చితం,
గతానాంచరఖండానాం యోగంరాశితలేక్షిపేత్. 10

టీ. సాయనాంశార్క-కేంద్రస్య = సాయనాంశ-అయనాంశములతోగూడిన, అర్క-కేంద్రస్య - రవికేంద్రముయొక్క, భుజరాశ్యంకనిశ్చితం = భుజరాశ్యంక-భుజరాశిసంఖ్యలచేత, నిశ్చితం-నిర్ణయింపబడిన, గతానాం - గడచిన, చరఖండానాం-చరఖండములయొక్క, యోగం-కూడికను, రాశితలే - ఆభుజరాశిస్థానమందు, క్షిపేత్-ఉంచవలెను.

శ్లో. భాగాదీనేష్యఖండేన హత్వామానాప్తజంఫలం,
చరర్ధయోగసంయోగా జ్జాతాశ్చరవినాడికాః. 11

టీ. భాగాదీన్-ఆభుజభాగలిప్తావిలిప్తలను, ఏష్యఖండేన - పైఖండముచేత, హత్వా-గుణించి, మానాప్తజం = మాన-ఆయాప్రమాణముచేత, (అనగా విలిప్తలను ౬౦ చేతను, లిప్తలను ౬౦ చేతను, భాగలను ౩౦ చేత ననుట) ఆప్తజ-భాగించుటవల్లకలిగిన, ఫలం-లబ్ధమును, చరార్ధయోగసంయోగాత్ = చరార్ధ-చరఖండములయొక్క, యోగ-కూడికయందు, (అనగా, పూర్వోక్తగతి చరఖండమునుంచిన రాశిస్థానమందు) సంయోగాత్-కలుపుటవలన, జాతాః-అయినవి, చరవినాడికాః-చరవినాడికలనబడును.

శ్లో. తాష్షష్ట్యాప్తఫలంనాడ్య స్తచ్ఛేషాస్తువినాడికాః,
ఏతాస్సౌమ్యాశ్చయామ్యాశ్చ చరనాడీవినాడికాః,
భవంతిసాయనేసూర్యే మేషజూకాదిగేసతి. $12\frac{1}{2}$

టీ. తాః-ఆచరవినాడికలను, షష్ట్యాప్తఫలం = షష్ట్యాప్త-౬౦ చేత భాగించుటవల్లకలిగిన, ఫలం-లబ్ధము, నాడ్యః-గడియలగును. తచ్ఛేషాస్తు-దాని శేషములు, వినాడికాః - విగడియలగును. సాయనేసూర్యే - సాయనరవి (అయనాంశములతో గూడినరవి) మేషజూకాదిగేసతి-మేషాదితులాదినిపొందుచుండగా, ఏతాః-యీ, చరనాడీవినాడికాః - చరఘడియావిఘడియలు, సౌమ్యాశ్చ - సౌమ్యములుగాను, యామ్యాశ్చ-యామ్యములుగాను, భవంతి-అగుచున్నవి.

శ్లో. లంకాదినార్ధేసంయోజ్యా శ్చోత్తరాశ్చరవినాడికాః.
దక్షిణాశ్చేద్వియోజ్యాస్త శ్చేషందినదళంభవేత్,
దినార్ధద్విగుణంస్వస్వ దేశాహార్మానముచ్యతే. 14

టీ. ఉత్తరాః - సౌమ్యములైనయెడల, చరవినాడికాః - చరవిఘడియలను, లంకాదినార్ధే-లంకాదినార్ధమగు ౧౫ యందు, సంయోజ్యాః - కలపదగినవి. ఇట్లు చేయ దినార్ధమగును.

దక్షిణాశ్చేత్-యామ్యములైనయెడల, వియోజ్యాః-౧౫ యందు తివచదగినవి. ఇట్లుచేయ, తచ్ఛేషం-ఆశేషము, దినదళం-దినార్ధము, భవేత్-అగును. దినార్ధ ద్విగుణం-రెంటగుణింపబడిన దినార్ధము, స్వస్వదేశాహర్మానం = స్వస్వదేశ - తమ తమదేశములయొక్క, అహర్మానం-అహఃప్రమాణమని, ఉచ్యతే-చెప్పబడును.

శ్లో. షష్ట్యాహీనమహర్మానం స్యాన్నిశాపరిమాణకం,
షష్టిహీనంనిశామాన మహస్సంజాయతేసదా. 15

టీ. షష్ట్యా-౬౦ చేత, హీనం-తగ్గిన, అహర్మానం - అహఃప్రమాణము, నిశాపరిమాణకం-రాత్రిప్రమాణము, స్యాత్-అగును. షష్టిహీన-౬౦ చేత తగ్గిన, నిశామానం-రాత్రిప్రమాణము, సదా-ఎల్లప్పుడును, అహః-అహఃప్రమాణము, సంజాయతే-అగుచున్నది.

తా. స్ఫుటరవిలో అయనాంశలుకలపగా సాయనరవియగును. యీసాయనరవిని కేంద్రముగా భావించుకొని, సూర్యోక్తప్రకారము మందభుజను సాధించగా, ఆభుజరాశిస్థానమందు నున్నవున్నయెడల, ఆభుజభాగలిప్తావిలిప్తలను ఆదిచరఖండముచేత ప్రత్యేకముగ గుణించవలెను. మరియు, ఆభుజరాశిస్థానమందు ౧ వున్నయెడల, ఆరాశిస్థానమందు ఆదిచరఖండమునునిలిపి, ఆభుజభాగాదులను మధ్యచరఖండముచేత ప్రత్యేకముగ గుణించవలెను. మరియు, అభుజరాశిస్థానమందు ౨ వున్నయెడల, ఆరాశిస్థానమందు ఆదిమధ్యచరఖండములు రెండునునిలిపి, ఆభుజభాగాదులను అంత్యచరఖండముచేతను ప్రత్యేకముగ గుణించి, విలిప్తలను ౬౦ చేత భాగించి లబ్ధమును లిప్తలయందుకలిపి, అలిప్తలను ౬౦ చేత భాగించి లబ్ధమును భాగలయందు కలిపి, ఆభాగలను 30 చేత భాగించి లబ్ధమును రాశిస్థానమందుండు చరఖండములయందు కలపగా చరవినాడిక లగును. వానిని ౬౦ చేత భాగించగా లబ్ధము, ఘడియలును శేషము విఘడియలునగును. (యీఘడియా విఘడియలు) సాయనరవి ౬ రాసులలోగా నున్నయెడల (మేషాదిషట్కమందుండు) గనుక, సౌమ్యములనియు, సాయనరవి ౬ రాసులకంటె పైన ౧౨ రాసులలోగా నున్నయెడల (తులాదిషట్కమందుండు) గనుక, అపుడు యామ్యములనియు జెప్పబడును. సౌమ్యములైనయెడల పైఘడియా విఘడియలను లంకాదినార్ధమగు ౧౫ ఘడియలలో కలపగా స్వదేశదినార్ధమగును. యామ్యములైనయెడల ౧౫ ఘడియలలోతివచగా మిగిలినది స్వదేశదినార్ధమగును. ఇట్లు దినార్ధనుసాధించుకొని, దీనిని ౨చేత గుణించగా స్వదేశఅహఃప్రమాణమగును. అహఃప్రమాణమును ౬౦ ఘడియలలో తివచగా రాత్రిప్రమాణమగును. రాత్రిప్రమాణమును ౬౦ ఘడియలలోతివచగా అహఃప్రమాణమగు ననుట.

ఉదాహరణము.

రాశ్యాదిస్ఫుటరవి ౧-౨౩-౫౭-౦ ఇందులో, అయనాంశములు ౨౦-౨౧-౨౪ దీనినికలపగా సాయనరవి ౨-౧౪-౧౮-౨౪ ఆయెను. ఈసాయనరవిని కేంద్రముగా భావించుకొని మందభుజను సాధింపగా, ఈకేంద్రము మూడు రాసులలోఁగా నున్నందున, ఇదియే భుజయగును. ఆభుజరాశిస్థానమందు ౨ ఉన్నందున పూర్వోక్తములగు ఆదిచరఖండము ౩౬ న్ను మధ్యచరఖండము ౨౯ ఇవిరెండును కూర్చగా ౬౫ దీనిని భుజరాశిస్థానమందునిలిపి, ఆభుజభాగ లిప్తావిలిప్తలగు ౧౪-౧౮-౨౪ వీనిని అంత్యచరఖండమగు ౧౨ చేత ప్రత్యేకముగ గుణించగా ఈభాగాదులు ౧౬౮-౨౧౬-౨౮౮ వచ్చుచున్నవి. అందు విలిప్తలను ౬౦ చే భాగించగా లబ్ధము ౪ వీనిని లిప్తలగు ౨౧౬ లో కలపగా ౨౨౦ ఆయినది. వీనిని ౬౦ చే భాగించగా లబ్ధము ౩ వచ్చినది. దీనిని భాగలగు ౧౬౮ లో కలపగా ౧౭౧ వచ్చినది. వీనిని ౩౦చే భాగించగా లబ్ధము ౫ వచ్చినది. దీనిని, రాశిస్థానమందుండు చరఖండయోగమగు ౬౫ లో కలపగా ౭౦ వచ్చినది. ఇవి విఘడియలగును. వీనిని ౬౦ చే భాగించగా లబ్ధము ఘడియలు ౧ విఘడియలు ౧౦ అయినవి. సాయనరవి ౨ రాసులలోఁగా (మేషాదిషట్కమం దున్నందున) ఈఘడియావిఘడియలు సౌమ్యములు గనుక, లంకాదినార్ధమగు ౧౫ లో కలపగా ౧౬-౧౦ ఇదియే దినార్ధమగును. దీనిని ౨ చే గుణించగా ౩౨-౨౦ ఇదియే అహఃప్రమాణమగును. దీనిని ౬౦ లో తీవచగా ౨౭-౪౦ ఇదియే రాత్రిప్రమాణమగును.

అవ. ఇపుడు, తిథినితెచ్చెడిక్రమముం జెప్పుచున్నాడు.

శ్లో. వ్యర్కేందులిప్తాఃభక్తాస్సు స్తిథయోఖాశ్విపర్వతైః,
గతగమ్యాశ్చషష్టిఘ్నాః నాడ్యోభుక్త్యంతరోద్ధృతాః. ౧౧

టీ. వ్యర్కేందులిప్తాః = వ్యర్కేందు - సూర్యుడు తీవచబడిన చంద్రుని యొక్క, లిప్తాః-లిప్తలను, ఖాశ్విపర్వతైః =(ఖ=౦, అశ్వి=౨, పర్వతైః=౭,) =౭౨౦ చేత, భక్తాః-భాగింపబడుచుండగా నేర్పడిన లబ్ధము, తిథయః-గతతిథు లగును. గతగమ్యాశ్చ-ఆశేషమువల్ల యేర్పడెడి గతఏష్యలిప్తలు, షష్టిఘ్నాః-౬౦ చేత గుణింపబడుచు, భుక్త్యంతరోద్ధృతాః = భుక్త్యంతర - వ్యర్కేందుగతిచేత, (అనఁగా రవిగతి తీవచబడిన చంద్రగతిచేత ననుట) ఉద్ధృతాః-భాగింపబడుచుండగా నేర్పడిన లబ్ధము, నాడ్యః - మధ్యాహ్నమునకు గతఏష్యములగు తిథిఘడియ లగును.

తా. స్ఫుటసూర్యుని స్ఫుటచంద్రునిలో తీవచగా మిగిలినది (వ్యర్కేందు వనబడును.) సూర్యస్ఫుటగతిని చంద్రస్ఫుటగతిలోతీవచగామిగిలినది (వ్యర్కేందు గతియనబడును.) వ్యర్కేందు రాసులను ౩౦ చే గుణించి, క్రిందిభాగలుకలుపుకొని,

దానిని ౬౦ చే గుణించి క్రిందిలిప్తలు కలుపుకొనగా, వ్యర్కేందులిప్తలగును. ఈ లిప్తలను ౭౨౦ చే భాగించగా లబ్ధము గతతిథులగును. ఆ శేషము సాధారణముగా ౧౮౦ టికి తక్కువైనయెడల గతమనియు, యెక్కువైనయెడల ఏష్యమనియు, నెరుంగవలయు. కొన్నిసమయములయందు శేషము ౧౮౦ కి తక్కువైనను ఏష్యమగుటకలదు. యీ,గతఏష్య జ్ఞానోపాయము పూర్వతిథులవలన నెరుంగవలయు. ఇట్లు గతఏష్యములను నిశ్చయించుకొని, తిథిఏష్యముగా రావలసినయెడల ఆశేష లిప్తావిలిప్తలను ౭౨౦ లిప్తలలో తీసివేయగా మిగిలినవి, ఏష్యతిథి లిప్తావిలిప్తలగును. తిథిగతమైనయెడల ౧౮౦ టికి తక్కువగు ఆశేషమే గతనక్షత్రలిప్తావిలిప్తలగును. వీనిని ౭౨౦ లో తీసివేయకూడదు. ఇట్టిగత ఏష్య లిప్తావిలిప్తలను ౬౦ చే గుణించి వ్యర్కేందుగతిచేత భాగించగా లబ్ధము ఘడియలగును. ఆశేషమును ౬౦ చే గుణించి మరలభాగించగా లబ్ధమువిఘడియలగును. యీఘడియావిఘడియలు ఏష్యమైనయెడల దినార్ధములోకలపగా సూర్యోదయాది ఏష్యతిథిఘటికలగును. గతమైనయెడల ఆ లబ్ధఘడియావిఘడియలను దినార్ధములో తీసివేయగా సూర్యోదయాది గతతిథిఘడియలగుననుట. వ్యర్కేందుగతిని ౬౦ చే గుణించి సవర్ణించుకొనినయెడల పూర్వోక్తములగు (౬౦చే గుణింపబడినగతఏష్యలిప్తావిలిప్తలను) మరల ౬౦చే గుణించవలెను.

ఉదాహరణము.

రాశ్యాదిస్ఫుటచంద్రుడు. ౩-౪-౪౮-౨౬గతి ౭౭౨-౧౮ ఇందులో రాశ్యాది స్ఫుటరవి. ౧-౨౩-౫౮-౦ గతి. ౫౭-౫ దీనిని తీసివేయగా రాశ్యాదివ్యర్కేందువు ౧-౧౦-౫౦-౨౬ వ్యర్కేందుగతి ౭౧౫-౧౩ వచ్చినది. వ్యర్కేందురాసులను ౩౦చే గుణించి క్రిందిభాగలు కలుపుకొని దానిని ౬౦ చే గుణించి క్రిందిలిప్తలుకలపగా ౨౪౫౦ లిప్తలు అయినవి. వీనిని ౭౨౦ చే భాగించగా లబ్ధము గతతిథులు ౩. ఆ శేషము లిప్తలు ౨౯౦ క్రిందివిలిప్తలు ౨౬ ఇవి ౧౮౦ కంటె యెక్కువైనందున ఏష్యతిథ్యాత్మకములు గనుక, ఆలిప్తావిలిప్తలను ౭౨౦ లిప్తలలో తీసివేయగా మిగిలిన ఏష్యతిథి లిప్తావిలిప్తలు ౪౨౯-౩౪ వీనిని ౬౦ చే గుణించి మానమెత్తగా ౨౫౭౭౪ అయినవి. వీనిని వ్యర్కేందుగతిలిప్తలగు ౭౧౫-౧౩ చే భాగించవలెను. గనుక, ౭౧౫ను ౬౦ చే గుణించి క్రిందివిలిప్తలను కలుపుకొనగా ౪౨౯౧౩ అయినవి. పూర్వోక్తములగు ౨౫౭౭౪ ను మరల ౬౦ చే గుణించి సజాతీయము చేసికొనగా ౧౫౪౬౪౪౦ అయినవి. వీనిని పూర్వోక్తగతిసంఖ్యయగు ౪౨౯౧౩ చే భాగించగా లబ్ధముగడియలు ౩౬ ఆ శేషమగు ౧౫౭౨ ను ౬౦ చే గుణించి మరల భాగించగా లబ్ధము విఘడియలు ౨ యీలబ్ధఘడియావిఘడియలగు ౩౬-౨ దినార్ధమగు ౧౬-౧౦లోకలపగా సూర్యోదయాదిచతుర్థీతిథిఘడియలు ౫౨-౧౨ అయినవి.

అవ. ఇపుడు, నక్షత్రముందెచ్చుక్రమమును జెప్పుచున్నాడు.

శ్లో. చంద్రలిప్తాఃఖఖాష్టాప్తాః నక్షత్రాణిగతానిచ,
గతగమ్యాశ్చషష్టిఘ్నాః శశిభుక్త్యావిభాజితాః. 17

టీ. చంద్రలిప్తాః-చంద్రునిలిప్తలు, ఖఖాష్టాప్తాః=(ఖ=౦, ఖ=౦, అష్ట=౮,)=౮౦౦, వీనిచే భాగింపబడగా నేర్పడిన లబ్ధము, గతాని-గడచిన, నక్షత్రాణి-నక్షత్రములగును, గతగమ్యాశ్చ-ఆశేషమువల్ల యేర్పడెడు గతఏష్య లిప్తావిలిప్తలు, షష్టిఘ్నాః-౬౦ చే గుణింపబడుచు, శశిభుక్త్యా - చంద్రస్ఫుటగతిచేత, విభాజితాః-భాగింపబడగా నేర్పడిన లబ్ధము మధ్యాహ్నమునకు గతఏష్య నక్షత్ర ఘడియలగును.

తా. స్ఫుటచంద్రుని రాసులను 30 చే గుణించి క్రిందిభాగలు కలుపుకొని, దానిని ౬౦ చే గుణించి, క్రిందిలిప్తలు కలపగా చంద్రలిప్త లగును. వీనిని ౮౦౦ చే భాగించగా వచ్చిన లబ్ధము గతనక్షత్రము లగును. ఆశేషము ౨౦౦ కి తక్కువైన యెడల గతమనియు, ఎక్కువైనయెడల ఏష్యమనియు, నిట్లు. సాధారణముగ నెరుంగవలెను. కొన్నిసమయములయందు, శేషము ౨౦౦ కి తక్కువైనను ఏష్యమగుటకలదు. గనుక, పూర్వనక్షత్రములవలన పూర్వోక్తక్రమంబుగ గతఏష్యముల నెరింగి, ఏష్యనక్షత్రము రావలసినయెడల, ఆశేషలిప్తావిలిప్తలను ౮౦౦ లో తివచగా, మిగిలినవి, మధ్యాహ్నమునకుపైన ఏష్యనక్షత్ర లిప్తావిలిప్తలగును. నక్షత్రము గతమైనయెడల ౨౦౦ కి తక్కువగు ఆశేషమే మధ్యాహ్నమునకు గత నక్షత్ర లిప్తావిలిప్తలగును. వీనిని ౮౦౦ లో తివచకూడదు. ఇట్లుయేర్పడిన గతఏష్య నక్షత్రలిప్తావిలిప్తలను ౬౦ చే గుణించి, చంద్రస్ఫుటగతిచే భాగించగా వచ్చిన లబ్ధము ఘడియలగును. ఆశేషమును ౬౦ చే గుణించి మరల భాగించగా లబ్ధము విఘడియలగును. యీలబ్ధ ఘడియావిఘడియలు ఏష్యనక్షత్రాత్మకములైనయెడల, దినార్ధములో కలపగా, సూర్యోదయాది ఏష్యనక్షత్రఘడియ లగును. గతనక్షత్రాత్మకములైనయెడల, ఆలబ్ధ ఘడియావిఘడియలను దినార్ధములో తివచగా సూర్యోదయాది గతనక్షత్ర ఘడియలగుననుట.

చంద్రగతియందు విలిప్తలున్నప్పుడు ౬౦ చే గుణించి సవర్ణించుకొనిన యెడల, పూర్వోక్తములగు (౬౦ చే గుణింపబడిన గతఏష్యనక్షత్ర లిప్తావిలిప్తలనున్నూ,) మరల ౬౦ చే గుణించి సజాతీయము చేసికొనవలెను.

ఉ-రాశ్యాదిస్ఫుటచంద్రుడు 3-౪-౪౮-౨౬ గతి-౭౭౨-౧౮ ఈస్ఫుటచంద్ర రాసులను 30 చే గుణించి క్రిందిభాగలు కలపుకొని, దానిని ౬౦ చే గుణించి క్రిందిలిప్తలు కలపగా ౫౬౮౮ చంద్రలిప్తలాయెను. వీనిని ౮౦౦ చే భాగించగా లబ్ధము గతనక్షత్రములు ౭. ఆశేషలిప్తలు ౮౮ క్రిందివిలిప్తలు ౨౬ ఇవి ౨౦౦కంటె తక్కు

పైనందున గతనక్షత్రలిప్తావిలిప్తలనబడును. వీనిని ౬౦ చే గుణించి మానమెత్తగా ౫౩౦౬ అయినది. దీనిని చంద్రగతియగు ౭౭౨-౧౮ చే భాగించవలెను. గనుక, చంద్రగతిలిప్తలను ౬౦ చే గుణించి క్రిందివిలిప్తలు కలుపుకొనగా ౪౬౩ ౩౮ అయినది. పూర్వోక్తములగు ౬౦ చే గుణింపబడిన గతనక్షత్రలిప్తలను మరల ౬౦ చే గుణించి సజాతీయము చేసుకొనగా ౩౧౮౩౬౦, దీనిని పూర్వోక్తగతి సంఖ్యాక మగు ౪౬౩౩౮ చే భాగించగా లబ్ధము ఘడియలు ౬ ఆశేషమగు ౪౦౩౩౨ ను ౬౦ చే గుణించి మరలభాగించగా లబ్ధము విఘడియలు ౫౨ ఈగతనక్షత్రఘడియా విఘడియలగు ౬-౫౨ ను, దినార్ధమగు ౧౬-౧౦ లో తీవచగా సూర్యోదయాది పునర్వసూనక్షత్రఘడియలు ౯-౧౮ అని యిట్లు తెలియవలెను. నక్షత్రాద్యంతము నెరుంగుటకై మరుదినము పుష్యమీనక్షత్ర మెన్నిగడియ లున్నదియో గణించుకొన వలెను. అదియెట్లనిన, రవిభుజాఫలభాగ సంస్కారముచేయని మధ్యరవిచంద్రులలో వారివారి మధ్యగతులను కలపగా మరుదినపు మధ్యాహ్నమధ్యగ్రహంబులగును. ఆ మధ్యరవిని పూర్వోక్తప్రకారము స్ఫుటముచేసి, రవిభుజాఫలము నెరింగి, ఆభుజా ఫలభాగమును చంద్రునకు రవికివలెనే ధన ఋణము లెరిగి సంస్కరించి, తదనంత రము చంద్రునిస్ఫుటముచేసికొని పూర్వోక్తప్రకారము గతఏష్యముల నెరింగి మరు దినమం దుండు నక్షత్రము నెరుంగవలెను. నక్షత్రమువలెనే యోగమును గ్రహించ వలెను.

అవ. ఇపుడు, యోగమునుదెచ్చెడి క్రమమును జెప్పుచున్నాడు.

శ్లో. రవీందోర్యోగలిప్తాస్స్యు ర్యోగాఃఖఖగజైహృతాః,
గతగమ్యాశ్చషష్టిఘ్నాః భుక్తియోగవిభాజితాః, 18

టీ. రవీందోః-సూర్యచంద్రులయొక్క, యోగలిప్తాః - కూడికవల్ల నేర్పడిన లిప్తలు, ఖఖగజైః =(ఖ=౦, ఖ=౦, గజైః =౮,)=౮౦౦ చేత, హృతాః-భాగింపబడగా నేర్పడిన లబ్ధము, యోగాః - విష్కంభాదిగతయోగములు, స్యుః-అగుచున్నవి. గతగమ్యాశ్చ-ఆశేషమువల్ల నేర్పడెడి గతఏష్యలిప్తావిలిప్తలు, షష్టిఘ్నాః-౬౦ చే గుణింపబడుచు, భుక్తియోగవిభాజితాః=భుక్తియోగ-రవిచంద్ర స్ఫుటగతుల కూడికచేత, విభాజితాః-భాగింపబడుచుండ నేర్పడినలబ్ధము గతఏష్య యోగఘడియలగును.

తా. రాశ్యాదిస్ఫుటరవిచంద్రులను కలిపి లిప్తలు చేసికొని, ౮౦౦ చే భాగించగా వచ్చిన లబ్ధము విష్కంభాదిగా గతించిన, యోగసంఖ్యయగును. ఆశేషము వల్ల నక్షత్రమువలెనే గతఏష్యలిప్తలు యేర్పరచుకొని వానిని ౬౦ చే గుణించి, రవిచంద్రస్ఫుటగతులనుకలిపి భాగించగా వచ్చినలబ్ధము గతఏష్యయోగఘడియలగును. యీఘడియావిఘడియలను ఋణధనములెరిగి దినార్ధములో సంస్కరించగా సూర్యోదయాది యోగఘడియలగుననుట.

అవ. ఇపుడు, కరణముందెచ్చుక్రమమును జెప్పుచున్నాడు.

శ్లో. వ్యర్కేందులిప్తాశ్శూన్యాఙ్గ రామభక్తఫలంతుయత్,
తస్మిన్నేకవిహీనంచే ద్బవాదికరణంభవేత్. 19

టీ. వ్యర్కేందులిప్తాః - రవితీవచబడిన చంద్రునిలిప్తలు, శూన్యాంగ రామభక్తఫలంతు=(శూన్య=౦, అంగ=౬, రామ=౩,)=౩౬౦,వీనిచేత, భక్త-భాగింపబడగానేర్పడిన, ఫలంతు-లబ్ధము, యత్-యెద్దికలదో, తస్మిన్-దానియందు, ఏకవిహీనంచేత్ - ఒకటితీవిచినయెడల, నది, బవాదికరణం - బవాదికరణసంఖ్య, భవేత్-అగును.

తా. స్ఫుటచంద్రునిలో స్ఫుటరవిని తీవచగా, (వ్యర్కేందు వగును.) ఆ రాశ్యాది వ్యర్కేందువును లిప్తలుచేసికొని, ఆలిప్తలను ౩౬౦చే భాగించగా వచ్చిన లబ్ధమందు నొకటితీవచగా మిగిలినది బవాదికరణంబగునసుట.

అవ. ఇపుడు, కరణసాధనమును మరియొకవిధంబుగ జెప్పుచున్నాడు.

శ్లో. తిథేర్ద్విగుణమేకోనం స్యాద్బవాదికమన్వహం,
వ్యర్కేందుగత్యాసంసాధ్యాః ఘటికాస్తుతిథేర్యథా. 20

టీ. ఏకోనం-ఒకటితీవచబడిన, తిథేః-తిథియొక్క, ద్విగుణం - రెట్టింపు, (అనగా గతతిథుల సంఖ్యను రెంటగుణించి అందులో నొకటి తీవచవలె ననుట,) అన్వహం-ఎల్లపుడును, బవాదికం-బవాదికరణసంఖ్య,స్యాత్-అగును. ఘటికాస్తు-ఘడియలో, తిథేర్యథా-తిథికివలెనే, వ్యర్కేందుగత్యా-రవిస్ఫుటగతి తీవచబడిన చంద్రస్ఫుటగతిచేత, సంసాధ్యాః-సాధింపదగినవి.

తా. గతతిథుల సంఖ్యను రెంటిచేత గుణించి అందులో నొకటి తీవచగా మిగిలినది బవాదికరణసంఖ్య యగును. చంద్రస్ఫుటగతిలో రవిస్ఫుటగతిని తీవిచి శేషించిన (వ్యర్కేందుగతిచేత) తిధికివలెనే కరణఘడియలను సాధించవలె ననుట.

శ్లో. అహఃప్రమాణతోన్యూనా స్తిథేర్నాడీవినాడికాః,
యదితాఏవతిధ్యర్థ నాడికాసంభవ తిహి. 31

టీ. తిథేః - తిధియొక్క, నాడీవినాడికాః - ఘడియావిఘడియలు, అహః ప్రమాణతః-అహఃప్రమాణముకంటె, న్యూనాయది-తక్కువైనపుడు, తాఏవతిధ్యర్థ నాడికాః-అతిధ్యర్ధఘటికలే, సంభవంతి-కరణఘడియలు అగుచున్నవి.

తా. తిధియొక్క ఘటికావిఘటికలు, అహఃప్రమాణముకంటె తక్కువై నపుడు, అతిధ్యర్థఘటికలే, కరణఘటికలగుననుట.

అవ. ఇపుడు, మూడుశ్లోకములచే కరణములకు చరస్థిరసంజ్ఞాస్వరూపములం జెప్పుచున్నాడు.

శ్లో. బవశ్చబాలవశ్చైతి కౌలవో తైతుల స్తతః,
గరజశ్చవణిగ్భద్ర స్సప్తైతానిచరాణివై. 22

టీ. బవశ్చ-బవయు, బాలవశ్చ-బాలవయు, కౌలవః-కౌలవయు, తైతులః-తైతులయు, తతః-అనంతరము, గరజశ్చ-గరజియు, వణిక్-వనజియు, భద్రశ్చేతి-భద్రయనెడి, సప్తైతాని-ఈయేడుకరణంబులును, చరాణి-చరసంజ్ఞగలవియగును.

శ్లో. కరణాన్యథకృష్ణేతు చతుర్దశ్యుత్తరేదళే,
శకునీదర్శపూర్వార్ధే చతుష్పాదుత్తరేదళే. 23
నాగవస్స్యాచ్ఛుక్లపక్షే కింతుఘ్నః ప్రతిపద్యతః,
స్థిరాణికరణాన్యేవం సంభవంతితిథిక్రమాత్. 24

టీ. అథ-అనంతరము, కరణాని-శేషించినవి నాలుగుకరణంబులు. అందు, కృష్ణేతు-కృష్ణపక్షంబున, చతుర్దశ్యుత్తరేదళే - చతుర్దశి ఉత్తరార్ధమందు, శకునీ-శకునికరణంబును, దర్శపూర్వార్ధే - అమావాస్యయొక్క పూర్వార్ధమందు, చతుష్పాత్-చతుష్పాత్తనెడు కరణంబును, ఉత్తరేదళే-అమావాస్యయొక్క ఉత్తరార్ధమందు, నాగవః-నాగవకరణంబును, శుక్లపక్షే-శుక్లపక్షంబున, ప్రతిపది-పాడ్యమి పూర్వభాగమందు, కింతుఘ్నః - కింతుఘ్నమనెడి కరణంబును, స్యాత్ - అగును. అతః-ఆహేతువుచేత, కరణాని-ఈనాలుగుకరణంబులును, స్థిరాణి - స్థిరసంజ్ఞగలవియగును. ఏవం-ఈప్రకారము, తిథిక్రమాత్-పైచెప్పబడిన తిథిక్రమంబున, సంభవంతి-కలుగుచున్నవి.

తా. బవ, బాలవ, కౌలవ, తైతుల, గరజి, వనజి, భద్ర, అను నీయేడుకరణంబులును, (చరములుఅనబడును.) మరియు, కృష్ణపక్షపుచతుర్దశి ఉత్తరార్ధమందు శకునియు, అమావాస్యా పూర్వార్ధమందు చతుష్పాత్తును, అమావాస్యా ఉత్తరార్ధమందు నాగవంబును, శుక్లపాడ్యమి పూర్వార్ధమందు కింతుఘ్నంబును, ఇట్లు తిథిక్రమమున వచ్చును. కనుక, ఇవినాలుగును (స్థిరములు) అనబడునునుట.

శ్లో. శుక్లాష్టమ్యాంపూర్ణిమాయాం విష్టిఃపూర్వదళేభవేత్,
దినస్యైకస్యకరణ ద్వయమేవేతిచింతయేత్. 25

టీ. శుక్లాష్టమ్యాం-శుక్లపక్షపు అష్టమియందును, పూర్ణిమాయాం-పున్నమయందును, పూర్వదళే - పూర్వార్ధమున, విష్టిః - భద్రకరణము, భవేత్-అగును. అనగా వచ్చుననుట. దినస్యైకస్య-ఒకదినమునకు, కరణద్వయమేవేతి-రెండుకరణములని, చింతయేత్-చింతింపవలెను.

తా. శుక్లపక్షపు అష్టమియందును, పున్నమయందును, పూర్వార్ధమున భద్రవాకరణమువచ్చును. ఒకదినమునకు రెండుకరణములని తెలియవలెను.

శుక్లపక్షపు తిథులయందు పూర్వార్ధ ఉత్తరార్ధములలోవచ్చెడి కరణములు.		కృష్ణపక్షపు తిథులయందు పూర్వార్ధ ఉత్తరార్ధములలోవచ్చెడి కరణములు.	
పూర్వార్ధము.	ఉత్తరార్ధము.	పూర్వార్ధము.	ఉత్తరార్ధము.
౧. కింస్తుఘ్నం	- బవ	౧. బాలవ	- కౌలవ
౨. బాలవ	- కౌలవ	౨. తైతుల	- గరజి
౩. తైతుల	- గరజి	౩. వనజి	- భద్ర
౪. వనజి	- భద్ర	౪. బవ	- బాలవ
౫. బవ	- బాలవ	౫. కౌలవ	- తైతుల
౬. కౌలవ	- తైతుల	౬. గరజి	- వనజి
౭. గరజి	- వనజి	౭. భద్ర	- బవ
౮. భద్ర	- బవ	౮. బాలవ	- కౌలవ
౯. బాలవ	- కౌలవ	౯. తైతుల	- గరజి
౧౦. తైతుల	- గరజి	౧౦. వనజి	- భద్ర
౧౧. వనజి	- భద్ర	౧౧. బవ	- బాలవ
౧౨. బవ	- బాలవ	౧౨. కౌలవ	- తైతుల
౧౩. కౌలవ	- తైతుల	౧౩. గరజి	- వనజి
౧౪. గరజి	- వనజి	౧౪. భద్ర	- శకుని
౧౫. భద్ర	- బవ	౧౫. చతుష్పాత్	- నాగవం

అవ. ఇపుడు, విషఘటికాసాధనముం జెప్పుచున్నాడు.

శ్లో. విషధ్రువఃఖఖాష్టఘ్నః శశిభుక్తిహృతఃఫలం,
నాడ్యాదికంతుపూర్వర్క్షే యోజయేద్విషనాడికాః. 26

టీ. విషధ్రువః - ఆయానక్షత్ర విషధ్రువసంఖ్య, ఖఖాష్టఘ్నః = (ఖ = ౦, ఖ = ౦, అష్ట = ౮,) = ౮౦౦చేత గుణింపబడినదై, శశిభుక్తిహృతః = శశిభుక్తి = చంద్రస్ఫుటగతిచేత, హృతః - భాగింపబడగా నేర్పడిన, ఫలం - లబ్ధమగు, నాడ్యాదికం - ఘడియావిఘడియలను, పూర్వర్క్షే - పూర్వనక్షత్రమందు, యోజయేత్ - కూడవలెను. ఇట్లుచేయ, విషనాడికాః - విషఘడియలగును.

తా. ఈక్రిందచెప్పబోయ్యెడి, ఆయానక్షత్ర విషధ్రువసంఖ్యను, ౮౦౦ చే గుణించి, చంద్రస్ఫుటగతిచే భాగించగా లబ్ధము ఘడియలగును. ఆశేషమును ౬౦ చే గుణించి మరల చంద్రస్ఫుటగతిచే భాగించగా లబ్ధము విఘడియలగును. ఈ ఘడియావిఘడియలను పూర్వనక్షత్రమందు కలపగా విషఘడియలగును. అనగా త్యాజ్యప్రారంభకాలమగుననుట.

అవ. ఇపుడు, రెండుశ్లోకములచే నక్షత్రములకు విషధృవసంఖ్యలం జెప్పు చున్నాడు.

శ్లో. దస్రాదిభక్రమత ఏవవిషధృవాస్స్యు రోవ్యేషు వేదకరశూన్య
గుణాభ్రవేదైః, వేదోర్వ రేందుకరశూన్యగుణాభ్రహస్తనేత్రా
గ్నిపుష్కరగుణాభ్రకరాహిచంద్రైః. 27

టీ. దస్రాదిభక్రమత ఏవ-అశ్వినీనక్షత్రక్రమంబుగానే, విషధృవాః - చెప్పబోయ్యెడివిషఘటికాధృవములు, స్యుః-కాగలవు. ఎట్లనిన-వ్యోమేషు వేదకరశూన్యగుణాభ్రవేదైః=(వ్యోమ=౦, ఇషు=౫,)=౫౦, (వేద=౪, కర=౨,)=౨౪, (శూన్య=౦, గుణ=౩,)=౩౦, (అభ్ర=౦, వేదైః=౪,)=౪౦, వీని చేతను, వేదోర్వరేందుకరశూన్యగుణాభ్రహస్తనేత్రాగ్నిపుష్కర గుణాభ్రకరాహిచంద్రైః=(వేద=౪, ఉర్వరా=౧,)=౧౪, (ఇందు = ౧, కర=౨,)=౨౧, (శూన్య=౦, గుణ=౩,)=౩౦, (అభ్ర = ౦, హస్త = ౨,)=౨౦, నేత్ర=౨, అగ్ని=౩,)=౩౨, (పుష్కర = ౦, గుణ=౩,)=౩౦, (అభ్ర =౦, కర=౨,)=౨౦, (అహి=౮, చంద్రైః=౧,)=౧౮, వీని చేతను,

శ్లో. చంద్రాక్షిపుష్కరకరాబ్ధిధరాబ్ధిచంద్రైః శ్శూన్యేందు వేదవసుధా
రససాయకైశ్చ, వేదాక్షిశూన్యభుజదిగ్దశనాగచంద్రైస్తర్కేం
దు వేదభుజపుష్కరవహ్నిభిశ్చ. 28

టీ. చంద్రాక్షిపుష్కరకరాబ్ధిధరాబ్ధిచంద్రైః=(చంద్ర=౧, అక్షి=౨,)=౨౧, (పుష్కర=౦, కర=౨,)=౨౦, (అబ్ధి=౪, ధరా=౧,)=౧౪, (అబ్ధి=౪, చంద్రైః=౧,)=౧౪, వీనిచేతను, శూన్యేందువేదవసుధారససాయకైశ్చ=(శూన్య=౦, ఇందు=౧,)=౧౦, (వేద=౪, వసుధా=౧,)=౧౪, (రస=౬, సాయకైశ్చ=౫,)=౫౬, వీనిచేతను, వేదాక్షిశూన్యభుజదిగ్దశనాగచంద్రైః=(వేద=౪, అక్షి=౨,=౨౪, (శూన్య=౦, భుజ=౨,)=౨౦, దిక్=౧౦, దశ=౧౦, (నాగ=౮, చంద్రైః=౧,)=౧౮, వీనిచేతను, తర్కేందువేదభుజపుష్కరవహ్నిభిశ్చ = (తర్క=౬, ఇందు=౧,) = ౧౬, (వేద=౪, భుజ=౨,)=౨౪, (పుష్కర=౦, వహ్నిభిశ్చ=౩,)=౩౦, వీని చేతను, అశ్వినీనక్షత్రక్రమముగా విషధృవంబులగు నని పూర్వశ్లోకార్థముతో నన్వయము.

తా. నక్షత్రముల విక్షధ్రువసంఖ్యలు యీక్రిందవ్రాయబడుచున్నవి.

అశ్వినికి.	౫౦	మఖకు.	౩౧	మూలకు.	౫౬
భరణికి.	౨౪	పుబ్బకు.	౨౦	పూర్వాషాఢకు.	౨౪
కృత్తికకు.	౩౦	ఉత్తరకు.	౧౭	ఉత్తరాషాఢకు.	౨౦
రోహిణికి.	౪౦	హస్తకు.	౨౧	శ్రవణముకు.	౧౦
మృగశీర్షముకు.	౧౪	చిత్తకు.	౨౦	ధనిష్ఠకు.	౧౦
ఆర్ద్రకు.	౨౧	స్వాతికి.	౧౪	శతభిషమునకు.	౧౭
పునర్వసుకు.	౩౦	విశాఖకు.	౧౪	పూర్వాభాద్రకు.	౧౬
పుష్యమికి.	౨౦	అనూరాధకు.	౧౦	ఉత్తరాభాద్రకు.	౨౪
ఆశ్రేషకు.	౩౨	జ్యేష్ఠకు.	౧౪	రేవతికి.	౩౦

ఈనక్షత్ర ధ్రువసంఖ్యలచేత పూర్వోక్తప్రకారము విషఘటికాప్రారంభ కాలమును సాధించవలెననుట.

అవ. ఇపుడు, నక్షత్రములకు అమృతధ్రువసాధనముం జెప్పుచున్నాడు.

శ్లో. అశ్వినీవిషధ్రువోఽష్టహీనతోఽమృతధ్రువ స్స్యాద్విధేర్ధ్రువస్తు
సర్వదార్కసంయుతో భవేత్, అసు రేర్కశోధితేఖిలేషు శేషభే
షుతై సంభవంతివేదబాహుసంయుతేషుతద్ధ్రువాః. ౨౯

టీ. అశ్వినీవిషధ్రువః-అశ్వినీవిషధ్రువము, అష్టహీనతః-౮ చే తగ్గినదగుచు, అమృతధ్రువః - అమృతధ్రువము, స్యాత్ - అగును. విధేర్ధ్రువః - రోహిణీవిష ధ్రువము, సర్వదా - ఎల్లప్పుడును, అర్కసంయుతః - ౧౨ తో చేరినదై, భవేత్ - అమృతధ్రువంబగును. అర్కశోధితే-౧౨ ను తివచబడిన, అసురే - మూలానక్షత్ర విషధ్రువము, అమృతధ్రువంబగును. అఖిలేషు - సకలములైన, శేషభేషు - మిగిలిన నక్షత్రవిషధ్రువంబులు, వేదబాహుసంయుతేషు =(వేద = ౪, బాహు = ౨,) = ౨౪ తో, సంయుతేషు-కలియుచు, తద్ధ్రువాః - అమృతధ్రువంబులు, సంభవంతి- అగుచున్నవి.

తా. అశ్వినీవిషధ్రువములో ౮ తివచగా, దాని అమృతధ్రువం బగును. రోహిణీవిషధ్రువములో ౧౨ చేర్చగా, దాని అమృతధ్రువంబగును. మూలానక్షత్రవిష ధ్రువములో ౧౨ తివచగా, దాని అమృతధ్రువంబగును. మిగిలిన నక్షత్ర విషధ్రువంబులు ౨౪ తో ప్రత్యేకముగ గూడినవై, వానివాని అమృతధ్రువంబులగుననుట.

అవ. ఇపుడు, అమృతధ్రువములచే అమృతాదులం దెచ్చు క్రమముం జెప్పుచున్నాడు.

శ్లో. ఋక్షాద్యంతఘటీమానం నక్షత్రధ్రువతాడితం,
షష్ట్యాప్తంపూర్వనక్షత్రే సంయోగాదమృతాదయః. ౩౦

టీ. ఋక్షాద్యంతఘటీమానం - నక్షత్రాద్యంతఘటికాప్రమాణము, నక్షత్రధ్రువతాడితం-ఆయానక్షత్రధ్రువముచేగుణింపబడుచు, షష్ట్యాప్తం-౬౦చే భాగింపబడగా నేర్పడిన లబ్ధఘడియావిఘడియలను, పూర్వనక్షత్రే - పూర్వనక్షత్రమందు, సంయోగాత్-కలుపుటవలన, అమృతాదయః-అమృతాదిఘడియలగును.

తా. ఆయా నక్షత్ర ఆద్యంతఘడియలను, ఆయా నక్షత్ర అమృతధ్రువములచే గుణించి ౬౦ చే భాగించిన లబ్ధము ఘడియలును, శేషము విఘడియలు నగును. ఈలబ్ధఘడియావిఘడియలను, పూర్వనక్షత్ర ఘడియలయందు జేర్పగా, అమృతాది ఘడియలగునునుట.

అవ. ఇపుడు, రెండుశ్లోకములచే, త్యాజ్యపరిమాణ శేషత్యాజ్యములం జెప్పుచున్నాడు.

శ్లో. నక్షత్రాద్యంతతిథ్యంశం త్యాజ్యమానంభవేదిదం,
రాత్రిత్యాజ్యఘటీయుక్తం రాత్రిమానాధికంయది. 31

టీ. నక్షత్రాద్యంతతిథ్యంశం = నక్షత్రాద్యంత - నక్షత్రాద్యంతఘడియలయొక్క, తిథ్యంశం-౧౫ వ భాగము, త్యాజ్యమానం - త్యాజ్యకాలప్రమాణము, భవేత్-అగును. ఇదం-ఇది, రాత్రిత్యాజ్యఘటీయుక్తం-రాత్రికాలత్యాజ్యప్రారంభఘటికాయుక్తమైనదగుచు, రాత్రిమానాధికంయది = రాత్రిమాన-రాత్రిప్రమాణముకంటె, అధికంయది-అధికమైనయెడల,

శ్లో. తన్మానేనవిహీనంతచ్ఛేషత్యాజ్యమితీరితం,
త్యాజ్యకాలేసమస్తాని శుభకర్మాణివర్జయేత్. 32

టీ. తత్-అది, తన్మానేన - రాత్రిప్రమాణముచేత, విహీనం - తగ్గినదగుచు, శేషత్యాజ్యమితి-శేషత్యాజ్యమని, ఈరితం-చెప్పబడును. త్యాజ్యకాలే-వర్జకాలమందు, సమస్తాని-సమస్తములైన, శుభకర్మాణి - శుభకర్మములను, వర్జయేత్-విడువవలెను. అనగా చేయకూడ దనుట.

తా. నక్షత్ర ఆద్యంతఘడియలయొక్క ౧౫ వ భాగము త్యాజ్యకాలప్రమాణమగును. ఆత్యాజ్యపరిమాణము, రాత్రికాలత్యాజ్యప్రారంభఘటికాయుక్తమైనదగుచు, రాత్రికాలప్రమాణముకంటె అధికమైనయెడల, నపుడు, దానిలో రాత్రికాలప్రమాణముం దివచగా మిగిలిన ఘడియావిఘడియలు శేషత్యాజ్యఘడియలగును. త్యాజ్యకాలమందు, యేశుభకర్మముం జేయవగదనుట.

అవ. ఇపుడు, పూర్వోక్తతిథినక్షత్రముల ఏష్యఘటికలం దెచ్చెడి విధముం జెప్పుచున్నాడు.

శ్లో. ఇతరర్క్షస్తిథినక్షత్ర పరిమాణకలాహతః,
తయోర్గత్యావిభక్తశ్చే దేష్యనాడీవినాడికాః. 33

టీ. తిథినక్షత్రపరిమాణకలాహతః = తిథినక్షత్రపరిమాణకలా - తిథినక్షత్రములయొక్క ప్రమాణలిప్తలచేత, హతః - గుణింపబడిన, ఖతర్కైః = (ఖ = ౦, తర్కైః = ౬,) = ౬౦, చే, అనగా, (౬౦ చే గుణింపబడిన తిథినక్షత్రప్రమాణలిప్తలనుట,) తయోః - ఆతిథినక్షత్రసంబంధములైన, వ్యర్కేందుచంద్రులయొక్క, గత్యా-గతిచేత, విభక్తశ్చేత్ - భాగింపబడినయెడల ఆలబ్ధము, ఏష్యనాడీవినాడికాః-ఏష్యఘడియావిఘడియలగును.

తా. తిథినక్షత్ర పరిమాణ లిప్తలను ౬౦ చే గుణించి, వానిసంబంధము లగు వ్యర్కేందు చంద్రగతులచేభాగించ గా లబ్ధము ఏష్యఘడియావిఘడియలగుననుట. ఈవిషయమై పూర్వము తిథినక్షత్రములను సాధించునపుడే విశదముగా వ్రాసియున్నారము.

అవ. ఇపుడు, రవ్యాదిగ్రహములకు నక్షత్రపాదప్రవేశ ఘడియలం దెచ్చెడి క్రమమును రెండుశ్లోకములచే జెప్పుచున్నాడు.

శ్లో. గ్రహస్యలిప్తాఃఖఖనాగభక్తాః ఫలంగతర్క్షాణ్యథ శేషలిప్తాః, ఖ
శూన్య నాగైర్ద్విశతైశ్చతుశ్శతై శ్శూన్యాభ్రతర్కైర్యదిసమ్మి
తాస్తా. 34

టీ. గ్రహస్య-గ్రహముయొక్క, లిప్తాః-లిప్తలు,ఖఖనాగభక్తాః = (ఖ = ౦, ఖ = ౦, నాగ = ౮,) = ౮౦౦, వీనిచేత, భక్తాః-భాగింపబడగా నేర్పడిన, ఫలం-లబ్ధము, గతర్క్షాణి-గతనక్షత్రములగును. అథ-తదనంతరము, శేషలిప్తాః-మిగిలిన లిప్తలు, ఖశూన్యనాగైః = (ఖ = ౦, శూన్య = ౦, నాగైః = ౮,) ౮౦౦ తోడను, ద్విశతైః - ౨౦౦ తోడను, చతుశ్శతైః - ౪౦౦ తోడను, శూన్యాభ్రతర్కైః = (శూన్య = ౦, అభ్ర = ౦, తర్కైః = ౬,) = ౬౦౦ తోడను, సమ్మితాయది - పరిమితిగలవియైనయెడల, తాః-అవి.

శ్లో. ఆద్యద్వితీయాదిపదానిదద్యు ర్గతైష్యలిప్తాఃఖరసైశ్చనిఘ్నాః,
గ్రహస్యభుక్త్యావిహృతాస్తుతాస్స్యు ర్నాడ్యోవినాడ్యశ్చగతై
ష్యభేదాత్. 35

టీ. ఆద్యద్వితీయాదిపదాని-ప్రథమద్వితీయాదిపాదములను, దద్యుః-ఇచ్చుచున్నవి. ఇట్లుచేయగా, గతైష్యలిప్తాః = గత-తరుగవగునట్టియు, ఏష్య - మిగిలినట్టియు, లిప్తాః-లిప్తలు, ఖరసైః = (ఖ = ౦, రసైః = ౬,) = ౬౦ చేత, నిఘ్నాః-గుణింపబడినవగుచు, తాః-అవి, గ్రహస్య-గ్రహముయొక్క, భుక్త్యా - స్ఫుటగతిచేత, విహృతాస్తు-భాగింపబడగా నేర్పడిన లబ్ధము, నాడ్యః - ఘడియలును, వినాడ్యశ్చ-విఘడియలును, గతైష్యభేదాత్-గతఏష్యభేదమువల్ల, స్యుః-కాగలవు.

తా. ఇష్టకాలగ్రహమును లిప్తలు చేసికొని, ౮౦౦ చే భాగించగా, ఆలబ్ధమువల్ల, ఆగ్రహము అశ్విన్యాదిగా అన్నినక్షత్రములు గతించినదని తెలియవలెను. శేషించిన లిప్తలవల్ల ౨౦౦ లిప్తలకు ఒకనక్షత్రపాదమువంతున గణించగా యెన్నియగునో, అన్నినక్షత్రపాదములను, ఏష్యనక్షత్రమందు ఆగ్రహము గతించిన దని తెలియవలెను. ఇట్లు నక్షత్రపాదముల నిర్ణయించుటకు, తక్కువైన లిప్తలను, ౬౦ చే గుణించి, ఆగ్రహస్ఫుటగతిచే భాగించి ఘడియావిఘడియలను సాధించుకొని, ఆ ఘడియావిఘడియలను, ఇష్టకాలములో కలపగా యెంతకాలమగునో, అంతకాలమునకు ఆగ్రహము వర్తమాననక్షత్ర ఏష్యపాదప్రవేశమగునని తెలియవలెను. మరియు, నక్షత్రపాదనిర్ణయము చేయగా మిగిలిన లిప్తలను, ౬౦ చే గుణించి ఆగ్రహస్ఫుటగతిచే భాగించగా యెన్నిఘడియావిఘడియలగునో, ఆఘడియావిఘడియలను, ఇష్టకాలములో తివచగా మిగిలినకాలము, ఆగ్రహముయొక్క వర్తమాన నక్షత్రపాద ప్రవేశకాలమగునని యభిప్రాయము.

శ్లో. తిధినక్షత్రయోగానాం గణితాగతనాడికాః,
దినార్ధేవియుతాశ్చైతాః యుతాస్స్యుర్గతగమ్యతః. 36

టీ. తిధినక్షత్రయోగానాం - తిధినక్షత్రయోగములయొక్క, గణితాగతనాడికాః-గణితమువల్లవచ్చినఘడియలు, దినార్ధే - అహరర్ధమునందు, గతగమ్యతః- గతఏష్యములంబట్టి, వియుతాః-తివచబడగాను,యుతాః-కూర్చగాను, ఏతాస్స్యుః- తిధినక్షత్రయోగఘడియలగును.

తా. గణితమువల్ల వచ్చిన, తిధినక్షత్ర యోగ ఘడియలను, గతఏష్యముల ప్రకారము దినార్ధములో, సంస్కరించగా ఆదినమందు తిధినక్షత్రయోగఘడియలగు ననుట. ఈవిషయమై పూర్వము తిధినక్షత్రసాధనమందు విశదముగా వ్రాసియున్నాము.

అవ. ఇపుడు, వక్రగ్రహములకు నక్షత్రపాదప్రవేశముం జేయువిధంబు జెప్పుచున్నాడు.

శ్లో. కుజాదిపంచగ్రహ వక్రకాలే పూర్వక్రమాద్వ్యత్యయతోంఘ్రయస్స్యుః, యతోవియద్వ్యోమగజైశ్చతుర్థశ్శతద్వయేనప్రథమోహిపాదః. 37

టీ. కుజాదిపంచగ్రహవక్రకాలే - కుజాదిపంచగ్రహవక్రసమయమందు, పూర్వక్రమాత్ - ముందుచెప్పిన క్రమముకంటె, వ్యత్యయతః - విపరీతముగాను, అంఘ్రయః-నక్షత్రపాదములు, స్యుః-అగుచున్నవి. యతః-ఏకారణమున, వియద్వ్యోమగజైః=(వియత్ =౦, వ్యోమ=౦, గజైః=౮,)=౮౦౦ లిప్తలచేత, చతుర్థః-నాలగవపాదంబును, శతద్వయేన-౨౦౦ లిప్తలచేత, ప్రథమః-మొదటిదగు, పాదః-పాదంబును.

శ్లో. ద్వితీయపాదస్తు చతుశ్శతేన తృతీయపాదో వియదభ్రతర్కైః,
భవేత్ప్రవేశస్యతతోగతైష్య నాడ్యోదినార్ధేపివిలోమసంస్కృ
తాః. 38

టీ. చతుశ్శతేన-౪౦౦ లిప్తలచేత, ద్వితీయపాదః-రెండవపాదంబును, వియదభ్రతర్కైః =(వియత్ =౦, అభ్ర =౦, తర్కైః =౬,) =౬౦౦ లిప్తలచేత, తృతీయపాదః-మూడవపాదంబును, ప్రవేశస్య-పాదప్రవేశమునకు, భవేత్ - అగును, తతః-ఆకారణమున, గతైష్యనాడ్యోపి-గతఏష్యగడియలును, దినార్ధే-అహరర్ధమందు, విలోమసంస్కృతాః-వ్యత్యయముగ సంస్కరింపదగినది.

తా. గ్రహము వక్రించినపుడు అపసవ్యగతిగలది. గనుక, నాల్గవపాదమునుండి మూడవపాదమునకును, మూడవపాదమునుండి రెండవపాదమునకు నిట్లువచ్చుచుండును. ఆహేతువున ౮౦౦ లిప్తలచేత నాల్గవపాదప్రవేశంబును ౬౦౦ లిప్తలచేత మూడవపాదప్రవేశంబును, ౪౦౦ లిప్తలచేత రెండవపాదప్రవేశంబును, ౨౦౦ లిప్తలచేత ప్రథమపాదప్రవేశంబును కాగలదో, ఆహేతువున ౩౪-౩౫ శ్లోకములయందు చెప్పినప్రకారము పాదప్రవేశమునకు గత ఏష్యఘడియలను సాధించుకొని వ్యత్యయముగ దినార్ధములో సంస్కరించగా పాదప్రవేశకాలమగునని తెలియవలెననుట.

అవ. ఇపుడు, సూర్యునకు షడశీతిముఖములం దెలిపెడి భాగములను రెండు శ్లోకములచే జెప్పుచున్నాడు.

శ్లో. స్ఫుటార్కేద్విస్వభావేషు రాశిష్వేవప్రవేశతః,
షడశీతిముఖై ర్వ్యోమ్ని జ్యోతిశ్చక్రేవిరాజతే. 39

టీ. స్ఫుటార్కః - స్ఫుటరవి, ద్విస్వభావేషు - ద్విస్వభావములైన, రాశిష్వేవ-రాసులయందే, ప్రవేశతః-ప్రవేశించుటవలన, షడశీతిముఖైః - షడశీతిముఖములచేత, వ్యోమ్ని-ఆకాశమున, జ్యోతిశ్చక్రే - జ్యోతిశ్చక్రమందు, విరాజతే-ప్రకాశింపుచున్నాడు.

తా. స్ఫుటసూర్యుడు ద్విస్వభావరాసులగు, మిథున కన్యా ధనుర్మీనములయందు ప్రవేశించి, చెప్పబొయ్యెడి భాగములయందుండి జ్యోతిశ్చక్రమున షడశీతిముఖములచేత ప్రకాశింపుచున్నాడనుట.

శ్లో. గజేభై ర్వేదభూపాలై రంశైస్త ర్కాంగబాహుభిః,
కరబాణాగ్నిభిశ్చార్క షడశీతిముఖాంగతః. 40

టీ. గజేభైః =(గజ =౮, ఇభైః =౮,) =౮౮, అంశైః - భాగలచేతను, వేదభూపాలైః =(వేద =౪, భూపాలైః =౧౬) =౧౬౪ భాగలచేతను, తర్కాంగ

భాహుభిః=(తర్క=౬, అంగ=౬, బాహుభిః=౨,)=౨౬౬ భాగలచేతను, కరబాణాగ్నిభిః=కర=౨, బాణ=౫, అగ్నిభిః=౩,)=౩౫౨భాగలచేతను, అర్కః-సూర్యుడు, షడశీతిముఖం-షడశీతిముఖత్వమును, గతః-పొందుచున్నాడు.

తా. సూర్యుడు మిథునరాశియందు, ౨౨వ భాగయందున్నపుడును, కన్యారాశియందు ౧౮ వ భాగయం దున్నపుడును, ధనూరాశియందు ౨౬ వ భాగయం దున్నపుడును, మీనరాశియందు ౨౨ వ భాగయం దున్నపుడును, షడశీతిముఖత్వముంబొందుచున్నాడనుట.

అవ. ఇపుడు, మేషాది అయననిర్ణయముం జెప్పుచున్నాడు.

శ్లో. అయనాంశయుతస్సూర్య స్స్వరాశ్యంశకలాదిభిః,
కరోత్యజాదిరాశీనా మయనానిగతైష్యతః. 41

టీ. స్వరాశ్యంశకలాదిభిః=స్వ-తనయొక్క, రాశ్యంశకలాదిభిః - రాశి భాగలిప్తావిలిప్తలచేత, అయనాంశయుతః-అయనాంశములతోగూడిన, సూర్యః - స్ఫుటసూర్యుడు, అజాదిరాశీనాం - మేషాదిరాసులయొక్క, అయనాని, అయన ప్రవేశములను, గతైష్యతః-గతఏష్యములంబట్టి, కరోతి-చేయుచున్నాడు, అనగా పొందుచున్నాడనుట.

తా. స్ఫుటసూర్యుడు తనరాశిభాగలిప్తావిలిప్తలచేత, అయనాంశములలో జేరినవాడై, మేషాదిరాసులయొక్క అయనప్రవేశములను గతఏష్యములవల్లపొందుచున్నాడనుట.

శ్లో. స్ఫుటసూర్యేణసామ్యత్వం షడశీతిముఖస్యహి,
సాయనార్కేణసామ్యత్వమయనానాంవిచింతయేత్. 42

టీ. షడశీతిముఖస్య - షడశీతిముఖత్వమునకు, స్ఫుటసూర్యేణ - స్ఫుటసూర్యునితోటి, సామ్యత్వం-సమత్వంబును, అయనానాం - మేషాది అయనప్రవేశములకు, సాయనార్కేణ-సాయనరవితోటి, సామ్యత్వం-సమత్వంబునున్నూ, విచింతయేత్-చింతించవలెను.

తా. స్ఫుటసూర్యుని భాగలవల్ల షడశీతిముఖత్వంబునున్నూ, సాయనరవివల్ల మేషాది అయనములనున్నూ చింతించవలెననుట.

అవ. ఇపుడు, రెండుశ్లోకములచే, అగస్త్యాస్తమయోదయ భాగములం జెప్పుచున్నాడు.

శ్లో. అగస్త్యస్తమయంప్రాహు స్సప్తశైలై ర్మనీషిణః,
ఉదయంగిరినందైశ్చ స్ఫుటసూర్యసమాంశకైః. 43

టీ. మనీషిణః - విద్వాంసులు, స్ఫుటసూర్యసమాంశకైః=స్ఫుటసూర్య-స్ఫుటరవియొక్క, సమాంశకైః - సమభాగములగు, సప్తశైలైః=(సప్త = ౭, శైలైః=౭,)=౭౭ చేతను, అగస్త్యాస్తమయం-అగస్త్యాస్తమయమును, ప్రాహుః-చెప్పుదురు, గిరినందైశ్చ=(గిరి=౭, నందైశ్చ=౯,)=౯౭ చేతను, ఉదయం - ఉదయమును, (ప్రాహుః) చెప్పుదురు.

తా. స్ఫుటసూర్యునియొక్క ౨౨ భాగలచేత అగస్త్యాస్తమయమనియు, ౯౨ భాగలచేత అగస్త్యోదయమనియు విద్వాంసులు చెప్పుచున్నారనుట.

శ్లో. స్వదేశాత్ప్రభాష్టఘ్నా హీనయుక్తాతదంశకైః,

అగస్త్యాస్తమయాంశాస్స్యు ర్యుదయాంశాస్స్వదేశజాః. 44

టీ. అష్టఘ్నా-౮ చే గుణింపబడిన, స్వదేశాత్ప్రభా-స్వదేశవిషువచ్ఛాయ, తదంశకైః-ఆఅగస్త్యాస్తమయోదయభాగలచే, హీనయుక్తా=హీన-తగ్గినదియు, యుక్తా-కూడినదియు నగుచుండ, స్వదేశజాః - స్వదేశీయములైన, అగస్త్యాస్తమయాంశాః-అగస్త్యాస్తమయాంశములును, ఉదయాంశాః - ఉదయాంశములును, స్యుః-కాగలవు.

తా. స్వదేశ విషువచ్ఛాయాంగుళ వియంగుళములను లిప్తావిలిప్తలనుగా భావించుకొని, ౮ చే గుణించిన దానిని, అగస్త్యాస్తమయభాగములగు ౨౨ లో తీవచవలెననియు, ఉదయభాగలగు ౯౨ లో కలపవలెననియు, ఇట్లుచేయగా స్వదేశాస్తమయోదయభాగలగుననియు, నభిప్రాయము.

అవ. ఇపుడు, రాశ్యాత్మకగ్రహములను నక్షత్రాత్మకములుగాను, నక్షత్రాత్మకగ్రహములను రాశ్యాత్మకములుగాను చేయుటను మూడుశ్లోకములచే చెప్పుచున్నాడు.

శ్లో. భాగీకృతగ్రహాస్త్రిఘ్నాః ఖవేదైర్భాజితఃఫలం,

నక్షత్రనాడికారూపం స్యాత్తదేవహి ఖేచరః. 45

టీ. భాగీకృతగ్రహాః - భాగరూపముగాజేయబడినగ్రహము, త్రిఘ్నాః-3 చే గుణింపబడినదై, ఖవేదైః =(ఖ=౦, వేదైః=౪,)=౪౦ చేత, భాజితః-భాగింపబడగానేర్పడిన, ఫలం-లబ్ధము, నక్షత్రనాడికారూపం - నక్షత్రఘటికారూపముగాగల, ఖేచరః-గ్రహము, తదేవ-ఆలబ్ధమే, స్యాత్-అగును.

తా. స్ఫుటగ్రహరాసులను 30 చే గుణించి క్రిందిభాగలం గలుపుకొని, ఆ భాగలిప్తావిలిప్తలను 3 చే గుణించి ౪౦ చే భాగించగా (౬౦ ఘడియలప్రమాణమైన)=నక్షత్రనాడికారూపముగల గ్రహమగుననుట.

శ్లో. యద్వారాశ్యాదిఖేటస్య లిప్తాఃఖఖగజైర్హృతాః,

ఫలంతారాత్మకఃఖేటో భవేదితివినిశ్చితః. 46

టీ. యద్వా-మరియొకపక్షంబున, రాశ్యాదిఖేటస్య-రాశ్యాదిస్ఫుటగ్రహముయొక్క, లిప్తాః - లిప్తలు, ఖఖగజైః=(ఖ=౦, ఖ=౦, గజైః=౮,)=౮౦౦ చేత, హృతాః-భాగింపబడగానేర్పడిన, ఫలం-లబ్ధము, తారాత్మకఃఖేటః - నక్షత్రస్వరూపముగలగ్రహము, భవేదితి-అగునని, వినిశ్చితః-నిశ్చయింపబడెను.

తా. మరియొకపక్షంబున, రాశ్యాదిస్ఫుటగ్రహమును లిప్తలుచేసికొని, ౮౦౦ చే భాగించగా వచ్చిన లబ్ధము, పూర్వశ్లోకోక్త ప్రకారము నక్షత్ర నాడికారూపగ్రహమగుననుట.

శ్లో. నక్షత్రాత్మకఖేటస్య నాడికాఃకరతాడితాః,
నవభక్తాఃఫలంభాగ పూర్వకోఖేచరోభవేత్. 47

టీ. నక్షత్రాత్మకఖేటస్య - నక్షత్రరూపగ్రహముయొక్క, నాడికాః-ఘడియలు, కరతాడితాః-౨ చే గుణింపబడినవై, నవభక్తాః-౯చే భాగింపబడుచుండగా నేర్పడిన, ఫలం-లబ్ధము, భాగపూర్వకః-భాగపూర్వకమైన, ఖేచరః - గ్రహము, భవేత్-అగును.

తా. పూర్వోక్తమగు (౬౦ ఘడియలప్రమాణముగల) నక్షత్రాత్మకగ్రహము యొక్క-ఘడియలను, ౨ చే గుణించి ౯ చే భాగించగా లబ్ధము, భాగలగును, ఆ శేషమువల్ల లిప్తావిలిప్తలను సాధించుకొనవలెననుట.

అవ. ఇపుడు, తిథినిర్ణయముం జెప్పుచున్నాడు.

శ్లో. అహ్నోఽష్టాంశంద్విధావేద నిఘ్నాత్పూర్వతిథింత్యజేత్,
త్రిఘ్నంపరతిథేశ్శోధ్య మధికంయత్రసాతిథిః. 48

టీ. అహ్నః-అహఃప్రమాణముయొక్క, అష్టాంశం-ఐదవభాగమును, ద్విధా-రెండువిధములుగాబెట్టి, అందుమొదటిప్రతి, వేదనిఘ్నాత్-౪ చే గుణింపబడిన ఘడియాదిరూపమువల్ల, పూర్వతిథిం - పూర్వతిథిఘడియలను, త్యజేత్ - తివచవలెను. రెండవప్రతి, త్రిఘ్నం- ౩ చే గుణింపబడినదై, పరతిథేః-మరుదినము దుదయమున నుండు తిథిఘడియారూపమువల్ల, శోధ్యం-తివచదగినదగును. ఇట్లుచేయగా యత్ర-ఎక్కడ, అధికం-శేషమధికమో, సా-అది, తిథిః-పరతిథియగును.

తా. అహఃప్రమాణఘడియలను ౫ చే భాగించి, వచ్చిన లబ్ధమును, రెండు ప్రతులుపెట్టి, అందుమొదటిప్రతిని ౪ చే గుణించి, దానిలో, పూర్వతిథిఘడియలను తివిచి ఆశేషము నెరుంగవలెను. మరియు, రెండవప్రతిని ౩ చే గుణించి, దానిని, మరుదినము దుదయమున నుండు, తిథిఘడియలలోతివిచి, ఆశేషము నెరుంగవలెను. ఈద్వివిధశేషములలో అధికం బేదినము దుండునో, ఆదినమందు పరతిథి యని యెరుంగవలె ననుట.

ఇతి శ్రీబాలాదిత్యసూనుసూర్యవిరచితే గణకానందే
సూర్యచంద్రస్ఫుటాధ్యాయోద్వితీయః.

గద్య * ఇది శ్రీపరమేశ్వర గురుచరణలబ్ధ విద్యావిరాజిత
కాశ్యపసగోత్రపవిత్ర మంత్రి లక్ష్మణామాత్యపుత్ర లక్ష్మీనారాయణామాత్య
ప్రణీతంబైన టీకాతాత్పర్యసహిత గణకానందము
రవిచంద్రస్ఫుటాధ్యాయము సంపూర్ణము.

శ్రీరస్తు.

కుజాదిపంచగ్రహస్ఫుటాధ్యాయము.

సూర్యప్రార్థన.

శ్లో. ఆదిత్యమమరస్తుత్యం నిత్యోదయమనామయం,
సత్యజ్ఞానానందమయం ప్రత్యహం ప్రణమామ్యహం. 1

అవ. ఇపుడు, కుజాదిపంచగ్రహములను స్ఫుటముజేయదలచి, అందు శీఘ్రోచ్చగ్రహసంజ్ఞలను సాధింపుచున్నాడు.

శ్లో. కుజజీవశనీనాంతు రవిశ్శీఘ్రోచ్చనామకః,
జ్ఞశుక్రయోర్గ్రహస్సూర్యః భవేత్తౌశీఘ్రనామకౌ. 1

టీ. రవిః-మధ్యసూర్యుడు, కుజజీవశనీనాం - కుజగురుశనులకు, శీఘ్రోచ్చనామకః - శీఘ్రోచ్చమనెడు పేరుగలవాడగును. జ్ఞశుక్రయోః - బుధశుక్రులకు, సూర్యః - ఆమధ్యసూర్యుడే, గ్రహః-గ్రహంబు, భవేత్ - అగును. తౌ-ఆబుధశుక్రులు, శీఘ్రనామకౌ-శీఘ్రోచ్చమనెడు పేరుగలవారలగుదురు.

తా. కుజగురుశనులనెడి గ్రహములయొక్క, స్ఫుటమందు, భుజాఫలభాగసంస్కారకృత మధ్యసూర్యుండు శీఘ్రోచ్చముగానగును. బుధశుక్రులకు, స్ఫుటమందు, ఆభుజాఫలభాగసంస్కారకృతమధ్యసూర్యుడే, గ్రహముగానగుననియు, ఆబుధశుక్రులు తమస్ఫుటమందు శీఘ్రోచ్చములుగానగుదురనియు, నభిప్రాయము.

అవ. ఇపుడు, శీఘ్రకేంద్రమును, తద్ద్వారా, భుజసాధనమును, తద్ద్వారా, శీఘ్రపదకసాధనముం జెప్పుచున్నాడు.

శ్లో. గ్రహోనశీఘ్రంచలకేంద్రనామకం షడ్భాధికం చక్రవిశోధితం తత్, శీఘ్రేభుజస్స్యాద్భుజభాగసంఖ్యయా భవత్యజస్రంపదకం గ్రహస్య. 2

టీ. గ్రహోనశీఘ్రం-గ్రహముతీవచబడిన శీఘ్రోచ్చము, చలకేంద్రనామకం-శీఘ్రకేంద్రమనెడు పేరుగలదియగును, తత్ - ఆశీఘ్రకేంద్రము, షడ్భాధికం-ఆరురాసులకంటెనధికమైనయెడల, చక్రవిశోధితం =(చక్ర-౧౨) ద్వాదశసంఖ్యాకమువల్ల, విశోధితం - తీవచబడుచుండగామిగిలినది, శీఘ్రే - శీఘ్రసంస్కారమందు, భుజః-భుజము, స్యాత్ - అగును. భుజభాగసంఖ్యయా - ఆభుజభాగసంఖ్యచేత,

గ్రహస్య-ఆయాగ్రహముయొక్క, పదకం-శీఘ్రపదకము, అజస్రం - ఎల్లప్పుడును, భవతి-అగుచున్నది.

తా. శీఘ్రోచ్చయందు భుజాఫలభాగసంస్కారకృతమధ్యగ్రహమును తీవ చగా, మిగిలినది శీఘ్రకేంద్రమనబడును. ఆశీఘ్రకేంద్రము (౬) = ఆరురాసుల లోగా నున్నయెడల. అదియేభుజయగును. మరియు, ఆశీఘ్రకేంద్రము ఆరురాసుల కంటె నధికమైనయెడల, ఆకేంద్రమును (౧౨) పదిరెండురాసులలో తీవచగా మిగి లిన రాశ్యాత్మకము, భుజయగును. ఇట్లు శీఘ్రభుజను సాధించుకొని, ఆభుజరాసు లను 30 చే గుణించి, క్రిందిభాగలు కలపగా శీఘ్రసంస్కారమందు ఆయా గ్రహముయొక్క, పదకసంఖ్యయగునునట.

అవ. ఇపుడు, రెండుశ్లోకములచే, శీఘ్రసంస్కార భుజాఫలసాధనముం జెప్పుచున్నాడు.

శ్లో. పదకాంతరసంక్షుణ్ణాం లిప్తాద్యంషష్టిహృత్ఫలం,
వర్ధమానపదేయోజ్యం క్షీయమాణేవియోగతః, 3

టీ. లిప్తాద్యం-భుజయందుండులిప్తావిలిప్తలు,పదకాంతరసంక్షుణ్ణం-ఆయా శీఘ్రపదకాంతర లిప్తావిలిప్తలచే చతుష్త్రితిన్యాయముగా గుణింపబడుచు, షష్టి హృత్ఫలం — షష్టి-౬౦ చేత, హృత్-భాగించగా నేర్పడిన, ఫలం - లబ్ధమగులిప్తా విలిప్తలను, వర్ధమానపదే - వృద్ధిబొందుచున్న శీఘ్రపదక లిప్తావిలిప్తలయందు, యోజ్యం-కూర్పదగినది. క్షీయమాణే - క్షయింపుచున్నపదకలిప్తలయందు, వియో గతః-తీవుచుటవలన మిగిలినలిప్తావిలిప్తలు,

శ్లో. భుజాఫలంభవత్యేవ శీఘ్రకర్మణిసర్వదా,
ధనర్ణంతత్ఫలంకార్యం కేంద్రేమేషతులాదిగే. 4

టీ. శీఘ్రకర్మణి-శీఘ్రసంస్కారమందు, సర్వదా - ఈగ్రంథమం దెల్లపు డును, భుజాఫలం-భుజాఫలము, భవత్యేవ-అగుచున్నదేను. కేంద్రే - కేంద్రము, మేషతులాదిగే-మేషాదితులాదులం బొందుచుండగా, తత్ఫలం - ఆభుజాఫలమును, ధనర్ణం-ధనఋణసంజ్ఞారూపముగలదానినిగా, కార్యం-చేయదగినదియగును.

తా. ఆశీఘ్రభుజరాశ్యాదికమందుండు, లిప్తావిలిప్తలను, ఆయాశీఘ్రపద కాంతరలిప్తావిలిప్తలచేత, చతుష్త్రితిన్యాయముగా గుణించి ౬౦ చే భాగించగా, లబ్ధమగు లిప్తావిలిప్తలను, వృద్ధిబొందుచున్న శీఘ్రపదక లిప్తలయందు కలపవలెను. మరియు, క్షయింపుచున్న శీఘ్రపదకలిప్తలయందు తీవచవలెను. యిట్లుచేయగా ఆ గ్రహభుజాఫలమగును. ఆభుజాఫలమును, మేషాదికేంద్రమైనయెడల, మధ్యగ్రహ

ములో ధనసంజ్ఞగలదియగుననియు, తులాదికేంద్రమైనయెడల మధ్యగ్రహములో ఋణసంజ్ఞగలదియగుననియు నభిప్రాయము.

అవ. ఇపుడు, కుజాదిగ్రహస్ఫుటకర్మయందు, సంస్కారక్రమముం జెప్పుచున్నాడు.

శ్లో. శైఘ్రంమాందంపునర్మాందంశైఘ్రంచేతిచతుర్విధం,
కర్తవ్యంహికుజాదీనాం స్ఫుటత్వేకర్మసూరిభిః. 5

టీ. కుజాదీనాం - కుజాదిపంచగ్రహములయొక్క, స్ఫుటత్వే - స్ఫుటభావమందు, శైఘ్రం-శీఘ్రసంస్కారంబును, మాందం-మందసంస్కారంబును, పునః - మరల, (ఇట్లు చెప్పుటచేత చెప్పబోయ్యెడి మందసంస్కారఫలమును మధ్యగ్రహములో సంస్కరించుటను సూచింపుచున్నది.) మాందం - మందసంస్కారంబును, శైఘ్రంచ-శీఘ్రసంస్కారంబును, ఇతి-ఈక్రమమున, చతుర్విధం - చతుర్విధమైన, కర్మ-సంస్కారవర్గము, సూరిభిః-విద్వాంసులచేత, కర్తవ్యం-చేయదగినది.

తా. కుజాదిపంచగ్రహములకు, స్ఫుటభావమందు, (౧) శీఘ్రసంస్కారంబును, (౨) మందసంస్కారంబును, (3) మరల, మందసంస్కారంబును, (ఈ సంస్కారఫలమును మధ్యగ్రహములో సంస్కరించవలెను.) (౪) శీఘ్రసంస్కారంబును, ఇట్లు క్రమముగా నాలుగుసంస్కారములు చేయదగిన వనుట.

అవ. ఇపుడు, పైచెప్పిన నాలుగుసంస్కారములయందు, ఫలసంస్కారక్రమముం జెప్పుచున్నాడు.

శ్లో. శైఘ్రంఫలార్ధంప్రథమం తతోమందార్ధమేవచ,
పశ్చాన్మందఫలంసర్వం తద్వచ్ఛీఘ్రఫలంగ్రహేత్. 6

టీ. ప్రథమం-మొదటిదైన, శైఘ్రం - శీఘ్రభావమగు, ఫలార్ధం-అర్ధఫలమాత్రంబును, తతః - తదనంతరము, మందార్ధమేవచ = మంద - మందసంస్కారముయొక్క, అర్ధమేవచ-అర్ధఫలమాత్రంబును, పశ్చాత్ - ఆటుపిమ్మట, మందఫలం - మందసంస్కారఫలమగు, సర్వం-సర్వంబును, తద్వదేవ-అప్రకారమే, (అనగా సర్వంబుననుట) శీఘ్రఫలం-శీఘ్రసంస్కారఫలమును, గ్రహేత్-గ్రహించవలెను.

తా. మధ్యగ్రహమువల్ల యేర్పడిన ప్రథమసంస్కార శీఘ్రఫలమును సగముచేసి దానిని, మధ్యగ్రహములో ధనఋణములెరిగిసంస్కరించవలెననియు, మరియు ఈప్రథమసంస్కార గ్రహమువల్ల యేర్పడిన, రెండవసంస్కారమగు (మందఫలమును) సగముచేసి దానిని, ధనఋణము లెరిగి, ప్రథమసంస్కారగ్రహములో సంస్కరించవలెననియు, మరియు, ఈరెండవసంస్కారముచేసిన గ్రహమువల్ల యేర్పడిన మూడవసంస్కారమగు (మందఫలంబంతయు) ధనఋణములెరిగి ప్రథమ

సంస్కారము చేయని గ్రహములో (అనగా మధ్యగ్రహములో) సంస్కరించవలె ననియు, మరియు, ఈమూడవసంస్కారముచేసిన గ్రహమువల్ల యేర్పడిన నాలగవ సంస్కారమగు, (శీఘ్రఫలమంతయు,) ధనఋణములెరిగి మూడవసంస్కారము చేసిన గ్రహములో సంస్కరించ వలెననియు, ఇట్లు చేయగా ఆగ్రహము దృక్సిద్ధ మధ్యాహ్న స్ఫుటగ్రహంబగుననియు నభిప్రాయము.

ఈ అధ్యాయమందు ప్రథమశ్లోకమందు జెప్పిన చొప్పున శీఘ్రోచ్చముల నెరింగి, ఆయాగ్రహముల శీఘ్రోచ్చమువల్ల శీఘ్రసంస్కారకేంద్రమును, ఆయా గ్రహముల మందోచ్చమువల్ల, మందసంస్కారకేంద్రమును సాధించవలెను. రవి చంద్రులకువలెనే, కుజాదిపంచగ్రహంబులకును, వారివారి మందపదకములచేత మందఫలము సాధించవలెనని తెలియవలెను.

శ్లో. యథాసూర్యస్యచంద్రస్య స్ఫుటత్వేసాధ్యతేభుజః,
కుజాదీనాంతథామంద భుజస్సాధ్యోప్యభేదతః. 7

టీ. సూర్యస్య-సూర్యునియొక్కయు, చంద్రస్య - చంద్రునియొక్కయు, స్ఫుటత్వే-స్ఫుటభావమందు, యథా-ఏప్రకారము, భుజః-భుజ, సాధ్యతే-సాధింపబడెనో, తథా-అప్రకారమే, కుజాదీనాం-కుజాదిపంచగ్రహంబులకును, అభేదతః-అభేదముగా, మందభుజః-మందభుజ, సాధ్యః-సాధింపదగినది.

తా. రవిచంద్రులస్ఫుటమందు, ఆరవిచంద్రులకు యెట్లు భుజసాధనము చేయబడెనో, అప్రకారమే కుజాదిపంచగ్రహంబులకును, మందభుజను సాధించవలెను. ఈమందభుజవల్ల, రవిచంద్రులకువలెనే పదకసంఖ్యలను దెలిసి, ఈగ్రంథమందుండు, ఆయాగ్రహముల మందపదక లిప్తావిలిప్తలనున్నూ, ఆయామందపదకాంతర లిప్తావిలిప్తలనున్నూ, వ్రాసికొని, రవిచంద్రులకువలెనే కుజాదిపంచగ్రహంబులకును, మందఫలమును సాధించవలెనని యభిప్రాయము.

1-టవ సంస్కారము.

కుజునకు ఉదాహరణము. మొదటిశ్లోకప్రకారము ఇతనికి, రాశ్యాదిభుజాఫలభాగసంస్కారమధ్యరవియే, శీఘ్రోచ్చము ౧-౨౩-౩-౪౯ ఇందులో, రెండవ శ్లోకప్రకారము గ్రహమైనరాశ్యాది, యీ ౮-౩-౪౫-౫౦ మధ్యకుజుని తీవచగా శీఘ్రకేంద్రము ౬-౧౯-౧౬-౫౯, ఇది ౬ రాసులకంటె నధికమైనందున ౧౨ రాసులలో తీవచగా, రాశ్యాదిశీఘ్రభుజ ౫-౧౦-౪౨-౧ ఈభుజరాసులగు ౫ ను ౩౦ చే గుణించి క్రిందిభాగలు ౧౦ కలపగా ౧౬౦ వ కుజశీఘ్రపదకలిప్తావిలిప్తలు ౧౬౮౩-౪౧ ఋణాంతర లిప్తావిలిప్తలు ౫౬-౧౦ ఈ అంతరలిప్తావిలిప్తలచేత, భుజలిప్తావిలి

ప్తలగు ౪౨-౧ ని మూడవశ్లోకప్రకారము చతుష్ప్రితిన్యాయముగాగుణించి ౬౦ చే భాగించగా వచ్చినలబ్ధిలిప్తావిలిప్తలు ౪౦-౨ ను, క్షయింపుచున్న పదకమైనందున, ఆశీఘ్రపదకములో తీసివేయగా మిగిలిన లిప్తావిలిప్తలు ౧౭౪౩-౩౯ ఇదియే నాలగవ శ్లోకప్రకారము శీఘ్రభుజాఫలమగును. మరియు, శీఘ్రకేంద్రము ౬ రాసులకంటె నధికమై యున్నందున (తులాదికేంద్ర మగుటచేత) యీభుజాఫలము ఋణసంజ్ఞ గలదియగును. కనుక, ఆరవశ్లోకప్రకారము యీభుజాఫలమును అర్ధించగా వచ్చిన లిప్తావిలిప్తలు ౮౭౧-౫౦ వీనిని ౬౦చే భాగించగా వచ్చిన భాగాదులు ౧౪-౩౧-౫౦ వీనిని పైరాశ్యాదిమధ్యకుజుడగు ౭ - ౩ - ౪౫ - ౫౦ లో తీసివేయగా, రాశ్యాది, ఈ ౬-౧౯-౧౪-౦ ప్రథమసంస్కారకుజుడాయెను.

2-దవ సంస్కారము

ఇకను ఐదవశ్లోకోక్తక్రమమున మందసంస్కారముం జేసెదము. కుజుని రాశ్యాదిమందోచ్చము. ౪-౧౦-౨-౪౫ దీనిలో రాశ్యాది ప్రథమ సంస్కార కుజుడగు, ౬-౧౯-౧౪-౦ ఇతన్ని తీసివేయగావచ్చిన రాశ్యాదిమందకేంద్రము ౯-౨౦-౪౮-౪౫ ఈకేంద్రము ౯ రాసులకంటె నధికమైనందున ౧౨ రాసులలో తీసివేయగా వచ్చిన రాశ్యాదిమందభుజ ౨-౯-౧౧-౧౫ ఈభుజరాసులగు ౨ ని, ౩౦ చే గుణించి క్రింది భాగలం గలపగా, కుజుని ౬౯, దవ మందపదక లిప్తావిలిప్తలు ౬౪౭-౨౯ అంతర లిప్తావిలిప్తలు ౪-౭ ఈఅంతరలిప్తావిలిప్తలచేత మందభుజ లిప్తావిలిప్తలగు ౧౧-౧౫ ను, చతుష్ప్రితిన్యాయముగాగుణించి ౬౦ చే భాగించగా వచ్చినలబ్ధిలిప్తావిలిప్తలు ౦-౪౬ వీనిని కుజమందపదకములో కలపగా, అయిన లిప్తావిలిప్తలు ౬౪౮-౧౫ ఇదియే మందభుజాఫలమనబడును. మరియు, మందకేంద్రము ౬ రాసులకంటె నధికమైనందున (తులాదికేంద్రమగుటచేత) ఈభుజాఫలము ఋణసంజ్ఞ గలది యగును. కనుక, ఆరవశ్లోకప్రకారము ఈమందభుజాఫలమును అర్ధించగా వచ్చిన లిప్తావిలిప్తలు ౩౨౪-౭ వీనిని ౬౦ చే భాగించగా భాగాదిమందభుజాఫలము ౫ - ౨౪ - ౭ దీనిని ప్రథమసంస్కార కుజరాశ్యాదికమగు ౬-౧౯-౧౪-౦లో తీసివేయగా, రాశ్యాది ఈ ౬-౧౩-౪౯-౫౩ ద్వితీయసంస్కారకుజుడాయెను.

3-వ సంస్కారము.

మరియు, ఐదవశ్లోకోక్తక్రమమున, మరలమందసంస్కారమును పూర్వోక్త ప్రకారము చేయవలెను. ద్వితీయసంస్కారకుజుని అతనిమందోచ్చములో తీసివేయగా రాశ్యాదిమందకేంద్రము ౯-౨౬-౧౨-౫౨ దీనికి మందభుజ ౨-౩-౪౭-౮ దీని ౬౩ వ మందపదకలిప్తావిలిప్తలు ౬౧౭-౪౩ అంతర లిప్తావిలిప్తలు ౫-౧౬ ఋణభుజాఫల

భాగాదులు ౧౦-౨౨-౫౧ ఈభుజాఫలమును ఆరవశ్లోకప్రకారము అర్ధించకుండా, ఐదవశ్లోకప్రకారము, రవిభుజాఫలభాగసంస్కార మధ్యకుజునియందు తివచగా, రాశ్యాదితృతీయసంస్కారకుజుడు ౬-౨౩-౨౨-౫౯ ఆయెను.

4-వ సంస్కారము.

ఇకను, ఐదవశ్లోకోక్తక్రమమున, శీఘ్రసంస్కారమును, (మొదటిసంస్కారమువలెనే) చేయవలెను. కనుక, తృతీయసంస్కారకుజుని అతనిరాశ్యాదిశీఘ్రోచ్చయగు ౧-౨౩-౩-౪౯ లో తివచగా, రాశ్యాదిశీఘ్రకేంద్రము ౬-౨౯-౪౦-౫౦ దీని రాశ్యాదిశీఘ్రభుజ ౫-౦-౧౯-౧౦ కి ౧౫౦, వ శీఘ్రపదక లిప్తావిలిప్తలు ౨౧౯౯-౫౯ దుణాంతరలిప్తావిలిప్తలు ౨౭-౫౧ శీఘ్రబుణభుజాఫలమురాశ్యాది ౧-౬-౨౦-౪౬ దీనిని ఆరవశ్లోకప్రకారము అర్ధించకుండా తృతీయసంస్కార కుజునిలో తివచగా, రాశ్యాదిగా మధ్యాహ్నదృక్సిద్ధస్ఫుటకుజుడు ౫-౧౭-౨-౧౩ ఆయెను.

ఇట్లు బుధగురుశుక్రశనులకును, నాలుగుసంస్కారములు క్రమముగ జేయగా, దృక్సిద్ధస్ఫుటగ్రహంబులగును. గురుశనులకు, (కుజునకువలెనే) మధ్యరవిని శీఘ్రోచ్చముగా బెట్టుకొనవలెను. బుధశుక్రులకుమాత్రము మధ్యరవిని (గ్రహముగా) బెట్టుకొని, ఆబుధశుక్రులను, శీఘ్రోచ్చలనుగా దెలిసికొని, (కుజునకువలెనే) క్రమముగ నాలుగుసంస్కారములంజేయగా దృక్సిద్ధస్ఫుటగ్రహంబులగును.

అవ. ఇపుడు, కుజాదులకు మందగతిసాధనక్రమముం జెప్పుచున్నాడు.

శ్లో. ద్వితీయపర్యాయపదాంతరేణ మాందేనసంతాడితమధ్యభుక్తేః,
ఖతర్కలబ్ధేనయుతాఽయుతాచేత్ స్ఫుటాగతిఃకర్కిమృగాది
కేంద్రాత్. 8

టీ. మాందేన - మందకర్మసంబంధమైన, ద్వితీయపర్యాయపదాంతరేణ - రెండవపర్యాయ పదకాంతరముచేత, సంతాడితమధ్యభుక్తేః = సంతాడిత-గుణింపబడిన, మధ్యభుక్తేః - గ్రహమధ్యగతియొక్క, ఖతర్కలబ్ధేన - ౬౦ వ భాగమగు లబ్ధముచేత, కర్కిమృగాదికేంద్రాత్ - కర్క్యాదిమకరాదికేంద్రముంబట్టి, యుతా అయుతాచేత్ - సంకలన వ్యవకలనము చేయబడినయెడల, గతిః - గ్రహమధ్యగతి, స్ఫుటా-మందస్ఫుటగతియగును.

తా. కుజాదిపంచగ్రహమధ్యగతిని రెండుప్రతులుపెట్టి,అందొకప్రతిని రెండవపర్యాయ మందపదకాంతరముచేత (అనగా మూడవ సంస్కారాంతరముచేననుట) చతుర్వ్రిశిన్యాయముగా గుణించి ౬౦ చే భాగించగా వచ్చిన లిప్తావిలిప్తలను (ద్వితీయ పర్యాయ మందకేంద్రము) కర్కాద్యాదిరైనయెడల, రెండవప్రతిలో కలపవలెను. మకరాదిరైనయెడల తివచవలెను. ఇట్లుచేయగా మందస్ఫుటగతియగుననుట.

ఉదాహరణము. కుజమధ్యగతి లిప్తావిలిప్తలు ౩౧-౨౭ దీనిని, రెండుప్రతులు పెట్టి, అందొకప్రతిని, మూడవసంస్కారమందపదకాంతరలిప్తావిలిప్తలగు ౫-౧౭ చేత, చతుష్త్రిత్రిన్యాయముగాగుణించి, ౨౦ చే భాగించగా వచ్చినలబ్ధ లిప్తావిలిప్తలు ౨-౪౫ వీనిని (మూడవసంస్కార మందకేంద్రము మకరాది యగుటవల్ల,) రెండవప్రతియగు ౩౧-౨౭ లో తీవచగా మిగిలిన లిప్తావిలిప్తలు ౨౮-౪౨ ఇదియే కుజమందస్ఫుటగతియగును. బుధశుక్రులకు సూర్యుడేగ్రహము గనుక, అతనిస్ఫుట గతియే మందగతియగునని తెలియవలెను.

అవ. ఇపుడు, కుజాదులకు శీఘ్రగతిం దెచ్చుక్రమముం జెప్పుచున్నాడు.

శ్లో. మందగత్యూనశీఘ్రోచ్చ గతిః కేంద్రగతిర్భవేత్,
గ్రహస్యోదయవక్రాది కాలస్సంసాధ్యతేతయా. 9

టీ. మందగత్యూనశీఘ్రోచ్చగతిః-మందగతితీవచబడిన శీఘ్రోచ్చమధ్యగతి, కేంద్రగతిః-కేంద్రగతి, భవేత్-అగును. తయా-ఆకేంద్రగతిచేత, గ్రహస్య-కుజాదికముయొక్క, ఉదయవక్రాదికాలః-ఉదయవక్రవక్రత్యాగాస్తమయాదికాలము, సంసాధ్యతే-సాధింపబడును.

తా. పూర్వోక్తమగు మందస్ఫుటగతిని, శీఘ్రోచ్చముయొక్క మధ్యగతిలో తీవచగా మిగిలినది కేంద్రగతియగును. ఆకేంద్రగతిచేత, గ్రహముయొక్క ఉదయాస్తమయవక్రవక్రత్యాగాదికాలము సాధింపబడుననుట.

ఉదాహరణము. కుజమందస్ఫుటగతి ౨౮-౪౨ దీనిని, ఇతని శీఘ్రోచ్చము (సూర్యుడు) అతని మధ్యగతి ౫౯-౮ దీనిలో తీవచగా మిగిలిన లిప్తావిలిప్తలు ౩౦-౨౬ ఇదియే కుజునికేంద్రగతి యగును. బుధశుక్రులకు, ఆబుధశుక్రుల మధ్యగతులనే శీఘ్రోచ్చగతులనుగా నెరుంగవలెను.

అవ. ఇపుడు, కుజాదులకు, శీఘ్రస్ఫుటగతిని సాధించుక్రమమును మూడు శ్లోకములచే జెప్పుచున్నాడు.

శ్లో. గ్రహకేంద్రగతిశ్శీఘ్ర పదకాంతరతాడితా,
ఖరసాప్తఫలంమంద భుక్తౌయోజ్యంధనాంతరే. 10

టీ. గ్రహకేంద్రగతిః-కుజాదిగ్రహములయొక్క-కేంద్రగతి, శీఘ్రపదకాంతరతాడితా = శీఘ్రపదకాంతర - ద్వితీయపర్యాయ శీఘ్రపదకాంతరముచేత, తాడితా-గుణింపబడినదగుచు, ఖరసాప్తఫలం = ఖరస-(ఖ=౦, రస=౬,) ౬౦ చేత, ఆప్త-భాగింపబడగానేర్పడిన, ఫలం-లబ్ధము, ధనాంతరే - అశీఘ్రపదకము

ధనాంతరముగలదియైనయెడల, మందభుక్తా-గ్రహమందస్ఫుటగతియందు, యోజ్యం-కూర్పదగినదియగును.

శ్లో. ఋణాంతరేవియోగేన గతిస్స్పష్టతరాభవేత్,
యదాఫలకలాదిభ్యశ్శుద్ధామందగతిర్యది. 11

టీ. ఋణాంతరేయది - ఆశీఘ్రపదకము ఋణాంతరము గలదియైనయెడల, వియోగేన-మందస్ఫుటగతిలోతీయుచుటచేత, గతస్స్పష్టతరా-స్ఫుటగతి, భవేత్-అగును. యదా-ఎప్పుడు, ఫలకలాదిభ్యః-అలబ్ధలిప్తావిలిప్తలవల్ల, మందగతిః-గ్రహమందగతి, శుద్ధా-తీవచబడునో,

శ్లో. తదావక్రగతి స్తస్య గ్రహస్యభవతిధ్రువం,
గతేస్స్ఫుటత్వంసంస్కార ద్వితయేనప్రజాయతే. 12

టీ. తదా-అప్పుడు, తస్యగ్రహస్య - ఆగ్రహమునకు, వక్రగతిః-వక్రగతి, భవతి-అగుచున్నది. ధ్రువం - నిస్సంశయము, గతేస్స్ఫుటత్వం-కుజాదిగ్రహగతియొక్క-స్ఫుటభావము, సంస్కారద్వితయేన - రెండుసంస్కారములచేత, ప్రజాయతే-కలుగుచున్నది.

తా. కుజాదిగ్రహకేంద్రగతి, నాలగవసంస్కారసంబంధమగు (శీఘ్రపదకాంతరముచేత) గుణించి, దానిని ౬౦ చే భాగించగా వచ్చినలిప్తావిలిప్తలను, ఆశీఘ్రపదకాంతరము ధనాంతరమైనయెడల గ్రహమందగతిలోకలపవలెను. ఋణాంతరమైనయెడల, మందగతిలో తీవచగా స్ఫుటగతియగును. మరియు, ఎప్పుడైతే, అలబ్ధలిప్తావిలిప్తలు అధికమై మందగతితక్కువగునో, అప్పుడు, అలబ్ధలిప్తావిలిప్తలలో మందగతినితీవచగా మిగిలినది, ఆగ్రహముయొక్క, వక్రగతియగును. ఇట్లు కుజాదిగ్రహములకు రెండుసంస్కారములచేత, గతిస్ఫుటత్వముకలుగుచున్నదనుట.

ఉదాహరణము. కుజునికేంద్రగతిలిప్తావిలిప్తలు ౩౦-౨౭ దీనిని, ఇతనిద్వితీయపర్యాయ శీఘ్రపదకాంతర ఋణ లిప్తా విలిప్తలను ౭౫-౫౧ వీనిచేత చతుష్పద్రితి న్యాయముగాగుణించి ౬౦చేత భాగించగా వచ్చినలబ్ధలిప్తావిలిప్తలు ౧౮-౩౭ వీనిని, ఋణాంతరము గనుక, మందగతి లిప్తావిలిప్తలను, ౭౫-౫౧ వీనిలో తీవచగా మిగిలినదీ ౧౮-౩ ఇదియే కుజస్ఫుటగతియగును. మందగతితక్కువై, అలబ్ధలిప్తావిలిప్తలు యెక్కువైనపుడు, దానిలో మందగతిని తీవచగా మిగిలినది వక్రగతియగును. ఈ కుజునకు వక్రగతికాదు.

అవ. ఇపుడు, కుజాదిపంచగ్రహములకు, వక్రకేంద్రభాగములం జెప్పుచున్నాడు.

శ్లో. గుణర్తుచంద్రైశ్శర వేదరూపైఃబాణాక్షిచంద్రైగిరితర్కరూపైః,
గుణేంను భూభిశ్చలకేంద్రభాగై ర్వక్రత్వమాయాంతి కుజాది
ఖేటాః. 13

టీ. కుజాదిఖేటాః-కుజాదిపంచగ్రహంబులు క్రమముగ, చలకేంద్రభాగైః-ద్వితీయశీఘ్రకేంద్రభాగలగు, గుణర్తుచంద్రైః=(గుణ=౩, ఋతు=౬, చంద్రైః=౧,) ౧౬౩ చేతను, శరవేదరూపైః=(శర=౫, వేద=౪, రూపైః=౧,) =౧౪౫ చేతను, బాణాక్షిచంద్రైః=(బాణ=౫, అక్షి=౨, చంద్రైః=౧,) =౧౨౫ చేతను, గిరితర్కరూపైః=(గిరి=౭, తర్క=౬, రూపైః=౧,)= ౧౬౭ చేతను, గుణేందుభూమిభిశ్చ=(గుణ=౩, ఇందు=౧, భూభిః=౧,) ౧౧౩ చేతను, వక్రత్వం-వక్రస్వభావమును, ఆయాంతి-పొందుచున్నారు.

తా. ఆయాగ్రహముల ద్వితీయ పర్యాయ శీఘ్రకేంద్రమును (నాలగవ సంస్కారకేంద్రము ననుట) భాగలు చేయగా, ౧౬౩ భాగలున్నపుడు కుజుడును, ౧౪౫ భాగలున్నపుడు బుధుడును, ౧౨౫ భాగలున్నపుడు గురుడును, ౧౬౭ భాగలున్నపుడు శుక్రుడును, ౧౧౩ భాగలున్నపుడుశనియు, వక్రప్రారంభముంబొందుదురనుట.

అవ. ఇపుడు, కుజాదిపంచగ్రహంబులకు, వక్రత్యాగకేంద్రభాగలం జెప్పుచున్నాడు.

శ్లో. శైలాంకచంద్రైశ్శరచంద్రబాహుభి ర్బాణాగ్నినేత్రైర్గుణగోకుభిశ్చ, శైలాబ్ధినేత్రైః క్రమశఃకుజాద్యాఋజుత్వమాయాంతిచకేంద్రభాగైః. 14

టీ. కుజాద్యాః-కుజాదిపంచగ్రహంబులు, క్రమశః-క్రమముగాను, కేంద్రభాగైః=ద్వితీయపర్యాయ శీఘ్రకేంద్రభాగలగు, శైలాంకచంద్రైః=(శైల=౭, అంక=౯, చంద్రైః=౧,)=౧౯౭ చేతను, శరచంద్రబాహుభిః = (శర=౫, చంద్ర=౧, బాహుభిః=౨,)=౨౧౫ చేతను, బాణాగ్నినేత్రైః=(బాణ=౫, అగ్ని=౩, నేత్రైః=౨,)=౨౩౫చేతను, గుణగోకుభిశ్చ=(గుణ=౩, గో=౯, కుభిః=౧,)=౧౯౩ చేతను, శైలాబ్ధినేత్రైః = (శైల = ౭, అబ్ధి=౪, నేత్రైః=౨,)=౨౪౭చేతను, ఋజుత్వం-ఋజుస్వభావమును, (అనగా వక్రత్యాగము ననుట,) ఆయాంతి-పొందుచున్నారు.

తా. ఆయాగ్రహముల ద్వితీయపర్యాయ శీఘ్రకేంద్రమును భాగలుచేయగా ౧౯౭ భాగలైనపుడు కుజుడును, ౨౧౫ భాగలైనపుడు బుధుడును, ౨౩౫ భాగలైనపుడు గురుడును ౧౯౩ భాగలైనపుడు శుక్రుడును, ౨౪౭ భాగలైనపుడు శనియు, వక్రత్యాగమును (అనగా ఋజుగతిని) పొందుదురనుట.

అవ. ఇపుడు, కుజాదులకు వక్రదివసములం జెప్పుచున్నాడు.

శ్లో. రసతర్కైశ్చంద్రనేత్రై ర్వియద్బాహ్విందుభిఃక్రమాత్,
నేత్రబాణైర్భూతవిశ్వై ర్గ్రహాణాంవక్రవాసరాః. 15

టీ. గ్రహాణాం-కుజాదిపంచగ్రహములకు, క్రమాత్-క్రమముగా, వక్రవాసరాః-వక్రదినములు, రసతర్కైః=(రస=౬, తర్కైః=౬,)=౬౬ చేతను, చంద్రనేత్రైః=(చంద్ర=౧, నేత్రైః=౨,)=౨౧చేతను, వియద్బాహ్విందుభిః=(వియత్=౦, బాహు=౨, ఇందుభిః=౧,)=౧౨౦చేతను, నేత్రబాణైః=(నేత్ర=౨, బాణైః=౫,)=౫౨ చేతను, భూతవిశ్వైః=(భూత=౫. విశ్వైః=౧౩,)=౧౩౫ చేతను, (భవంతి) అగుచున్నవి.

తా. కుజుడు ౬౬ దినములును, బుధుడు ౨౧ దినమును, గురుడు ౧౨౦ దినములును, శుక్రుడు ౫౨ దినములును, శనైశ్చరుడు ౧౩౫ దినములును, రమారమిగా వక్రించియుందురనుట.

అవ. ఇపుడు, కుజాదులకు పశ్చాదస్తమయకేంద్రభాగలం జెప్పుచున్నాడు.

శ్లో. దంతాగ్నిభిస్సాయకబాణచంద్రైష్షడ్వేదరామైర్గిరిసప్తరూపైః,
శూన్యాబ్ధిరామైఃకుసుతాదయో స్తంప్రయాంతిపశ్చాచ్చలకేంద్రభాగైః. 16

టీ. కుసుతాదయః-కుజాదిపంచగ్రహంబులు క్రమముగా, చలకేంద్రభాగైః-ద్వితీయపర్యాయశీఘ్రకేంద్రభాగలను, దంతాగ్నిభిః=(దంత=౩౨, అగ్నిభిః=౩,)=౩౩౨ చేతను, సాయకబాణచంద్రైః=(సాయక=౫, బాణ=౫, చంద్రైః=౧,)=౧౫౫ చేతను, షడ్వేదరామైః=(షట్=౬, వేద=౪, రామైః=౩,)=౩౪౬ చేతను, గిరిసప్తరూపైః=(గిరి=౭, సప్త=౭, రూపైః=౧,)=౧౭౭ చేతను, శూన్యాబ్ధిరామైః=(శూన్య=౦, అబ్ధి=౪, రామైః=౩,)=౩౪౦ చేతను, పశ్చాదస్తం-పశ్చాదస్తమయమును, ప్రయాంతి-పొందుచున్నారు.

తా. నాలగవసంస్కారకేంద్రభాగలగు ౩౩౨ చేత కుజుడును, ౧౫౫ చే బుధుడును, ౩౪౬ చే గురుడును, ౧౭౭ చే శుక్రుడును, ౩౪౦ చే శనియు, పడమటి దిశను అస్తమించుచున్నారనుట.

అవ. ఇపుడు, కుజాదిపంచగ్రహంబులకు ప్రాగుదయకేంద్రభాగలం జెప్పుచున్నాడు.

శ్లో. నాగాశ్విభిస్సాయకశూన్యదస్రైర్వేదేందుభిఃపావకనాగచంద్రైః,
ఖబాహుభిశ్చంచలకేంద్రభాగైః ప్రాచ్యాంకుజాద్యా ఉదయం ప్రయాంతి. 17

టీ. కుజాద్యాః-కుజబుధగురుశుక్రశనులు క్రమముగా,చంచలకేంద్రభాగైః-ద్వితీయపర్యాయ శీఘ్రకేంద్రభాగలను, నాగాశ్విభిః=(నాగ=౮, అశ్విభిః=

౨)=౨౮ చేతను, సాయకశూన్యదస్రైః=(సాయక=౫, శూన్య=౦, దస్రైః=౨,)=౨౦౫ చేతను, వేదేందుభిః=(వేద=౪, ఇందుభిః=౧,)=౧౪ చేతను, పావకనాగచంద్రైః=(పావక=౩, నాగ=౮, చంద్రైః=౧,)=౧౮౩ చేతను, ఖబాహుభిః=(ఖ=౦, బాహుభిః=౨,)=౨౦ చేతను, ప్రాచ్యాం-తూర్పుదిశను, ఉదయం-ఉదయమును, ప్రయాంతి-పొందుచున్నారు.

తా. నాలగవసంస్కారకేంద్రభాగలకు ౨౮ చే కుజుడును, ౨౦౫ చే బుధుడును, ౧౪ చే గురుడును, ౧౮౩ చే శుక్రుడును, ౨౦ చే శనైశ్చరుడును, ప్రాగుదయముం బొందుచున్నారనుట.

అవ. ఇపుడు, బుధశుక్రులకు ప్రాగస్తమయ పశ్చాదుదయకేంద్రభాగలం జెప్పుచున్నాడు.

శ్లో. నవాభ్రరామైస్తురగాగ్నిపావకైః ప్రాగస్తగౌ సౌమ్యసితౌ చలాంశైః, పశ్చాద్జ్ఞశుక్రావుదయం ప్రయాతః క్వర్థైస్త్రిదస్రైశ్చలకేంద్రభాగైః. 18

టీ. సౌమ్యసితౌ-బుధశుక్రులుక్రమముగా, చలాంశైః-తమద్వితీయపర్యాయశీఘ్రకేంద్రభాగలకు, నవాభ్రరామైః=(నవ=౯, అభ్ర=౦, రామైః=౩,)=౩౦౯ చేతను, తురగాగ్నిపావకైః=(తురగ=౭, అగ్ని=౩, పావకైః=౩,)=౩౩౭ చేతను, ప్రాగస్తగౌ-తూర్పుదిశన స్తంగతులగుదురు. జ్ఞశుక్రౌ-బుధశుక్రులు, చలకేంద్రభాగైః - ద్వితీయపర్యాయశీఘ్రకేంద్రభాగలకు, క్వర్థైః=(కు=౧, అర్థైః=౫,)=౫౧ చేతను, త్రిదస్రైః=(త్రి=౩, దస్రైః=౨,)=౨౩ చేతను, పశ్చాదుదయం-పడమటనుదయమును, ప్రయాతః-పొందుచున్నారు.

తా. చతుర్థసంస్కారశీఘ్రకేంద్రభాగలకు ౩౦౯ చే బుధుడును, ౩౩౭ చే శుక్రుడును, ప్రాగస్తమయముం బొందుచున్నారు. మరియు పశ్చాదుదయమును బుధుడు, ౫౧ భాగలచేతను, శుక్రుడు ౨౩ భాగలచేతను, పొందుచున్నారని యభిప్రాయము.

శ్లో. తౌ వక్రకాలే స్తగతౌ ప్రతీచ్యాం ప్రాగుద్గతౌ శుక్రబుధౌ తథైవ, స్వభావగత్యాస్తగతౌ జ్ఞశుక్రౌ ప్రాచ్యాం ప్రతీచ్యాం భవతః క్రమేణ.

టీ. తౌ-ఆ, శుక్రబుధౌ-శుక్రబుధులు, వక్రకాలే-వక్రసమయమందు, ప్రతీచ్యాం-పడమరదిశను, అస్తగతౌ-అస్తంగతులును, ప్రాగుద్గతౌ-తూర్పుదిశనుదయంగతులునగుదురు. తథైవ-అప్రకారమే, జ్ఞశుక్రౌ-బుధశుక్రులు, స్వభావగత్యా-స్వభావగతిచేత, ప్రాచ్యాం-తూర్పుదిశను, అస్తగతౌ-అస్తంగతులును, ప్రతీచ్యాం-పడమరదిశను, భవతః-ఉదయంగతులును, క్రమేణ-క్రమంబుగనగుచున్నారు.

తా. ఆబుధశుక్రులు వక్రకాలమందు పశ్చిమంబున నస్తమించి, క్రమంబుగ ప్రాగుదయమును పొందుదురు. మరియు, ఆబుధశుక్రులు సవ్యగతిచేత తూర్పున నస్తమించి పడమరదిశనుదయమును క్రమంబుగ బొందుదురనుట.

అవ. ఇపుడు, కుజాదులకు అస్తమయాది ఉదయపర్యంత దినములను గ్రహక్రమముగ జెప్పుచున్నాడు.

శ్లో. ఖార్కానృపాశ్శూన్యగుణాదిశోంగ రామాఃప్రతీచ్యాం దిశిచాస్తవాసరాః, జ్ఞశుక్రయోర్దస్రగుణాఃకుశైలాః ప్రాగస్తకాలాద్దివసా భవంతి. 0

టీ. ప్రతీచ్యాందిశి - పడమరదిశను, అస్తవాసరాః - అస్తంగతదినములు, అనగా, అస్తమయాదిఉదయపర్యంతదినములనుట. ఖార్కాః=(ఖ=౦, అర్క=౧౨,) ౧౨౦, ఇవికుజునకును, నృపాః=౧౬, ఇవి బుధునకును, శూన్యగుణాః=(శూన్య=౦, గుణాః=౩,)=౩౦ ఇవి గురునకును, దిశః=౧౦, ఇవి శుక్రునకును, అంగరామాః=(అంగ=౬, రామాః=౩,)=౩౬ఇవిశనికిని, (భవంతి=అగుచున్నవి.) జ్ఞశుక్రయోః-బుధశుక్రులకు, ప్రాగస్తకాలాత్-ప్రాగస్తమయదినమునుండి, దివసాః-పశ్చాదుదయపర్యంతదివసములు, దస్రగుణాః=(దస్ర=౨, గుణాః=౩,)=౩౨ను, కుశైలాః=(కు=౧, శైలాః=౭,)=౭౧యు, భవంతి-అగుచున్నవి.

తా. పశ్చాదస్తమయ దినము మొదలుకొని ౧౨౦ దినములచే కుజుడును, ౧౬ దినములచే బుధుడును, ౩౦ దినములచే గురుడును, ౧౦ దినములచే శుక్రుండును, ౩౬ దినములచే శనియు, ప్రాగుదయమును, పొందుచున్నారు. మరియు, ప్రాగస్తమయదినము మొదలుకొని, పశ్చాదుదయమును, ౩౨ దినములచే బుధుడును, ౭౧ దినములచే శుక్రుడును, పొందుచున్నారనుట.

అవ. ఇపుడు, ప్రాగ్దిశనుదయించిన కుజాదులస్తమించుపర్యంత దినములం జెప్పుచున్నాడు.

శ్లో. శూన్యాంగతర్కైస్తురగాగ్నిభిశ్చ దస్రాద్రిరామైశ్శశిబాణనేత్రైః,
ద్వివేదరామైర్దివసైస్తథాస్తం ప్రయాంతి ఖేటా ఉదితాఃకుజాద్యాః. 21

టీ. ఉదితాః-తూర్పుదిశనుదయించిన, ఖేటాః-గ్రహంబులగు, కుజాద్యాః-కుజాదులు, అస్తం-అస్తమయమును, శూన్యాంగతర్కైః=(శూన్య=౦, అంగ=౬, తర్కైః=౬,)=౬౬౦, అగు, దివసైః-దినములచేతను, తురగాగ్నిభిశ్చ=(తురగ=౭, అగ్నిభిశ్చ=౩,)=౩౭ దినములచేతను, దస్రాద్రిరామైః=(దస్ర=౨, అద్రి=౭, రామైః=౩,)=౩౭౨ దినములచేతను, శశిబాణనేత్రైః=

(శశి = ౧, బాణ = ౫, నేత్రైః = ౨,) = ౨౫౧ దినములచేతను, ద్వివేదరామైః = (ద్వి = ౨, వేద = ౪, రామైః = ౩,) = ౩౪౨ దినములచేతను, తథా-పూర్వగ్రంథోక్తప్రకారము, అస్తం-అస్తమయమును, ప్రయాంతి-పొందుచున్నారు.

తా. ప్రాగ్దిశ నుదయించిన గ్రహములలో, కుజుడు, ౬౬౦ దినములకును, బుధుడు ౩౬ దినములకును, గురుడు ౩౬౨ దినములకును, శుక్రుడు ౨౫౧ దినములకును, శనైశ్చరుడు ౩౪౨ దినములకును, అస్తమించెదరనుట. అందుకుజగురుశనులు పశ్చిమంబున నస్తమించెదరనియు, బుధశుక్రులు తూర్పుననే అస్తమించెద రనియు నభిప్రాయము.

అవ. ఇపుడు, బుధశుక్రులకు పశ్చాదుదయాదిపశ్చాదస్తమయపర్యంతదినంబులం జెప్పుచున్నాడు.

శ్లో. పశ్చాదుదయమారభ్య పశ్చాదస్తమయావధి,
పంచాగ్నిదివసాస్సౌమ్యే నేత్రతర్కకరాః కవౌ. 22

టీ. పశ్చాదుదయమారభ్య-పశ్చాదుదయముమొదలుకొని, పశ్చాదస్తమయావధి-పశ్చాదస్తమయపర్యంతము, సౌమ్యే-బుధుడు, పంచాగ్నిదివసాః = (పంచ = ౫, అగ్ని = ౩,) = ౩౫, దివసాః-దినంబులును, కవౌ-శుక్రుడు, నేత్రతర్కకరాః = (నేత్ర = ౨, తర్క = ౬, కరాః = ౨,) = ౨౬౨ దినంబులునుందురనుట.

తా. పశ్చాదుదయము మొదలుకొని మరల పశ్చాదస్తమయముం జేయుటయందు, బుధునకు ౩౫ దినంబులకాలము పట్టుననియు, శుక్రునకు ౨౬౨ దినంబులకాలముపట్టుననియు నభిప్రాయము.

అవ. ఇపుడు, బుధశుక్రులయొక్క ప్రాగస్తపశ్చాదుదయ వక్రవక్రత్యాగాదులకు క్రమముగా పరిమాణదినములను మూడుశ్లోకములచే జెప్పుచున్నాడు.

శ్లో. ప్రాగస్తకాలాద్దివసైర్ద్విరామైః పశ్చాద్బుధస్యోదయమాహురస్మాత్, నేత్రాగ్నిభిర్వక్ర సముద్భవస్తతస్త్రిభిః ప్రతీచ్యాందిశి చాస్తగత్వం. 23

టీ. బుధస్య-బుధునకు, ప్రాగస్తకాలాత్-ప్రాగస్తకాలమునుండి, ద్విరామైః = (ద్వి = ౨, రామైః = ౩,) = ౩౨ అగు, దివసైః - దినములచేత, పశ్చాదుదయం-పశ్చాదుదయమును, ప్రాహుః-విద్వాంసులుచెప్పుదురు. అస్మాత్ - ఈపశ్చాదుదయమునుండి, నేత్రాగ్నిభిః = (నేత్ర = ౨, అగ్నిభిః = ౩,) = ౩౨దినములచేత, వక్రసముద్భవః-వక్రంబుకలుగును. తతః - వక్రోత్పత్తియైనపిమ్మట, త్రిభిః-మూడుదినములచేత, ప్రతీచ్యాందిశి-పడమరదిక్కునందు, అస్తగత్వం-అస్తంగతత్వంబు పొందును.

శ్లో. తదాదితశ్చేందుదినైస్తుపూర్వాదిగుద్భవంస్యాదితిసంవదంతి, తతస్త్రిభిర్వక్రగతేర్విమోచనంకరాగ్నిభిఃప్రాగ్దిశిచాస్తగత్వం. 24

టీ. తదా౽ది-ఆపశ్చాదస్తమయము మొదలుకొని, తర్కేందుదినైః=(తర్క=౬, ఇందు=౧,)=౧౬, అగు, దినైః-దినములచేత, పూర్వదిగుద్భవం-ప్రాగుదయము, స్యాదితి-అగునని, వదంతి - చెప్పుదురు. తతః - ఆప్రాగుదయానంతరము, త్రిభిః-మూడుదినములచేత, వక్రగతేః-వక్రగతియొక్క, విమోచనం-విముక్తి యగును. (తతః) ఆయనంతరము, కరాగ్నిభిః=(కర=౨, అగ్నిభిః=౩,)=౩౨ దినములచేత, ప్రాగ్దిశి-తూర్పుదిక్కునందు, అస్తగత్వం-అస్తంగతత్వంబు పొందును.

తా. బుధునకు ప్రాగస్తమయదినము మొదలు ౩౨ దినములకు పశ్చాదుదయంబు కల్గును. ఆపిమ్మట ౩౨ దినములకు వక్రము కల్గును. ఆపిమ్మట ౩ దినములకు పశ్చాదస్తమయంబు కల్గును. ఆపిమ్మట ౧౬ దినములకు ప్రాగుదయం బగును. ఆపిమ్మట ౩ దినములకు వక్రగతివిడుచును. ఆపిమ్మట ౩౨ దినములకు ప్రాగస్తమయ మగుననుట.

శ్లో. శుక్రః ప్రతీచ్యుదయతోఽగ్నిగుణాక్షిభిస్స్యాద్వక్రీతతోఽగగననేత్ర
దినైస్తథాస్తం, ప్రాచ్యామథాష్టభిరుదేత్యథబాణనేత్రైర్నిర్వక్ర
ముత్కృతికరైరథచాస్తమేతి. 25

టీ. శుక్రః-శుక్రుడు, ప్రతీచ్యుదయతః-పశ్చాదుదయము మొదలుకొని, అగ్నిగుణాక్షిభిః=(అగ్ని=౩, గుణ=౩, అక్షిభిః=౨,)=౨౩౩ దినములచేత, వక్రీ-వక్రగతిగలవాడు, స్యాత్-అగును. తతః - అటుపిమ్మట, గగననేత్రదినైః=(గగన=౦, నేత్ర=౨,)=౨౦, అగు, దినైః - దినములచేత, తథాస్తం-పశ్చాదస్తమయమునొందును. అథ-అనంతరము, ప్రాచ్యాం - తూర్పున, అష్టభిః-౮ దినములచేత, ఉదేతి - ఉదయించుచున్నాడు. అథ - అనంతరము, బాణనేత్రైః=(బాణ=౫, నేత్రైః=౨,)=౨౫ దినములచేత, నిర్వక్రం - వక్రత్యాగమునొందును. అథ-తదనంతరము, ఉత్కృతికరైః=(ఉత్కృతి=౨౬, కరైః=౨,)=౨౨౬ దినములచేత, అస్తమేతి-ప్రాగస్తమయముంబొందుచున్నాడు.

తా. శుక్రుడు, పశ్చాదుదయదినము మొదలుకొని ౨౩౩ దినములకు వక్రించును. ఆపిమ్మట ౨౦ దినములకు, పశ్చాదస్తంగతు డగును. అటుపిమ్మట ౮ దినములకు తూర్పున ఉదయించును. అటుపిమ్మట ౨౫ దినములకు వక్రత్యాగ మగును. ఆపిమ్మట ౨౨౬ దినములకు, తూర్పున అస్తమించుననుట.

అవ. ఇప్పుడు, వక్రవక్రత్యాగ ఉదయాస్తమయాదిప్రవేశఘటికాసాధనముం జెప్పుచున్నాడు.

శ్లో. వక్రావక్రోదయాస్తాంశాః ధ్రువాంశేభ్యోఽధికాల్పతః,
కలీకృత హృతాస్తాః కేంద్రగత్యాయాతైష్యవాసరాః. 26

టీ. వక్రావక్రోదయాస్తాంశాః - వక్రవక్రత్యాగోదయాస్తమయాంశలు, ధ్రువాంశేభ్యః - పూర్వోక్తములగు ఆయాధ్రువాంశములకంటె, అధికాల్పతః -

అధిక అల్పత్వంబుగల్గియున్నయెడల, కలీకృతాః-ఆకేంద్రభాగాదులు లిప్తలుచేయ బడినవై, కేంద్రగత్యా-ఆయాగ్రహకేంద్రగతిచేత, హృతాః-భాగింపబడు చుండగా నేర్పడినలబ్ధము, యాతైష్యవాసరాః-గతఏష్యదినంబులగును.

తా. ఆయాగ్రహముల ద్వితీయపర్యాయశీఘ్రకేంద్రభాగలు, ఆయాగ్రహములకు జెప్పిన వక్రవక్రత్యాగోదయాస్తమయ ధ్రువభాగసంఖ్యలకంటె, అధికాల్పములుగానున్నయెడల, ఆఅధికఅల్పములగు భాగాదులను లిప్తలుచేసి, ఆయాగ్రహకేంద్రగతిచే భాగించగా లబ్ధము, గతఏష్యదినంబు లగును. ఈదినములవలన, యీ గ్రహమిన్ని దినములక్రిందట వక్రాదిభావముం బొందినదని యైనను, మరియు, యిన్ని దినములకు వక్రాదిభావమును పొందునని యైనను, తెలియవలె నని యభిప్రాయము.

శ్లో. ప్రతీచ్యస్తంగతే శుక్రే మూఢో దశదినావధి,
ప్రాగస్తగే భవేన్మూఢో సార్ధమాసద్వయావధి. 27

టీ. శుక్రే-శుక్రుడు, ప్రతీచ్యస్తంగతే - పశ్చాదస్తమయముంబొందుచుండ, దశదినావధి-౧౦ దినములపర్యంతము, మూఢః-మౌఢ్యంబగును. ప్రాగస్తగే-ప్రాగస్తమయముంబొందుచుండ, సార్థమాసద్వయావధి - రెండున్నరమాసపర్యంతము, మూఢః-మౌఢ్యంబు, భవేత్-అగును.

తా. శుక్రుడు, పశ్చాదస్తమయముంబొందుచుండ (౧౦) ది దినములపర్యంతము మూఢమియగును. శుక్రుడు ప్రాగస్తమయముం బొందుచుండ, రెండున్నర మాసము మూఢమికల్గియుండుననుట.

శ్లో. గురోస్సదా ప్రతీచ్యాంతు దిశిచాస్తమయంభవేత్,
ప్రాచ్యాముదయమేతస్య మూఢో మాసైకమేవహి. 28

టీ. గురోః-గురునకు, సదా - ఎల్లపుడును, ప్రతీచ్యాందిశి - పడమరదిక్కునందు, అస్తమయం-అస్తమానము, భవేత్-అగును. ప్రాచ్యాం - తూర్పుదిక్కునందు, ఉదయం-ఉదయమగును. ఏతస్య-ఈగురునకు, మూఢః-మౌఢ్యత, మాసైకమేవహి-ఒకమాసమేను.

తా. బృహస్పతి (సర్వదా) పడమరదిక్కున అస్తమించును. తూర్పునవుదయించును. ఈగురుమూఢమి యొకమాసమేననుట.

ఇతి శ్రీబాలాదిత్యసూనుసూర్యవిరచితే గణకానందే
కుజాదిపంచగ్రహ స్ఫుటాధ్యాయస్తృతీయః.

గద్య * ఇది శ్రీపరమేశ్వర గురుచరణలబ్ధ విద్యావిరాజిత కాశ్యపసగోత్ర పవిత్ర మంత్రి లక్ష్మణామాత్యపుత్ర లక్ష్మీనారాయణామాత్య ప్రణీతంబైన టీకాతాత్పర్యసహిత గణకానందము కుజాదిపంచగ్రహ స్ఫుటాధ్యాయము సంపూర్ణము.

శ్రీరస్తు.

గణకానందే తృతీయాధ్యాయః.

ఈ అధ్యాయమందు కొంతవరకు శంకుస్థాపనము తద్వారా, దిక్సాధనమును, విషువచ్ఛాయాసాధనాదులుం జెప్పబడియున్నవి. ఈ యధ్యాయంబు గురుముఖంబుగ దెలిసికొనవలయును వ్రాసి తెలుపుట దుర్లభంబు గనుక, గ్రంథవిస్తరభయముచే టీక వ్రాయబడదు.

శ్లో॥ యః కర్మసాక్షీ భగవాన్ యో వేదప్రతిపాదితః ।
తమాశ్రయే సదా మోహతమోరాశినివృత్తయే ॥

మేషాయనదినే కర్కస్య తులాయనదినేపివా । స్వదేశాక్షప్రభాసాధ్యా ద్వాదశాంగుళశంకునా॥ ౧॥ సమీకృతశిలాయాంవా సమభూమితలేపివా । ఇష్టశంకోః ప్రమాణేన విలిఖేద్వృత్తమండలం॥ ౨॥ వృత్తమధ్యస్థితస్యాస్య శంకోః పూర్వాపరాహ్ణయోః । ఛాయాగ్రం యత్ర విశతి వృత్తం యత్ర విముంచతి॥ ౩ ॥ వృత్తే ప్రాక్పశ్చిమస్థానద్వయే బిందూకృతే యది । పూర్వాపరాఖ్యే తే స్యాతాం వక్ష్యమాణానుసారతః॥ ౪॥ పూర్వబిందుం సమారభ్య శంకుమూలస్య యత్నతః । కర్కటే నలిఖేదర్ధచంద్రవద్వలయం తతః॥ ౫ ॥ పశ్చాద్బిందుం సమారభ్య వలయం చంద్రఖండవత్ । శంకుదీర్ఘప్రమాణేన కర్కటే నైవ సంలిఖేత్ ॥ ౬॥ కేంద్రీకృత ప్రాగపర బిందోర్వలయయోగతః । మత్స్యాకృతిర్భవేదేతద్వృత్తమండలమధ్యగా॥ ౭॥ తన్మత్స్యపుచ్ఛముఖయోర్మధ్యతో వృత్తమండలం । ప్రాప్య మేకాం లిఖేద్రేఖాం సమయామ్యోత్తరాన్వితాం॥ ౮॥ వృత్తసంయోగయామ్యోదగ్రేఖాగ్రే బిందుచిహ్నితే । తే కేంద్రీకృత్య వలయ ద్వితయం విలిఖేత్సుధీః॥ ౯॥ వలయద్వితయస్యాస్య సంయోగాన్మత్స్యసంభవః । మత్స్యమధ్యే విలిఖితా రేఖా పూర్వాపరాభిధా॥ ౧౦॥ ఏవం దిక్సాధనం కృత్వా పూర్వోక్తవిషువద్వయోః । దినార్ధసమయే శంకుం దిఙ్మధ్యే తు విన్యసేత్ ॥ ౧౧॥ యామ్యోత్తరాయాం రేఖాయాం శంకోరుత్తరయామ్యతః । యస్మిన్ దేశే యా ప్రదృష్టా ఛాయా తత్రాక్షభా భవేత్ ॥ ౧౨ ॥ కుండినీపట్టణే మేష తులాయనదినద్వయోః । త్రీణ్యంగుళాని షట్త్రింశద్వ్యంగుళా-౩-౩౬-న్యక్షభా భవేత్ ॥ ౧౩ ॥ దేవరాజ-౨-౪౭-శ్చన్నపుర్యామక్షభా సిద్ధితా బుధైః । శ్రీకాళహస్తినగరే త్వింగుళా షడ్వ్యంగుళా-౩-౬॥

అనంతరమక్షకర్ణానయనమాహ.

శంకోశ్చాక్షప్రభాయాశ్చ ఉభయోర్వర్గసంయుతాత్ । మూలం భవేదక్షకర్ణ ఇత్యేవం నిశ్చితో బుధైః॥ ౧౫॥ అథవాక్షప్రభావర్గః పంచవింశతి-౨౫-భాజితః।

అర్క- ౧౨-సంఖ్యాయుతో వా యమత్కర్ణోంగులాత్మకః ॥ ౧౭ ॥ శంకుప్రమాణానయనమ్ ॥ ఛాయావర్గం కర్ణవర్గాత్ త్యక్త్వా శేషస్య యత్పదం । తదేవ దిష్టం ధ్యశంకోః పరిమాణమనారతం॥ ౧౮॥ విషువచ్ఛాయానయనమ్॥ కర్ణవర్గాచ్ఛంకువర్గం హిత్వా తత్ దవశేషతః । మూలం గ్రాహ్యం తదేవాత్ర ఛాయా భవతి సంతతం॥ కుండిన్యా మతే కర్ణస్తు సూర్యేంద్వగ్నికరాబ్ధిభిః ౧౨-౩౧-౪౨-। అంగులైర్నిశ్చితశ్చ సన్నపట్టనే రకధ్రుతి-౧౨-౧౮-ర్భవేత్ ॥ ౧౯॥

అథేష్టచ్ఛాయయా సూర్యోదయాదిఘటికాపరిజ్ఞానార్థమాదౌ
భాజ్యానయనమాహ.

దశ-౧౦-ఘ్నాత్తు భయా ప్తస్య శరనైర్వ్యవకృతిస్సదా । ద్వి-౨-నిఘ్నస్య శరాం-౫-శాఢ్యస్యాద్భాజ్యో వేదరుద్ర-౧౧౪-యుక్ ॥ ౨౦॥

అథమధ్యాహ్నహారానయనమాహ.

శర-5-భక్తాచ్ఛరాల్లబ్ధముదగ్గోళేంద్రభూ-114-యుతం ।
మధ్యహారో భవేద్యామ్యగోళేతు వియుతం యది॥ 21॥

అథ అభిమతహారానయనమ్.

ఇష్టచ్ఛాయాకృతియుతాచ్ఛంకువర్గాచ్చ యత్పదం ।
స్యాదిష్టకర్ణస్తద్భక్తో భాజ్యోఽభిమతో హరః॥ 22॥

అథనతసాధనక్రమమాహ.

అత్రకర్ణహతాభీష్ట హరో మధ్యాద్విశోధితః । భవేత్స మాఖ్యస్తద్ద్విగుణం వేదాంకాబ్జ-౧౯౪-ధికం యది॥ ౨౩॥ తదా పృథక్ నివేశ్యాబ్ధిగోభూ-౧౯౪ - హీనం గుణో-3-ద్ధృతం । ఫలం సంయోజ్య కస్మాలమర్థనాడీ వియుఙ్నతం॥ ౨౪॥ స్యాద్వేదాంకధరా-౧౯౪-ల్పస్య సమాఖ్యద్విగుణస్యతు । మూలమేవ నతం హ్యేతదర్థనాడీ విశోధితం॥ ౨౫॥

ఇష్టచ్ఛాయాసాధితనతాదిష్టఘటికాశ్చాహ.

నతైర్నైవోనితం చాహర్దళం పూర్వాపరార్ధయోః ।
అభీష్టచ్ఛాయయా జాతం ఘటికాద్యమితీరితం॥ 26॥

నతోన్నతనాడికాస్వరూపమాహ.

సూర్యోదయాదిఘటికాః ప్రాక్కపాలేస్యురున్నతాః । పశ్చాత్కపాలే సూర్యాస్తఘటికాశ్చోన్నతాస్సదా॥ ౨౭॥ తాభిరున్నతనాడీభిరూనా హార్దళనాడికాః । నతనాడ్యో భవంత్యేతాః ప్రాక్పశ్చిమకపాలయోః॥ ౨౮॥

అక్షాంశసాధనమాహ.

అక్షప్రభా పంచ-5 హతా దశాం-10-శోనాత్ భాకృతేః ।
అక్షాంశాస్సంభవంత్యేతే సదా దక్షిణదిగ్భవాః॥ 29॥

అథక్రాంతిసాధనమాహ.

భాబ్ధయః-౪౦-శూన్యనాగాశ్చ-౮౦-శైలరుద్రాః - ౧౧౭ - శుపంచభూః-౧౫౧ । రూపనాగేందవ-౧౮౧-స్తర్క-వ్యోమాక్షిణి-౨౦౬-తతఃపరం॥ ౩౦ ॥ వేద బాహుకరా-౨౨౪-శ్చాస్త్రివైశ్వానరభుజా - ౨౩౬-స్తతః । వ్యోమాబ్ధిబాహవః-౨౪౦-క్రాంతిపదకాస్స్యురిమేధ్రువాః॥ ౩౧॥

౧-ప-౪౦-అ-౪౦ ౪-ప-౧౫౧-అ-౩౦	౭-ప-౨౨౪-అ-౧౨	౦-వ-౦-అ-౪౦
౨-ప-౮౦-అ-౩౭ ౫-ప-౧౮౧-అ-౨౫	౮-ప-౨౩౬-అ-౪	
౩-ప-౧౧౭-అ-౩౪ ౬-ప-౨౦౬-అ-౧౮	౯-ప-౨౪౦-అ-౦	

యస్యకస్యగ్రహస్యాపికర్తవ్యేక్రాంతిసాధనే । సాగ్రహోయనభాగాది యుతఃకేంద్రత్వమాప్నుయాత్॥ ౩౨॥ సాయనాంశగ్రహస్యాస్య భుజభాగాదశో-౧౦-ద్ధృతాః । లబ్ధంపదకసంఖ్యాస్స్యాదంతశేషావశేషితం ॥ ౩౩ ॥ హత్వాదశ-౧౦-హృతంలబ్ధంపదకేనయుతంతతః । దశ-౧౦ - హృతాక్రాంతిరంశాదిస్సాయన గ్రహదిగ్భవేత్॥ ౩౪॥

అథనతాంశసాధనమాహ.

క్రాంత్యక్షభాగయోరేక దిక్స్థితత్వేసమన్వితాత్ । దిగ్భేదేతువిహీనేన నతాంశాస్సంభవంతిహి ॥ ౩౫ ॥ అత్రాయంవిశేషః ॥ క్రాంత్యక్షయోరేకదిక్చేత్ నతాంశాదక్షిణాస్తదా । భిన్నదిశ్యుభయోర్మధ్యేయోధికస్తద్దిగంశకాః॥ ౩౬॥

అవ-ఇపుడు, రెండుశ్లోకములచే లంకాలగ్నప్రమాణములను జెప్పుచున్నాడు.

శ్లో॥ లంకోదయావిఘటికాః మేషస్యగజతారకాః ।
వృషభస్యాంకగోఽక్షిణి యుగ్మస్యత్రిద్వివహ్నయః॥ 37॥

టీ॥ విఘటికాః-విఘటికారూపములగు, లంకోదయాః-లంకాలగ్నప్రమాణములు, మేషస్య-మేషమునకు, గజతారకాః =(గజ = ౮, తారకాః = ౨౭,) = ౨౭౮దియు, వృషభస్య-వృషభమునకు, అంకగోఽక్షిణి =(అంక = ౯, గో = ౯, అక్షిణి = ౨,) = ౨౯౯ దియు, యుగ్మస్య - మిథునమునకు, త్రిద్వివహ్నయః = (త్రి = ౩, ద్వి = ౨, వహ్నయః = ౩,) = ౩౨౩ దును,

శ్లో॥ ఏతాఃకర్కటకాదీనాం వ్యుత్క్రమేణభవంతిహి ।
తులాదీనాంక్రమాదేతాఃమృగాదీనాంవిలోమతః॥ 38॥

టీ॥ ఏతాః-ఈమేషవృషభమిథునప్రమాణ విఘడియలు, వ్యుత్క్రమేణ-తలక్రిందుగా, కర్కటకాదీనాం - కర్కటకసింహకన్యారాసులకును, ఏతాః - ఇవి, తులాదీనాం-తులావృశ్చికధనూరాసులకు, క్రమాత్-క్రమముగాను, మృగాదీనాం-మకరకుంభమీనరాసులకు, విలోమతః-తలక్రిందుగాను, భవంతి-అగుచున్నవి.

తా॥ లంకాలగ్నప్రమాణములు విఘటికారూపముగా యీక్రిందవ్రాయబడు చున్నవి.

మీనమేషములకు............... ౨౭౮	కర్కటకధనుస్సులకు ౩౨౩
వృషభకుంభములకు............ ౨౯౯	సింహవృశ్చికములకు............ ౨౯౯
మిధునమకరములకు........... ౩౨౩	కన్యాతులలకు ౨౭౮

అవ-స్వదేశలగ్నప్రమాణములం దెచ్చుటను మూడుశ్లోకములచే జెప్పుచు న్నాడు.

శ్లో॥ స్వదేశచరఖండోనా మేషాద్యా రాశయస్త్రయః।
వ్యస్తైస్తైశ్చరఖండైస్తే కర్కటాద్యాస్త్రయోయుతాః॥39॥

టీ॥ అందు, మేషాద్యాః-మేషాదులగు, త్రయః-మూడైన, రాశయః-రాసులు, స్వదేశచరఖండోనాః = స్వదేశ-ఆయాదేశములయొక్క, చరఖండ-ఆదిమధ్యాంత్య చరఖండములచేతక్రమంబుగ, ఊనాః-తగ్గుచుస్వదేశీయరాసులగును. వ్యస్తైః-తల క్రిందులగు, తైః-ఆ, చరఖండైః-చరఖండములచేత, యుతాః-కూడిన, తే-ఆలంకాలగ్న ములగు, కర్కటాద్యాః-కటకసింహకన్యలు, త్రయః-మూడును స్వదేశరాసులగును.

శ్లో॥ క్రమతశ్చరఖండైస్తైస్తులాద్యాస్త్రయోయుతాః।
వ్యస్తైర్మైశ్చరఖండైస్తే త్రయోహీనామృగాదయః॥ 40॥

టీ॥ తే-ఆలంకాలగ్నములగు, తులాద్యాః-తులాదులగు, త్రయః-మూడును, క్రమతః-క్రమంబుగ, తైశ్చరఖండైః-ఆచరఖండములచేత, యుతాః-కూడినవగుచును, మృగాదయః-మకరాదులగు, త్రయః-మూడైన, తే-అవి, వ్యుత్క్రమైః - తలక్రిందు లగు, చరఖండైః-చరఖండములచేత, హీనాః-తగ్గినవగుచును స్వదేశలగ్నములగును.

శ్లో॥ వినాడికాత్మకాశ్చైతే భవేయుస్స్వస్వదేశజాః।
స్వదేశచరఖండోనయుక్తలంకోదయైఃక్రమాత్॥ 41॥

టీ॥ క్రమాత్ - పూర్వోక్తక్రమంబున, స్వదేశచరఖండోనయుక్తలంకో దయైః-ఆయాస్వదేశచరఖండములతో న్యూనాధిక్యములగు లంకాలగ్న ప్రమాణ ములచేత, స్వస్వదేశజాః-ఆయాస్వదేశీయములగు, ఏతే-ఈ మేషాదిద్వాదశరాసు లును, వినాడికాత్మకాః-విఘటికారూపముగలవి, భవేయుః-కాగలవు.

తా॥ లంకాలగ్నములను మేషమందు ఆదిచరఖండమును, వృషభమందు మధ్యచరఖండమును, మిథునమందు అంత్యచరఖండమును తీసివేవలెను. మరియు, లంకాలగ్నములగు కర్కటకమందు అంత్యచరఖండమును, సింహమందు మధ్యచర ఖండమును కన్యయందు ఆదిచరఖండమును కూడవలెను. మరియు, లంకాలగ్నము లగు తులాదిరాశిత్రయమందు క్రమంబున చరఖండములం గలపవలెను. మరియు,

లంకాలగ్నములను మకరాది రాశిత్రియమందు చరఖండములను వ్యుత్క్రమముగ తీసివేయవలెను. ఇట్లు చేయబడిన, లంకాలగ్నపరిమాణములే, ఆయాస్వదేశలగ్న పరిమాణంబులు విఘటికారూపములం గలవగునని సుట.

అకారాది సకలదేశములకు విషువచ్ఛాయాంగుళవియంగుళములును, ఆయా దేశముల చరఖండములును, ఆయాదేశములయొక్క మేషాదిద్వాదశలగ్నపరిమాణ ఘడియావిఘడియలును, యీక్రిందవ్రాయబడుచున్నవి.

సంఖ్య.	అకారాది దేశ నామములు.	విషువచ్ఛాయ	చరఖండములు ప్ర.	ద్వి.	తృ.	మేష మీన లగ్నము	వృషభ కుంభ లగ్నము	మిథున మకర లగ్నము	కర్కాటక ధనుర్లగ్నము	సింహ వృశ్చిక లగ్నము	కన్యా తులా లగ్నము
౧	అవరఙ్గాబాదు	౪-౩౦	౪౫	౩౬	౧౫	౩-౫౩	౪-౨౩	౫- ౭	౫-౩౭	౫-౩౫	౫-౨౩
౨	ఆర్కాడు ...	౨-౪౭	౨౭	౨౩	౯	౪-౧౦	౪-౩౬	౫-౧౪	౫-౩౨	౫-౨౨	౫- ౬
౩	కర్నూలు ...	౩-౨౯	౩౫	౨౭	౧౧	౪- ౩	౪-౩౧	౫-౧౨	౫-౩౪	౫-౨౭	౫-౧౩
౪	కడప ...	౩-౧౦	౩౨	౨౬	౧౦	౪- ౬	౪-౩౩	౫-౧౩	౫-౩౩	౫-౨౫	౫-౧౦
౫	కలకత్తా ...	౪-౫౨	౪౭	౩౯	౧౬	౩-౫౦	౪-౨౦	౫- ౭	౫-౩౯	౫-౩౭	౫-౨౬
౬	కాశీ ...	౫-౫౪	౫౯	౪౭	౧౯	౩-౩౯	౪-౧౨	౫- ౪	౫-౪౨	౫-౪౬	౫-౩౭
౭	కాంచి ...	౨-౪౮	౨౮	౨౨	౯	౪-౧౦	౪-౩౭	౫-౧౬	౫-౩౨	౫-౨౧	౫- ౬
౮	కాళహస్తి ...	౩- ౪	౩౧	౨౫	౧౦	౪- ౭	౪-౩౪	౫-౧౩	౫-౩౩	౫-౨౪	౫- ౯
౯	కొండపల్లి ...	౩-౩౬	౩౬	౨౯	౧౨	౪- ౨	౪-౩౦	౫-౧౧	౫-౩౫	౫-౨౮	౫-౧౪
౧౦	కొచ్చి ...	౨- ౬	౨౧	౧౭	౭	౪-౧౭	౪-౪౨	౫-౧౬	౫-౩౦	౫-౧౬	౪-౫౯
౧౧	కోయంబుత్తూ	౨-౨౩	౨౪	౧౯	౮	౪-౧౪	౪-౪౦	౫-౧౫	౫-౩౧	౫-౧౮	౫- ౨
౧౨	గంజాం. [ర.	౪-౧౧	౪౨	౩౪	౧౪	౩-౫౬	౪-౨౫	౫- ౯	౫-౩౭	౫-౩౩	౫-౨౦
౧౩	గుంటూరు ...	౩-౩౬	౩౬	౨౯	౧౨	౪- ౨	౪-౩౦	౫-౧౧	౫-౩౫	౫-౨౮	౫-౧౪
౧౪	గోలకొండ ...	౩-౪౭	౩౮	౩౧	౧౩	౪- ౦	౪-౨౮	౫-౧౦	౫-౩౬	౫-౩౦	౫-౧౬
౧౫	చెన్నపట్టణము	౨-౪౮	౨౮	౨౨	౯	౪-౧౦	౪-౩౭	౫-౧౪	౫-౩౨	౫-౨౧	౫- ౬
౧౬	నెల్లూరు ...	౩- ౬	౩౧	౨౫	౧౦	౪- ౭	౪-౩౪	౫-౧౩	౫-౩౩	౫-౨౪	౫- ౯
౧౭	పుదుచ్చేరి ...	౨-౩౪	౨౬	౨౧	౯	౪-౧౨	౪-౩౮	౫-౧౪	౫-౩౨	౫-౨౦	౫- ౪
౧౮	బళ్లారి ...	౩-౧౬	౩౩	౨౭	౧౧	౪- ౫	౪-౩౨	౫-౧౨	౫-౩౪	౫-౨౬	౫-౧౧
౧౯	బందరు ...	౩-౩౪	౩౬	౨౯	౧౨	౪- ౨	౪-౩౦	౫-౧౧	౫-౩౫	౫-౨౮	౫-౧౪
౨౦	మైసూరు [ద్రం	౨-౩౯	౨౭	౨౨	౯	౪-౧౧	౪-౩౭	౫-౧౪	౫-౩౨	౫-౨౧	౫- ౫
౨౧	రాజమహేం	౩-౪౩	౩౭	౩౦	౧౨	౪- ౧	౪-౨౯	౫-౧౧	౫-౩౫	౫-౨౯	౫-౧౫
౨౨	రామేశ్వరము.	౨- ౦	౨౦	౧౬	౭	౪-౧౮	౪-౪౩	౫-౧౬	౫-౩౦	౫-౧౫	౪-౫౮
౨౩	వనపర్తి ...	౩-౩౧	౩౫	౨౮	౧౨	౪- ౩	౪-౩౧	౫-౧౧	౫-౩౫	౫-౨౭	౫-౧౩
౨౪	వంగోలు ...	౩-౩౪	౩౬	౨౯	౧౨	౪- ౨	౪-౩౦	౫-౧౧	౫-౩౫	౫-౨౮	౫-౧౪
౨౫	విశాఖపట్టణము	౩-౪౯	౩౮	౩౧	౧౩	౪- ౦	౪-౨౮	౫-౧౦	౫-౩౬	౫-౩౦	౫-౧౬
౨౬	శేలము ...	౨-౩౧	౨౫	౨౦	౮	౪-౧౩	౪-౩౯	౫-౧౫	౫-౩౧	౫-౧౯	౫- ౩

అథ-ఇపుడు, నాలుగుశ్లోకములచేత, ఇష్టకాలలగ్నానయనముం జెప్పుచున్నాడు.

శ్లో॥ తత్కాలసాయనార్కస్య భోగ్యాంశాస్స్వోదయఘ్నతాః ।
త్రింశద్భక్తాభవేద్భోగ్య కాలస్త్వేవంగతాంశకైః॥ 42॥

టీ॥ తత్కాలసాయనార్కస్య-తాత్కాలిక సాయనరవియొక్క, భోగ్యాంశాః-భోగ్యాంశములు, (అనగా తత్కాలసాయనరవియొక్క భాగలిప్తావిలిప్తలను 30 భాగలలో తీవచగా మిగిలిన భాగలిప్తావిలిప్త లనుట) స్వోదయఘ్నతాః = స్వ-తనయొక్క, (అనగా సాయనరవి స్థితరాశియొక్కయనుట) ఉదయ - రాశిప్రమాణవిలిప్తలచేత, ఘ్నతాః-గుణింపబడినవై, త్రింశద్భక్తాః-30 చే భాగింపబడగా నేర్పడిన లబ్ధవిఘటికలు, భోగ్యకాలః - భుజింపదగినకాలము, భవేత్ - అగును. ఏవం-ఈప్రకారము, గతాంశకైః-సాయనరవిభుక్తాంశలచేతను,

శ్లో॥ గతకాలోభవేద్భోగ్య శ్శోధ్యోభీష్టవినాడిషు ।
యావద్రాశిప్రమాణాని తావచ్ఛోధ్యానియత్నతః॥ 43॥

టీ॥ గతకాలః-గతవిఘడియలు, భవేత్ - అగును. భోగ్యః - భుజింపదగిన విఘటికారూపము, అభీష్టవినాడిషు-ఇష్టకాలవిఘడియలయందు, శోధ్యః-తీవచదగినది. మిగిలిన విఘడియలలో, యావద్రాశిప్రమాణాని-క్రమముగ తదనంతరములగు నెన్నిరాశిప్రమాణములు, శోధ్యాని - తీవచదగినవో, తావత్ - అన్నిరాశిప్రమాణములు, యత్నతః-ప్రయత్నమువల్ల, (శోధ్యాని-) తీవచదగినవగును.

శ్లో॥ తతోవశిష్టంఖత్రిఘ్న మహీనోదయభాజితం ।
ఫలంభాగాదికంతత్ర రాశిస్థానేత్వజాదికైః ।
అహీనపూర్వైస్సహితే లగ్నంసాయనముచ్యతే॥ 44½॥

టీ॥ తతః-తదనంతరము, అవశిష్టం-మిగిలినవిఘటికారూపము, ఖత్రిఘ్నం = (ఖ=౦, త్రి=3,)=3౦చేత, ఘ్నం = గుణింపబడినదియై, అహీనోదయభాజితం = అహీన-తీవచబడని, ఉదయ-రాశిప్రమాణవిఘటికలచేత, భాజితం-భాగింపబడగానేర్పడిన, ఫలం-లబ్ధమగు, భాగాదికం-భాగలిప్తావిలిప్తలను, అహీనపూర్వైః-తీవచబడని లగ్నముకంటె పూర్వములగు, అజాదికైః - మేషాదులచేత, సహితే-కూడిన, తత్ర-అ, రాశిస్థానే - సాయనార్కరాశిస్థానమందు, (సహితే) చేర్చగా, సాయనం-ఆయనముతోగూడిన, లగ్నం-లగ్నమని, ఉచ్యతే-చెప్పబడును.

శ్లో॥ అయనాంశైర్విహీనంతల్లగ్నంతాత్కాలికంభవేత్॥ 45॥

టీ॥ అయనాంశైః-అయనాంశములచేత, విహీనం-తగ్గిన, తత్-అ, లగ్నం-లగ్నము, తాత్కాలికం-తాత్కాలికలగ్నమగును.

తా॥ తాత్కాలిక సూర్యుని అయనాంశములతో కూడగా, (తాత్కాలిక సాయనార్కు డనబడును.) ఇతనుండురాశియందు గతించిన భాగాదులు (భుక్తము లనబడును.) మరియు, ఆభాగాదులను ౩౦ భాగలలో తీవచగా మిగిలినవి (భోగ్య భాగాదు లనబడును.) ఈభోగ్యభాగాదులను, సాయనరవి వున్నరాశియొక్క స్వదేశీయప్రమాణవిఘడియలచేత గుణించి, ౩౦ చే భాగించగా లబ్ధవిఘడియలు (భోగ్య కాలమనబడును.) ఇట్లు భుక్తభాగాదులవల్ల గతకాలము నెరుంగవలెను. సూర్యోదయాదియిష్టకాలములో, పూర్వోక్తభోగ్యవిఘడియలనుతీవిచి, సాయనరవియొక్క క్రిందిభాగాలనువిడచి, సాయనరవి రాశిస్థానమందు (౧) వొకటికలపవలెను. శేషించిన యిష్టకాలములో, సాయనరవి స్థితతదనంతర స్వదేశరాశిప్రమాణములుయెన్ని పోగలవో, అన్నిరాశిప్రమాణములను క్రమముగా తీవిచి, అన్నిసంఖ్యలను సాయనరవి రాశిస్థానమందు కలపవలెను. అట్లుచేయగా (శేషించిన యిష్టకాలవిఘటికలను ౩౦ చే గుణించి తదనంతర రాశిప్రమాణముచేత (అనగా తీవచబడని స్వదేశరాశిప్రమాణవిఘడియలచేననుట.) భాగించగా లబ్ధము భాగలగును. ఆ శేషమును ౬౦చే గుణించి మరల భాగించగా లబ్ధము లిప్తలగును. ఇట్లు విలిప్తలనున్నా దెచ్చుకొనవలెను. ఈలబ్ధమగు భాగలిప్తావిలిప్తలను పూర్వోక్తసాయనరవి రాశిస్థానమందుకలిపిన (మేషాదిరాశి) సంఖ్య క్రిందచేర్చుకొనగా సాయనలగ్నమగును. ఈసాయనలగ్నములో అయనాంశములు తీవచగా తాత్కాలికలగ్నమగుననుట.

ఉదాహరణము. తాత్కాలికసాయనరవి ౨-౧౪-౨౦-౪౯ ఇతని మిథునభోగ్యాంశాదులు ౧౫-౩౯-౧౧ వీనిని, స్వదేశమిథునప్రమాణ విఘటికలు ౩౧౧ చే ప్రత్యేకముగ గుణించి, విలిప్తాలిప్తలరాసులను ౬౦చే భాగించి లబ్ధమును భాగస్థానమందు కలిపి ౩౦ చే భాగించగా లబ్ధవిఘడియలు ౧౬౨ ఇవి, భోగ్యకాల మనబడును. దీనిని సూర్యోదయాదిజన్మకాలవిఘడియలు ౧౦౫౬ లో తీవిచి, శేషము నెరింగి, పూర్వోక్తసాయనరవియొక్క భాగాదులనువుడిపి, అతనిరాశిస్థానమందుండు (౨) రెంటియందు (౧) వొకటిచేర్చగా (౩) మూడుఅయెను. పూర్వోక్తజన్మకాలశేషవిఘడియలగు ౮౯౪ లో తదనంతర స్వదేశరాసులగు కర్కటకప్రమాణవిఘటికలు ౩౩౫ ను, సింహప్రమాణవిఘటికలు ౩౨౮ దీనిన్ని తీవచగా శేషవిఘడియలు ౨౩౧ వున్నవి. ఇట్లు రెండురాసులను తీవిచితిమి గనుక, పూర్వోక్తరవిరాశిస్థానమందుండు ౩ మూటియందు ౨ రెంటినిచేర్చగా ౫ ఐదుఅయెను. పూర్వోక్త శేషవిఘడియలగు ౨౩౧ ని, ౩౦ చే గుణించి, స్వదేశకన్యాలగ్నప్రమాణ విఘడియలగు ౩౧౪ చే భాగించగా లబ్ధము భాగలు ౨౨ ఆశేష మగు ౨౨ ను ౬౦ చే గుణించి మరల ౩౧౪ చే భాగించగా లబ్ధము లిప్తలు ౪, ఆశేషమగు ౬౪ను ౬౦చే గుణించి మరల ౩౧౪ చే భాగించగా లబ్ధము విలిప్తలు ౧౨ వచ్చినవి. ఈలబ్ధమగు భాగలిప్తా

విలిప్తలను పూర్వోక్తరవి రాశ్యాదిస్థానముక్రిందచేర్చగా సాయనలగ్నము రాశ్యాది ౫-౨౨-౪-౧౨ అయెను. ఇందులో అయనాంశములగు ౨౦-౨౧-౨౩ ను, తీవచగా తాత్కాలికలగ్నము ౫-౧-౪౨-౪౫ ఇట్లని సర్వముబుద్ధిమంతులు తెలిసికొనవచ్చును.

శ్లో॥ భోగ్యాదల్పేష్టకాలేతు తదిష్టంఖాగ్నిసంగుణం ।
స్వోదయాప్తఫలోపేత స్సూర్యఏవతనుర్భవేత్॥ 46॥

టీ॥ భోగ్యాత్-భోగ్యకాలముకంటె, ఇష్టకాలే-ఇష్టకాలము, అల్పసతి - తక్కువగుచుండ, తదిష్టం-ఆయిష్టకాలము, ఖాగ్నిసంగుణం —(ఖ—౦, అగ్ని—3,)—30చేత, సంగుణం-గుణింపబడినదై, స్వోదయాప్తఫలోపేతః — స్వోదయ-సాయన సూర్యోదయలగ్నప్రమాణముచేత, ఆప్త-భాగింపబడగానేర్పడిన భాగాది లబ్ధములో, ఉపేతః-కూడిన, సూర్య ఏవ-సూర్యుడే, తనుః-లగ్నభావము, భవేత్ - అగును.

తా॥ భోగ్యవిఘడియలకంటె జననాది ఇష్టకాలము తక్కువైనయెడల, అప్పుడు, ఆయిష్టకాలమును 30 చే గుణించి, సాయనరవి స్థితలగ్నప్రమాణముచే భాగించగా వచ్చునలబ్ధముగుభాగాదికమును, తాత్కాలిక సాయన సూర్యునియందు కలపగా ఆసూర్యుండే సాయనలగ్నంబగును. అందు అయనాంశములు తీవచగా, తాత్కాలికలగ్నంబగుననుట.

అథ-ఇపుడు, రాత్రికాలలగ్నసాధనముం జెప్పుచున్నాడు.

శ్లో॥ సమడ్భసాయనార్కస్య భుక్తభోగ్యాంశకైరపి ।
నిశాయామిష్టకాలస్య లగ్నంసాధ్యమితీరితం॥ 47॥

టీ॥ సమడ్భసాయనార్కస్య-ఆరురాసులతోగూడిన తాత్కాలిక సాయన రవియొక్క, భుక్తభోగ్యాంశకైరపి-భుక్తభోగ్యాంశములచేత, ఇష్టకాలస్య - ఇష్టకాలమునకు, నిశాయాం-రాత్రియందు, లగ్నం-లగ్నము, సాధ్యం - సాధింపదగినదని, ఈరితం-చెప్పబడెను.

తా॥ రాత్రికాలమందు జననాదియిష్టకాలమైనయెడల, తాత్కాలికసాయన రవియందు (౬) ఆరురాసులను కలిపి, సూర్యోదయాది యిష్టకాలములో అహః ప్రమాణమును తీసివేసి, మిగిలినకాలమువల్ల పూర్వోక్తప్రకారము లగ్నము సాధింపదగినదనుట.

అథ-లగ్నమువల్ల యిష్టకాలమును సాధించుక్రమముం జెప్పుచున్నాడు.

శ్లో॥ సాయనాంశస్యలగ్నస్య భుక్తకాలవినాడికాః ।
అయనాంశాన్వితార్కస్య భోగ్యకాలవినాడికాః॥ 48॥

టీ॥ సాయనాంశస్య - అయనాంశములతోగూడిన, లగ్నస్య - లగ్నము యొక్క, భుక్తకాలవినాడికాః - భుక్తకాలవిఘడియలును, అయనాంశాన్వితార్కస్య - అయనాంశములతోగూడిన సూర్యుని యొక్క, భోగ్యకాలవినాడికాః - భోగ్యకాలవిఘడియలును,

శ్లో॥ లగ్నార్కయోర్మధ్యగత స్వోదయానాంవినాడికాః ।
ఏకీకృత్యఖశాస్త్రాప్తా దిష్టనాడీవినాడికాః॥ 49॥

టీ॥ లగ్నార్కయోః - లగ్నసూర్యులయొక్క, మధ్యగతస్వోదయానాం - మధ్యయందుండు రాశిప్రమాణములయొక్క, వినాడికాః - విఘడియలనున్నూ, ఏకీకృత్య - కలిపి, ఖశాస్త్రాప్తాత్ = (ఖ = ౦, శాస్త్ర = ౬,) = ౬౦చేత, ఆప్తాత్ - భాగించుటవలన, ఇష్టనాడీవినాడికాః - ఇష్టకాలఘడియావిఘడియలగును.

తా॥ సాయనలగ్నముయొక్క భుక్తకాలవిఘడియలనున్నూ, సాయనరవియొక్క భోగ్యకాలవిఘడియలనున్నూ, లగ్నరవులయొక్క మధ్యగతములగు రాశిప్రమాణవిఘడియలనున్నూచేర్చి, ౬౦ చే భాగించగా లబ్ధము యిష్టకాలఘడియావిఘడియలగుననుట.

శ్లో॥ లగ్నార్కావేకరాశౌ చే ద్రవిలగ్నాంతరాంశకాః ।
స్వోదయఘ్నాఃఖాగ్నిభక్తాస్త్విష్టకాలోభవేత్తదా॥ 50॥

టీ॥ లగ్నార్కా - లగ్నసూర్యులు, ఏకరాశౌచేత్ - ఒకరాశియందున్నయెడల, అప్పుడు, రవిలగ్నాంతరాంశకాః - రవిలగ్నములయొక్క అంతరాంశములు, స్వోదయఘ్నాః - ఆలగ్నప్రమాణముచే గుణించబడినవై, ఖాగ్నిభక్తాః = (ఖ = ౦, అగ్ని = ౩,) = ౩౦ చేత, భక్తాః - భాగింపబడగా నేర్పడినది, ఇష్టకాలః - యిష్టకాలము, భవేత్ - అగును.

తా॥ లగ్నసూర్యులేకరాశియందున్నయెడల, అపుడు, లగ్నసూర్యులయొక్క అంతరాంశములను ఆలగ్నస్వోదయ విఘడియలచే గుణించి, ౩౦ చే భాగించగా లబ్ధవిఘడియలు యిష్టకాలమగుననుట.

ఇతి శ్రీబాలాదిత్యనూను సూర్యవిరచితే గణకానందే
త్రిఃప్రశ్నాధ్యాయశ్చతుర్థః.

గద్య ✻ ఇది శ్రీపరమేశ్వర గురుచరణలబ్ధ విద్యావిరాజిత కాశ్యపసగోత్ర
పవిత్ర మంత్రి లక్ష్మణామాత్యపుత్ర లక్ష్మీనారాయణామాత్య ప్రణీతం
బైన టీకాతాత్పర్యసహిత గణకానందమందు త్రిఃప్రశ్నా
ధ్యాయము సంపూర్ణము.

శ్రీరస్తు.

గణకానందే పాతాధ్యాయః.

ఈ అధ్యాయము కేవల పంచాంగగణనకర్తలకే ప్రయోజకమగును. జాతకాదుల కుపయోగించదు. కనుక, గ్రంథవిస్తరభీతిచే టీక వ్రాయబడదు.

పాతోత్పత్తిలక్షణమాహ.

అచింత్యమవ్యయం తేజ స్సవితుర్జగతాం పతేః ।
అంతఃకరణశుధ్యర్థ మనారతముపాస్మహే॥

సూర్యేందుకిరణాన్యోన్య ఘాతేన క్రాంతిమండలే । పాతస్సంజాయతే వ్యప్రస్త్రిప్రభేదోజ్వలాగ్నివత్॥ ౧॥ వృద్ధియోగస్యపూర్వేవాపరేవా త్రిదినావధి । వ్యప్రస్సంభవతీత్యేవం వైధృతేర్వ్యప్రనామకః ॥ ౨ ॥ పాతప్రవేశదినత స్త్రియోదశ దినేథవా । చతుర్దశదినేవాపిపునఃపాతస్సమేష్యతి॥ ౩॥ చలాంశసహితార్కేందుయోగష్షడ్రాశిభిస్సమః । యదావాచక్రసమోవాపిపాతోత్పత్తిర్భవేత్తదా॥ ౪ ॥ ఏకాయనగతౌభిన్నదిక్స్థసూర్యనిశాకరౌ । సంయోగాచ్చక్రతుల్యౌచేత్తదావైప్రస్సముద్భవేత్॥ ౫॥ ఏకదిక్సంస్థితౌసూర్యచంద్రౌభిన్నాయనస్థితౌ । సంయోగాద్రాశిషట్కేణసమౌవ్యప్రస్సముద్భవేత్॥ ౬॥

అయన - దిక్ - పదసంజ్ఞామాహ.

కటకాదిధనూరంతంయామ్యాయనమితిస్మృతం । మకరాద్యుగ్మపర్యంతం చింత్యమేవోత్తరాయణం॥ ౭॥ మేషాదికన్యాపర్యంతముత్తరాదిదిగిస్మృతా । తులాదిమీనపర్యంతంభవేద్దక్షిణానిశం ॥ ౮ ॥ మేషాదిమీనపర్యంత మోజేత్యుక్తేతిచక్రమాత్ । త్రిభిః స్త్రిభిఃపదంలగ్నైరేకైకంస్యాత్పునఃపునః॥ ౯॥

ఏతేషామయనాదీనాంప్రయోజనమప్యుచ్యతే॥

అయనాభ్యాంక్రాంతిగత్యోఃప్రయోజనమిహోదితం । దిగ్భ్యాముదగ్దక్షిణాభ్యాంక్రాంతీనాంతుప్రయోజనం॥ ౧౦॥

ఉపోద్ఘాతక్రమమాహ.

ఏవంపూర్వోక్తసకలలక్షణాన్యత్రసంత్యపి । సూర్యాచంద్రమసోఃక్రాంతిసామ్యాభావాన్నసంభవేత్॥ ౧౧॥ మేషేవృషేచసింహాళి కుంభరాశిషుపూషణి । సంస్థితేసతిపాతస్యప్రవేశస్స్యాన్నసంశయః ॥ ౧౨ ॥ కన్యామానేతులామీనమాథయోరర్కచంద్రయోః । క్రాంతిసామ్యంభవేత్పాతప్రవేశోవక్రతోపివా ॥ ౧౩ ॥ మిథునేకటకేవాపిధనుర్మకరయోరపి । రవేస్థితేఃక్రాంతిసామ్యం నభవేత్పాతసం

భవః ॥ ౧౪ ॥ ఓజస్థితస్య సూర్యస్య క్రాంతేరల్పా యదా భవేత్ । యుగ్మస్థితేందుక్రాంతిస్తు తదా పాతో న సంభవేత్ ॥ ౧౫ ॥ రవీందోః క్రాంతిపదకాస్సంభవంతి యదాంత్యగాః । తద్వైపాదిగతాశ్చాపి తదా పాతో న సంభవేత్ ॥ ౧౬ ॥ గండయోగో త్ర తార్థాచ్చ శుక్లయోగాదితః పునః । ఉద్భవన్నైవ పాతస్య క్రాంతిసామ్యాదిసంభవాత్ ॥ ౧౭ ॥ ప్రవేశనిర్గమాదీని లక్షణాని బుధోత్తమైః । ఫణితాసితకేషాంతు లక్షణం న విచార్యతే ॥ ౧౮ ॥ దృష్టియోగాదష్టవిధాః పాతాస్తు రవిచంద్రయోః । సామ్యాఖండదీర్ఘ్యవాదిప్రభేదాః ప్రభవంతి హి ॥ ౧౯ ॥ యోగతారాన్వితా శ్లేషందోస్సమాంఘ్రి విషమాంఘ్రిజాః । భేదా విశేషాః పాతాస్సుః ఖజూరీచక్రసంశ్రయాః ॥ ౨౦ ॥ యోగతారాభవంత్యేతాశ్చక్రస్య శిరసి స్థితాః । విష్కంభస్యాశ్వినీమూల యోగస్య మృగశీర్షభం ॥ ౨౧ ॥ పరిఘస్య మఘా చైవం వ్యతీపాతస్య సార్పభం । వజ్రస్య పుష్యతారా చ వ్యాఘాతస్య పునర్వసుః ॥ ౨౨ ॥ వైధృతేస్త్వష్ట్రనక్షత్రం గండస్యదనుజాహ్వయం । అతిగండస్య యోగస్య మిత్రనక్షత్రమీరితం ॥ ౨౩ ॥

రవిచంద్రక్రాంత్యానయనక్రమమాహ.

